16-2Pg1exHMNWJQE.qxd:16-2Pg1exHMNWJQE.qxd 01/01/01 10:16 AM Page 1

సాహితీ
గత వారం పుస్తకాల పై సమీక్షలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-2-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 15 పేజీలు: 12వెల: 8.00

ఇండియా కూటమి కొనసాగాల్సిందే!
మేయర్ ఎన్నికలకు ముందు ఆప్‌కు షాక్ 9లో

# రాష్ట్రాన్ని 'స్వచ్ఛాంధ్ర' చేద్దాం



శనివారం కందుకూరులో జరిగిన సభలో స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి నారాయణ తదితరులు

## పరిసరాల పరిశుభ్రతకు నెలలో ఒక రోజు కేటాయించండి

## అక్టోబర్ 2 నాటికి చెత్తంతా తొలగిపోవాలి

## రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపు

### కందుకూరు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**కందుకూరు, (నెల్లూరు,) ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక రోజు కేటాయించాలని సీఎం నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. కందుకూరులో చంద్రబాబునాయుడు శనివారం పర్యటించారు. కందుకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం, దూబగుంటలో గ్రామస్తులతో కలిసి పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత కందుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో స్టాళ్లను పరిశీలించిన సీఎం, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వేస్ట్ టు వెల్త్ అనేది తన నినాదమని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, క్రిమి సంహారక మందులు వాడిన ఆహారం తినాల్సి వస్తుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. నెలలో ఒక్క రోజు కేటాయించండిః ప్రతి ఒక్కరూ నెలలో ఒక్క రోజు పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ కోసం తప్పకుండా కేటాయిం చాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాం ధ్రలో భాగం కావాలని మీ దగ్గరికి వచ్చానన్న సీఎం, స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఏపీని స్వచ్ఛాంధ్రంగా చేయాలని సంకల్పించామన్న సీఎం, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్క రోజు కేటాయించాలని కోరారు. ప్రజలు మంచిగా ఆలోచిస్తే >>2



# కల్తీ నెయ్యిని ఎవరూ ప్రశ్నించలేదా?

## మార్కెటింగ్ విభాగంపై సిబిఐ ఫోకస్

## ఎవరి ప్రమేయంతో టెండర్లు?

**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి నెయ్యిసరఫరా చేయడానికి గత నాలుగేళ్ళలో టెండర్లు దక్కించుకుని, కల్తీనెయ్యి సరఫరాచేసినా ఎవరూ అడగలేదా?దీనిపై అధికారులు ఎందుకు నిర్లిప్తతతో వున్నారనే కోణంలో సిబిఐ సిట్ అధికారులు నిందితులను విచారణ చేశారు. కల్తీ నెయ్యి పంపినా కీలకమైన మార్కెటింగ్ విభాగం అధికారులుగానీ, విజిలెన్స్‌గానీ కనుక్కోలేకపోవడంతో ముందుగానే ఒప్పందం కుదిరిందా?అనే కోణంలో ప్రశ్నలతో సమాధానాలు >>2

# చెత్త నుండి సంపద సృష్టి

## అందరూ సహకరించాలన్న సిఎస్ విజయానంద్

## వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కలిగించాలి

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటి వద్దనే, వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెరిగేలా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ వారికి వివరించారు..



శనివారం స్వచ్ఛ ఆంధ్రా వాకథాన్ ర్యాలీని ప్రారంభిస్తున్న చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్


శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో, 63వ డివిజన్ లో ఉన్న రాజీవ్ నగర్ ఆయుర్వేద హాస్పిటల్ లో నిర్వహించిన, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ను, పక్కా ప్రణాళికతో సిద్ధం చేయాలని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల తమ బాధ్యతను నిర్వహించాలన్నారు. ఇంటి వద్దనే వ్యర్థాలను వేరు చేసి చెత్త నుండి సంపదను సృష్టించాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు చేసి వాటిని రీసైకిల్ చేసే విధంగా అందరూ సహాయపడాలని, అందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన వ్యర్థాలకు, మూడు రకాల బుట్టలను విజయవాడ నగరపాలకసంస్థ ప్రజలకు అందించడమే కాకుండా ఇంటి వద్దనే వ్యర్థాలు వేరుచేసి ఇవ్వాలని అవగాహన కల్పించే కార్యక్రమాన్ని విస్తృతంగా చేస్తున్నారని, సేకరించిన వ్యర్థాలను రీసైకిల్ చేసి, సంపదని సృష్టించవచ్చున్నారు. ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ పై విజయవాడ నగరపాలకసంస్థ విస్తృతమైన చర్యలు తీసుకుంటుందని, 120 మైక్రోన్స్ కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేదిస్తోందని, ప్రజలకు వినియోగదారులకు వాటిపై ప్రస్తుతం అవగాహన కల్పిస్తున్నారని, అతి త్వరలో వాటిపై ఎన్ఫోర్స్మెంట్ కూడా పెట్టబోతున్నారని తెలిపారు. ఇంటి దగ్గరే >>2



# న్యాయ విచారణలో డిజిటల్ ఎవిడెన్స్ కీలకం

## పోలీసు, లాయర్ వృత్తిద్వారా సమాజానికి ఎంతో మేలు: హోంమంత్రి అనిత

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను నియంత్రించడంతోపాటు ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం >>2



# మహారాష్ట్రను కుదిపేస్తున్న జిబిఎస్

# 9 మంది మృతి

## 207కి పెరిగిన రోగులు

**ముంబయి, ఫిబ్రవరి 15:** మహారాష్ట్రలో గులియన్‌బారే సింద్రోమ్(జిబిఎస్) విజృంభిస్తోంది. ఈ వ్యాధిబారిన వారి సంఖ్య 207కి పెరిగింది. ఈఎల 14న మరో ఇద్దరు అనుమానితరోగులను గుర్తించారు. మొత్తం రోగుల్లో 180 మందికి జిబిఎస్ ఉన్నట్లు నిర్ధారించారు. మిగిన రోగులకు వ్యాధి లక్షణాలున్నాయి. వారికి చికిత్స అందిస్తామని ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఈ వ్యాధి కారణంగా ఇప్పటివరకూ మొత్తం తొమ్మిది మంది రోగులు మరణించారు. వారిలో 4గురు జిబిఎస్‌కారణంగా మృతిచెందారు. ఈనెల 13న కొల్హాపూర్‌లో తొమ్మిదవ వ్యక్త మృతిచెందారు. జిబిఎస్ అనేది అత్యంత అరుదైన ఆటో ఇమ్యూన్ డిజార్డర్ అని దీనివల్ల శరీరంలో రోగనిరోధకవ్యవస్థ నరాలపై ఈ వైరస్ దాడిచేస్తుందని ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇది నరాల భాగాలను దెబ్బతీస్తుంది. కండరాల బలహీనత, జలదరింపు పక్షవాతం కలిగిస్తుంది. ఈకేసుల్లో ఎక్కువ భాగం పూణె, పింప్రి చించ్వాడ్‌నుంచే వచ్చాయి. సాధారణంగా బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షను >>2

# వంశీ ఫోన్ ఏమైంది?



## పోలీసులు ఎంత గాలించినా దొరకని ఫోన్

## హైదరాబాద్ వెళ్లిన రెండు ప్రత్యేక పోలీసు బృందాలు

## నివాసంలో విస్తృతంగా సోదాలు

**విజయవాడ.ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ నేత వల్లభనేని వంశీ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో నిందితుడు వల్లభనేని వంశీని ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని వల్లభనేని వంశీ నివాసంలో ఏపీ పోలీసుల సోదాలు నిర్వహించారు. దాదాపు 2 గంటలపాటు రాయదుర్గంలోని వంశీ నివాసంలో సోదాలు చేశారు. ఇందుకోసం ఏపీ నుంచి హైదరాబాద్‌కు రెండు ప్రత్యేకబృందాలు వెళ్లాయి. చివరగా వంశీ ఇంట్లోనే సెల్‌ఫోన్ టవర్ లోకేషన్ చూపించింది. అయితే వల్లభనేని వంశీ ఇంట్లో విస్తృతంగా గాలించినా ఫోన్ లభించ కపోవడంతో ఏపీ పోలీసులు వెనుదిరిగారు. వంశీ మొబైల్‌లో కీలక ఆధారాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు. దీంతో వంశీ సెల్‌ఫోన్ కోసం విజయవాడ కోర్టులో ఇప్పటికే పోలీసుల పిటిషన్ వేశారు. కస్టడీకి కోరుతూ వేసిన పిటిషన్‌లోనూ వంశీ సెల్‌ఫోన్ అంశం ప్రస్తావించారు. అదే విధంగా ఇతర నిందితుల గాలింపులో వంశీ సెల్‌ఫోన్ కీలకం కానుంది. పరారీలో ఉన్న నిందితుల కోసం మరో బృందం గాలిస్తోంది. పరారీలో ఉన్న నిందితులను గాలించేందుకు పోలీసులు రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. రెండు బృందాలు హైదరాబాద్ వెళ్లినట్లు సమాచారం. ఈ కేసులో వంశీ ఫోన్ కీలకంగా మారుతుంది. ఫోన్ ద్వారా ఎవరెవరితో మాట్లాడారు. ఎక్కడెక్కడ వంశీ తిరిగాడు అనే విషయాలు తెలుస్తాయి. వంశీ అధికంగా వాట్సప్ ద్వారా ఫోన్లు మాట్లాడేవారని పోలీసులు భావిస్తున్నారు. వంశీని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన సమయంలో ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకోలేకపోయారు. ఫోన్‌ను సీజ్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులు కస్టడీ పిటిషన్‌లోనూ కోరారు. ఫోన్‌ను ఫోరెన్సిక్‌కు పంపిస్తే మరిన్ని ఆధారాలు లభిస్తాయని పోలీసులు పిటిషన్‌లో తెలిపారు. హైదరాబాద్ రాయదుర్గం పరిధిలోని వంశీ ఇంటిని తనిఖీ చేస్తే ఫోన్ దొరికే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే 12మంది ఉన్నట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. వంశీతో సహా మొత్తం ముగ్గురు నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేశారు. వంశీ ప్రధాన అనుచరుడు కోటేశ్వరరావు అలియాస్ కోట్లు ఈ కేసులో ఏ2 గా ఉన్నాడు. కోట్లు ద్వారానే వంశీ, సత్యవర్ధన్‌ను కలిసినట్లు సమాచారం. కోటేశ్వరరావు అలియాస్ >>2



16-2pg2exHMNWJQE.qxd:16-2pg2exHMNWJQE.qxd 01/01/01 10:12 AM Page 1





శనివారం కందుకూరు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న సిఎం చంద్రబాబు

# రాష్ట్రాన్ని 'స్వచ్ఛాంధ్ర' చేద్దాం

>> రాష్ట్రానికి తిరుగులేదని చంద్రబాబు స్పష్టం చేశారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు వీలుగా కృషి చేయాలని కోరారు. తాము నేరస్తుల పట్ల కఠినంగా ఉంటామని, ఎవరైనా ఆడ బిడ్డల జోలికి వస్తే వదిలి పెట్టమని హెచ్చరిం చారు.గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకు పోయిందని, అక్టోబర్ 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్ శాఖకు నేరుగా అప్పగించామని గుర్తు చేశారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు వీలుగా కృషి చేస్తున్నామన్న చంద్రబాబు, చెత్త నుంచి సంపదను సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు యత్నిస్తున్నామని చెప్పారు. వైకాపా దుర్మార్గపు పాలన కారణంగా నేడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి నెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బం దులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నామన్న సీఎం, ఏడాదికి రూ.33వేల కోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నామని వెల్లడించారు. ఇబ్బందుల్లో ఉన్న వారికి ఉమ్మడి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నామన్నారు. ప్రజల్లో ఉత్సాహం చూస్తే తనకు ఎక్కడ లేని ధైర్యం వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం రూ.10లక్షల కోట్ల అప్పు చేసిందని, వాటికి అసలు, వడ్డీలు కట్టాలని తెలిపారు. అప్పులు చెల్లించాలని కొందరు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నారన్న చంద్రబాబు, తమ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే అభివృద్ధిని పరు గులు పెట్టించామని చెప్పారు. సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా ఖజానా ఖాళీగా ఉందని అన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ద్వారా చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నామని, ప్రజల అభిప్రా యం ఏమిటో త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చేందుకు మట్టి కూడా వేయలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మత్తులకు రూ.1600 కోట్ల మేరకు కేటాయించామని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తు న్నామని, వినూత్న ఆలోచనలతో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. అంతకు ముందు కందుకూరు చేరుకున్న సీఎంకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ, డోలా బాలవీ రాంజనేయస్వామి, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌నావు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్, టూరిజం డవలప్‌మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యేలు పోతుల రామారావు, దివి శివరాం, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నేటి వారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల రావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు.

# న్యాయ విచారణలో డిజిటల్ ఎవిడెన్స్ కీలకం

>> ఉందని హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని హోంమంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని అన్నారు. విజయవాడలో ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్ నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి న్యాయవిచారణలో కీలకమైన సాంకేతిక ఆధారాల పాత్రపై మాట్లాడారు. న్యాయవాదులందరినీ ఒక చోట చేర్చి ఇలాంటి సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. న్యాయవ్యవస్థల్లో మహిళలు ఎక్కువ ఉండడం శుభపరిణామమని వివరించారు. పోలీస్, లాయర్ వృత్తిలోకి రావడం గొప్ప విషయమని మంత్రి అన్నారు. ఎక్కడబడితే అక్కడ సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని దొంగలు ఇప్పుడు చాలా తెలివిమీరి పోయారని అన్నారు. నేరస్థులను పట్టుకోవడానికి మనం చాలా అప్ గ్రేడ్ అవ్వాలని మంత్రి సూచించారు. సాంకేతికతని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలని అన్నారు. పోలీసు, న్యాయ వ్యవస్థల సమన్వయంతో చాలా కేసులు ఛేదించొచ్చని మంత్రి తెలిపారు. సమాజానికి ధైర్యమిచ్చే వారు పోలీసులు, ప్రజలకు న్యాయం చేసే వారు న్యాయవాదులని మంత్రి కొనియాడారు. ఎంతటివారైనా కోర్టుకు వస్తే చేతులు కట్టుకుని నిల్చునేంతటి గౌరవం న్యాయ వ్యవస్థకు ఉందని తెలిపారు. న్యాయవ్యవస్థకు అవసరమైన వనరులు, వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి స్వయంగా తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. దొంగతనాలు, నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరమని తెలిపారు. ప్రోటోకాల్ లేకుండా ట్రాఫిక్‌లో ప్రయాణించి ప్రజల కష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేశానని తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గించడం సులభమని తెలిపారు. ఫాస్ట్ ట్రాక్, ప్రత్యేక కోర్టులు, పోస్కో కోర్టులు ఎన్నో ఉన్నాయని తెలిపారు.బాధితులకు అండగా నిలవడానికి మనమందరం ఏకమవుదాం. చిన్న చిన్న ఇబ్బందులతో చేయాల్సిన మంచి పని చేయకుండా ఎవరూ ఎక్కడ ఆగిపోకూడదు. కోటు వేసుకుని కోర్టులోకి వెళ్లారంటే మీ పేరు కాదు మీ పని కనబడాలి. మీది వృత్తి కాదు అది ఒక సామాజిక బాధ్యత. జీవితంలో ఏదో కోల్పోయి మీదగ్గరకి వచ్చిన వారిని అక్కున చేర్చుకోవాలి. సమాజ గౌరవం, ప్రభుత్వ ప్రతిష్ఠను కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలి. నేరం రుజువైతే బెయిల్ రాకముందే శిక్షపడే స్థాయిలో పని చేయాలి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అందరమూ ముందుకుసాగుదామన్నారు.ఎఫ్ఐఆర్ నమోదైన నాటి నుంచి లీగల్ వ్యవస్థ పోలీసులకు కేసు పురోభివృద్ధి లో సహకరించాలన్నారు. సమాజానికి ధైర్యమిచ్చే వారు పోలీసులైతే, ప్రజలకు ధైర్యం చెప్పి న్యాయం చేసేవారు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అని అన్నారు. మారుతున్న కాలంలో న్యాయ విచారణలో డిజిటల్ ఎవిడెన్స్ పాత్ర చాలా కీలకంగా మారిందన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (పీపీ) అందరినీ ఒక చోట చేర్చి ఇలాంటి మంచి సదస్సు నిర్వహించడం చాలా సంతోషదాయకమని, వర్క్ షాఫ్ లో 50 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు ఉండడం శుభ పరిణామమన్నారు. న్యాయవిచారణ ను వేగంగా పూర్తి చేసేందుకు ఇవాళ తొలి అడుగు పడిందన్నారు. పోలీస్, లాయర్ ల వృత్తిలోకి మీ లాంటి వారు రావడం గొప్ప విషయం అన్నారు. నేరస్థులను పట్టుకోవడానికి అందరం కలిసి సాంకేతికంగా చాలా అప్ గ్రేడ్ అవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర్ బాబు మాట్లాడుతూ ఇంట్లో టివి, ఫ్రిజ్ ఉన్నట్టు, సిసి టీవీ కూడా ఉండాలన్నారు. డ్రోన్ సహాయం తో విజయవాడలో ట్రాఫిక్ జామ్ పై దృష్టి పెట్టామన్నారు. ట్రాఫిక్ కంట్రోల్ కు డిజిటల్ టెక్నాలజీ వాడుతున్నామన్నారు. ప్రజలకు ఏదైనా కష్టం వస్తే పోలీసులు గుర్తొస్తున్నారని, అంతవరకు సంతోషం గా ఉందన్నారు. ప్రజలకు అర్థమయ్యే భాష లో ప్రాసిక్యూటర్లు కూడా మాట్లాడితే కేసు ఏంటి అనేది అర్థం అవుతుందన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసులు కలిసి పని చేస్తే తప్పకుండా ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. న్యాయ వ్యవస్థ కు పోలీసు ల సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో సాంకేతికత ఉపయోగపడుతుందన్నారు. మొదటి సారి పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో ఇలాంటి మంచి కార్యక్రమం జరుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

సాంకేతికత విషయంలో విజయవాడ పోలీసులు చాలా ముందు ఉన్నారన్నారు. ఈగల్ (ఎలైట్ యాంటీనార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్) సంస్థ డైరెక్టర్ ఆకే రవికృష్ణ, ఐపీఎస్, మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల కట్టడికి అందరం కలిసి అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. నార్కోటిక్స్ కు సంబంధించి కేంద్ర, రాష్ట్ర విభాలన్నింతోపాటు పీపీల సహకారం ఎంతో అవసరం అన్నారు. అనంతర సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

# మహారాష్ట్రను కుదిపేస్తున్న జిబిఎస్

>> జిబిఎస్‌కి కారణం అవుతాయి. రోగుల రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తాయి. ఈ వ్యాధికారణంగా శరీర భాగాలు అకస్మాత్తుగా మొద్దుబారిపోతాయి.కండరాలు బలహీనపడతాయి. దీనితోపాటు ఈ వ్యాధి చేతులు కాళ్లలో తీవ్రమైన బలహీనత వంటి లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రాష్ట్రంలోని కేసుల్లో ఎక్కువభాగం పూణె పరిసర ప్రాంతాలనుంచే వచ్చాయి.

కొత్త కేసుతో సహా అన్ని ఇన్ఫెక్షన్ కేసులు కలుషితమైన నీటి వనరులతో ముడిపడి ఉంటాయి. కలుషితమైన ఆహారం నీటిలోకనిపించే క్యాంపిలోబాక్టర్ జెజుని అనే బ్యాక్టీరియా ఈ వ్యాప్తికి కారణమని వైద్యరంగ నిపుణులు అంచనావేస్తున్నారు.

# కల్తీ నెయ్యిని ఎవరూ ప్రశ్నించలేదా?

>> రాబట్టారు.అయితే కల్తీనెయ్యి బాగోతంలో అసలు సూత్రదారులు ఎవరనే తేల్చేపనిలో సిట్ లోతుగా కూపీ లాగుతూన్నా కస్టడీలో ఉన్న నిందితులు కొన్ని వివరాలు చెప్పడంలేదనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి కేసులో ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు నిందితులు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలను అరెస్టు చేయడం, ఐదురోజులు కస్టడీకి తీసుకోవడం తెలిసిందే. రెండోరోజు శనివారం కస్టడీలో ఉన్న నలుగురు నిందితులను ప్రత్యేక గదుల్లో వేర్వేరుగా ప్రశ్నలు సిద్ధంచేసుకుని విచారణ చేశారు. అనేక ప్రశ్నలను నిందితులు సమాధానం ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారనేది సమాచారం. అసలు గత పాలకమండలి పెద్దలు, కొనుగోలుకమిటీ సభ్యులు, మార్కెటింగ్ విభాగం ఇలా ఎవరెవరు కల్తీనెయ్యి సరషరా అయినా పట్టించుకోలేదనేది కూడా సిబిఐ ఆరా తీస్తోంది. గత నాలుగేళ్ళలో అర్హతలేని డైరీల నుండి లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా అయినా అటు కాంట్రాక్టర్లనుగానీ, ఇటు డైరీల యాజమాన్యంను ప్రశ్నించలేకపోవడం వెనుక ఆంతర్యమేమిటనేది నిందితుల నుండి సమాధానాలు రాబడుతున్నారు. కల్తీనెయ్యిపై పట్టించుకోని పాపం ఎవరిదని ఆరా తీస్తున్నారు. తక్కువ ధరకు సరఫరా చేస్తామని ముందుకు రావడం సహకరించిన వారెవరనేది అడిగినా సమాధానం లేదు. కల్తీ నెయ్యిలో ఎలాంటి పదార్థాలు నూనెలు ఎక్కడ కలిపారనేది కూడా సమాధానాలు రాబట్టారు.

భక్తులు లడ్డూల నాణ్యత, రుచిపై తీవ్రస్థాయిలో అసహనం, అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేసినా తనిఖీలు కూడా చేయలేకపోవడం అసలు సూత్రధారులు తేల్చనున్నారు. గతంలో పనిచేసిన టిటిడిలో ఓ ఉన్నతాధికారి హస్తం, తమిళనాడుకు చెందిన ఓ నేత ప్రమేయం కూడా ఉందని సిబిఐ సిట్ సమాధానం రాబట్టిందని తెలుస్తోంది. రెండోరోజూ తిరుపతిలోని సిట్ కార్యాలయం ప్రాంగణం పోలీసుల భద్రత నడుమ కొనసాగింది. కొందరు న్యాయవాదులను కూడా సిట్ అదికారులు అనుమతించలేదు.

# చెత్త నుండి సంపద సృష్టి

>> వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన స్టాల్ ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సందర్శిం చారు. మూడు రంగుల చెత్త బుట్టలను ఏ విధంగా వాడాలి, తడి చెత్త అనగా కూరగాయలు, పండ్ల తొక్కలు, ఎండిపోయిన పళ్ళు, పువ్వులు, వండి మిగిలిపోయిన ఆహార పదార్థములు, తడి పేపర్లు, టిష్యూ పేపర్లు, పచ్చ రంగు చెత్తబుట్టలో వేయాలని, పొడి చెత్త అనగా ప్లాస్టిక్ కవర్లు, డబ్బాలు, వాటర్ బాటిల్స్, పాల కవర్లు, న్యూస్ పేపర్లు, ఇలాంటివి నీలిరంగు చెత్తబుట్టలో వేయాలని, హానికరమైన చెత్త అనగా మాస్కులు, డైపర్లు, సానిటరీ నాప్కిన్స్, రక్తపు బట్టలు, సానిటరీ టిష్యూ పేపర్, సిరంజులు, సూదులు, పగిలిపోయిన గాజు సీసా లాంటివి ఎరుపు రంగు చెత్తబుట్టలో వేయాలని , ఇంటి వద్దనే ఎరువును ఎలా తయారు చేయాలని అవగాహన కల్పించే స్టాల్ ను వీక్షించారు. ప్రజలు దోమ కాటు వల్ల, అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు విజయవాడ నగరపాలక సంస్థ వారు ఫాగింగ్ , స్ప్రేయింగ్, డ్రోన్ స్ప్రేయింగ్, యాంటి లార్వా ఆక్టివిటీస్, చేసే స్టాల్ ను కూడా సందర్శించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్ ను కూడా వీక్షించారు. సోర్స్ రిసోర్స్ అనే నేపథ్యంతో ఈ నెల చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన వాకథాన్ ర్యాలీను చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని, రాజీవ్ నగర్ లో మొదలుపెట్టి, సుందరయ్య నగర్, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో స్వయంగా తానే ప్రజల వద్దకు వెళ్లి మూడు రంగుల చెత్త బుట్టలు, వాటిలో వేయవలసిన వ్యర్థాలు గురించి అవగాహన కల్పించడమే కాకుండా వారు వాడుతున్న చెత్త బుట్టలను స్వయంగా తానే చూశారు. గృహిణులు వారు వాడుతున్న చెత్తబుట్టలను చూపి, వ్యర్థాలను వారు వేరు చేస్తున్న ప్రక్రియని విని చాలా సంతోషించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి.వి. జి.ఎస్.వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, జాన్ డైరెక్టర్ డాక్టర్ లతా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, బయాలజిస్ట్ సూర్య నాయక్, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్రవ్యోల్బణకట్టడితోనే ఆర్థికవృద్ధి వేగవంతం

## కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్



**బెంగళూరు, ఫిబ్రవరి 15:** భారత్ ఆర్థికవ్యవస్థ పటిష్టంగా ఉందని, శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా భారత్ మరింత ముందుకు పోతున్నదని, ద్రవ్యోల్బణం అదుపులోనే ఉండటం వల్లనే ఇది సాధ్యం అవుతున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ అన్నారు. ఆర్థికవృద్ధి ఆరునుంచి 8శాతంవరకూ రానున్నకాలంలో నమోదవుతుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ల నిరంతర కృషి, చేపట్టిన విధివిధానాలే భారత్ వృద్ధికి దోహదం చేస్తున్నాయన్నారు. అల్పాదాయ, మధ్యాదాయ కుటుంబా ల సంక్షేమానికి ఈసారి బడ్జెట్‌లో ఎంతోప్రాధాన్యత నిచ్చారన్నారు. ఈకేటగిరీ కుటుంబాలకోసం అనేక పథకాలను అమలుకు తెచ్చారని, సామాన్య మధ్యతరగతికి పన్నుప్రయోజనాలు అధికంగా కల్పించారని, 12 లక్షలవరకూ ఆదాయపు పన్ను మినహాయింపునిచ్చారని గతంతోపోలిస్తే ఎంతో ఎక్కువ అని కేంద్రం మంత్రి అన్నారు. అమెరికాకు చెందిన సెమికండక్టర్ సేవల కంపెనీ లామ్ రీసెర్చ్ భారత్‌లో సెమికండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు పదివేల కోట్ల పెట్టుబడితోముందుకు వచ్చిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో చిప్‌ల తయారీ యంత్రపరికరాలను సరఫరాచైన్‌ను మరింత విస్తృతంచేస్తోంది. భారత్‌తోపాటు ఈ పరిశ్రమను వివిధ దేశాల్లోకూడా ఏర్పాటుచేసిందన్నారు. ఇందుకోసం బెంగలూరు వైట్‌ఫీల్డ్‌ప్రాంతంలోనే స్థలం ఏర్పాటుచేసిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఇప్పటికే కేంద్రం ఇండియన్ సెమికండక్టర్‌మిషన్ పరిధిలో 70వేల కోట్ల పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2030 నాటికి సెమిక్టడక్టర్ మార్కెట్ భారత్‌లో 103.4 బిలియన్ డాలర్లకు చేరుతుందని, ఇప్పటికే ఎలక్ట్రానిక్స్ మార్కెట్ 400 బిలియన్ డాలర్లకు పెరిగిందని వైష్ణవ్ గుర్తుచేసారు. ఆర్ అండ్ డి రంగంలో కూడా ఎక్కువ ప్రోత్సాహకాలను అందిస్తోందని భాగస్వామ్యపద్ధతిలోకూడా మరింతగా సెమికండక్టర్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

# ఈదేశానికి మోడీ చేసిందేమిటి?!

## ముస్లింలతో బిజెపికి ఎందకు అంత భయం

## రాజ్యసభ మాజీ ఎంపి హనుమంతరావు

**హైదరాబాద్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** పదేళ్ళలలో మోడీ ఈ దేశానికి చేసిందేమటి సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు ఇచ్చారా అని రాజ్యసభ మాజీ ఎంపి వి. హనుమంత రావు తెలిపారు. శనివారం గాంధీ భవన్‌లో మాజీ పిసిసి అధ్యక్షుడు విహెచ్ దేశానికి కాంగ్రెస్ ఏమి చేసిందనే కిషన్ రెడ్డి ప్రశ్నలకు జవాబు చెబుతూ ఇందిరా గాంధీ భూ సంస్కరణలు చేసిందని బ్యాంక్ లను జాతీయం చేసిందిమహాత్మా గాంధీ రోజ్ గారి యోజన అమలు చేసింది కాంగ్రెస్ స్థానిక సంస్థల లో రిజర్వేషన్లు అమలు చేసింది అంటు సమాధానాలు ఏకరువు పెడుతూ చెప్పారు. రాహుల్ గాంధీ ఏ కులం అని అంటున్నారు రాహుల్ గాంధీది బడుగు బలహీన వర్గాల కులం అని విహనుమంతరావు అన్నారు. కులగణన చేయమని,సెపరేట్ మినిస్ట్రీస్ ఇవ్వమని అడిగిన వ్యక్తి రాహుల్ అని అన్నారు. మీ రాష్ట్రాలలో కులగణన చేస్తారా?లేదా?బీజేపీ నాయకులు చెప్పాలి అని నిలదీశారు. బీజేపీ నాయకులు ఎప్పుడు కౌంటర్ వేయడమే తప్పితే చిత్త శుద్ధి లేదు అని నిందించారు. బడుగు బలహీన వర్గాల గురుంచి ఆలోచించే శక్తి కేవలం కాంగ్రెస్,గాంధీ కుటుంబానికే ఉంది అని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆలోచనలను ఆచరిస్తుండు అని ఆయన అన్నారు. అన్ని రాష్ట్రాలలో కులగణన చేయాలని బిజేపి నాయకులకు విజ్ఞప్తి చేశారు. ముస్లింలతో బీజేపీకి ఎందుకు అంత భయం అని ఎద్దేవా చేశారు. ఓన్లీ హిందు ఓట్లు కావాలి అంటున్నారుముస్లింలు స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారా, లేదా? స్పష్టం చేయండని అన్నారు. ఇప్పటికైన కిషన్ రెడ్డి ఇలాంటి స్టేట్మెంట్లను బంద్ చేయాలని సూచించారు.

# దేశంలో పెరిగిన జీఎస్టీ ఆదాయం: రాష్ట్రంలో 6 శాతం తగ్గుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జీఎస్టీ ఆదాయం పెరుగుతూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ వసూళ్లు 6 శాతం తగ్గాయి. కర్ణాటకలో 7 శాతం పెరగ్గా, తమిళ నాడులో 11 శాతం, కేరళలో 5 శాతం జీఎస్టీ ఆదాయం పెరిగింది. దక్షణాది రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లు పెరిగిన రాష్టంగా తెలంగాణ నిలిచింది. రాష్ట్రంలో ప్రజల కొనుగోలు శక్తి సామర్థ్యాలు పెరగడంతో పాటు, హైదరాబాద్ మార్కెట్ ఎక్కడా తగ్గలేదని జీఎస్టీ వసూళ్ల లెక్కలు చెబుతున్నాయి. హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందని, ప్రజల ఆర్థిక శక్తి తగ్గిందని, రియల్ ఎస్టేట్పై పరోక్షంగా ఆధార పడిన వారి జీవనం కష్టంగా మారిందని, రకర కాలుగా చేస్తున్న ప్రచారం తప్పని ఈ లెక్కలు తేలాయని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లకు సంబంధించి డిసెంబరులో 10 శాతం పెరిగి గత ఏడాది ఇదే నెల కంటే రూ.471 కోట్లు అధికంగా వసూళ్ల య్యాయి. 2023తో పోలిస్తే గత ఆరు నెలల్లో రూ.1,277 కోట్లు ఎక్కువ వసూళ్లయ్యాయని అధికారవర్గాలు వెల్లడించాయి.

సెప్టెంబర్ నెలలోనూ అత్యధిక వసూళ్లు జరిగాయి. 2023లో రూ.5,226 కోట్లు ఉండగా, 2024లో రూ.5,267 కోట్ల ఇన్కమ్ వచ్చింది. ఆ తర్వాతి నెలల్లో అంతగా ఆదాయం రాలేదు.



శనివారం సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

# గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం

## సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా చేసి అధికారాలు ఇచ్చాం

## సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం, ఆయన అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో నిలిచిపోతాయి: సిఎం చంద్రబాబు

**విజయవాడ ఫిబ్రవరి 15,ప్రభాతవార్త ప్రతినిధి:** సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.నేడు పవిత్రమైన రోజు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 288వ జయంతిని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తు చేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తాండాలో భీమా నాయక్ , ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంబించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్. 300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. అన్యమత పాలకులు బంజారాలను మతమార్పిడిపై ఒత్తిడి తెచ్చినా సేవాలాల్ తలవంచలేదు. ప్రజల కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీటిలో పేరీ ఫర్ ఒకటి. మత మార్పిడులు అరికట్టడం, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం సేవాలాల్ సిద్ధాంతాలు. సేవాలాల్ ఒక్క ఏపీకే కాకుండా దేశమంతా తిరిగి విద్య, వైద్యంపై ప్రజలను చైతన్య పరిచారు. ఉగాది నుంచి పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధింవచ్చు. సేవాలాల్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలుచేసి గిరిజనులను అన్నివిధాలా పైకి తీసుకొస్తాం. సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న గిరిజన తండాల్లో అగ్రవర్ణాల వారే పెత్తనం చేసేవారు. దీంతో ఆ తాండాలను పంచాయతీలుగా మార్చాం. ఆర్థికంగా అండగా నిలిచాం. గిరిజనులను ఎమ్మెల్యేలు, మంత్రులను చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్‌కు చెందిన చందూలాల్‌ను మొదటిసారిగా మంత్రిని చేశాం. గిరిజనుల హక్కులను కాపాడతామని, గిరిజనుల అస్థిత్వాన్ని కాపాడటమంటే భారత సంస్కృతిని కాపాడటమే అని అన్నారు. అరకు కాఫీ సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపునకు కృషి చేస్తామని తెలిపారు. గిరిజన ఉపాధ్యాయ పోస్టులు స్థానికులకే దక్కేలా కృషి చేశామని అన్నారు. జీవో నెం.3 పునరుద్ధరణకు కృషి చేస్తామని వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలనేది తమ ఆలోచన అని తెలిపారు.

# హైదరాబాద్‌లో గంజాయ్ ముఠాపై టాస్క్‌ఫోర్సు దాడి ఐదుగురి అరెస్టు-మరో ముగ్గురికి నోటీసులు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ఆర్టీసిక్రాస్ రోడ్స్‌లో గంజాయి విక్రయిస్తున్న ముఠాపై శనివారం నగర టాస్క్‌ఫోర్సు పోలీసులు దాడి చేశారు. ముందస్తుగా అందిన సమాచారం ఆధారంగా రామ్‌నగర్ రిసాలా ప్రాంతానికి చెందిన మహ్మద్ సిద్దిక్(23), మహ్మద్ షోయబ్(25), రిసాలకు చెందిన మహ్మద్ నసీర్(20), బేగంపేటకు చెందిన పీకా జతిన్ అలియాస్ బ్రేవో(21)లు ఆర్టీసిక్రాస్‌రోడ్స్ బస్‌భవన్ ఎదురుగా ఉన్న రోడ్డులో గంజాయి సేవించడానికి గూమికూడి మత్తుపదార్థాల కోసం బేరసారాలు చేస్తున్న సమయంలో వీరందరిపై టాస్క్‌ఫోర్సు పోలీసులు దాడులు చేసి అదుపులోకి తీసుకుని చిక్కడపల్లి పోలీసులకు అప్పగించారు. అనంతరం పోలీసులు ఐదుగిరిని కోర్టులో హాజరు వర్చగా రిమాండ్‌కు తరలించారు. కాగా మరో ముగ్గురు అయిన బేగంపేట ప్రాంతానికి చెందిన పీకా ఆర్య(19), మహ్మద్ ఫర్దీన్ ఖాన్(20), తిరుమలగిరి ప్రాంతానికి చెందిన షిగ్గరి విగ్నేష్(26)లకు నోటీసులు జారీ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రాజూనాయక్ వివరించారు. అరెస్టు అయిన వారి వద్ద నుంచి రూ.12వేల 270 విలువ చేసే 300గ్రాముల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, తొమ్మిది సెల్‌ఫోన్లు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రాజూనాయక్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి, ఇతర మత్తుపదార్థాలను సేవించినా, విక్రయించినా చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వంశీ ఫోన్ ఏమైంది?

>> కోట్లును అదుపులోకి తీసుకుంటే ఈ కేసు లో పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-02-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
చవితి రా.2.17
హస్త తె.4.30
వర్జ్యం : ఉ.11.03-12.50
దు.సా.4.41-5.27
శుభసమయం : ఉ.7.00-8.00
సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

మేషం :ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలు.

వృషభం: కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ప్రయాణాలు.

మిథునం: కొత్త మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు.

కర్కాటకం : ఉద్యోగావకాశాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

సింహం: ధనవ్యయం పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు తప్పవు.

కన్య : పనులలో తొందరపాటు వద్దు. శ్రమాధికం అవుతుంది.

తుల : భాగస్వామ్య వ్యాపారాలు ఆశాజనకంగా సాగవు. పుణ్యక్షేత్రాల సందర్శనం.

వృశ్చికం: ఉద్యోగాలలో ఊహించని మార్పులు వుంటాయి. వివాదాలకు దూరం.

ధనుస్సు: పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ధనలాభం.

మకరం: సోదరుల నుండి శుభవార్తలు అందుకొంటారు. కొత్తవస్తువుల సేకరణ.

కుంభం:నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. విందు, వినోదాలు.

మీనం : ఉద్యోగాలలో అనుకోని బదిలీలు వుంటాయి. శ్రమాధికం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

16-02Pg3exHMNWJQECT.qxd:16-02Pg3exHMNWJQECT.qxd 01/01/01 10:09 AM Page 1





# తప్పుచేసిన అధికారులకు చట్టపరంగా శిక్షలు: మంత్రి లోకేష్

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లారని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కేసులో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్న ఆయన చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వైకాంగ్రెస్ పార్టీ నేతలు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తామని యువగళంలో రెడ్ బుక్ చూపించి చెప్పామన్నారు. తెలుగుదేశం నాయకుల్ని గత ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించి ఇబ్బందిపెట్టిన వారిపట్ల రెడ్ బుక్ అమలవుతుందని తెలిపారు. 2019-24 మధ్య సాగిన అరాచకపాలను ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టి చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూటా కట్టారని గుర్తు చేశారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ప్రభుత్వ అక్రమాలను నిలదీస్తే అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారని నారా లోకేశ్ దుయ్యబట్టారు. కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైకాంగ్రెస్ నేత వల్లభనేని వంశీ అరెస్టుపై ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వైకాంగ్రెస్ పార్టీఅధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలు రెచ్చిపోయారని లోకేశ్ మండిపడ్డారు. ఇష్టమెచ్చినట్లు వ్యవహరించి ప్రజలు, ప్రతిపక్ష నేతలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : మంత్రి రాంప్రసాద్

**రామాపురం, లక్కిరెడ్డిపల్లి; ఫిబ్రవరి 15, ప్రభాత వార్త** స్వచ్ఛరహితంగా రూపొందించేందుకు స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్‌కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ లో శనివారం స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ ఆంధ్ర స్వేచ్ఛ దివస్ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఇంటి పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు పరిశ్రమలు క్రీడ మైదానాల పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గా తీర్చిదిద్దాలన్నారు. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం ఖిస్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ఖి కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాల న్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాలలో పోగవు తున్న చెత్తను సమర్థవంతంగా తొలగించడమే కాకుండా, తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు విడివిడిగా వేరు చేయడం ముఖ్యమన్నారం. ఇందులో భాగంగా ఆకుపచ్చ డస్ట్ బిన్ లో తడి చెత్తను, నీలం రంగు డస్ట్ బిన్ లో పొడి చెత్తను, ఎరుపు రంగు డస్ట్ బిన్ లో ప్రమాదకర, రసా యనిక వ్యర్థా లను వేసి... చెత్త సేకర ణకు వచ్చే పారిశుద్ధ కార్మికులకు అంద జేయాలని సూచిం చారు. పరిశుభ్రత పెంపొందించడానికి ప్రజలందరూ దీనిని తప్పనిసరిగా అల వాటు చేసుకోవాలని అన్నారు అన్నమయ్య జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొం దించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఆర్ఓ పేర్కొన్నారు. అనంతరం పాల్గొన్న వారందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గాలివీటి సురేంద్ర రెడ్డి,దేవ రెడ్డి, చెన్న కృష్ణ రెడ్డి, రామకృష్ణ గౌడ్ ,ఆంజనేయ రెడ్డి, శ్రీనివాసులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి నాయకులు తదితరులు పాలోన్నారు.



నల్లగుట్ట పల్లెలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

# తిరుమల సమాచారం

## స్వచ్ఛ తిరుమలకు సహకరించాలి

### - రెండునెలల్లో 40వేల మెట్రిక్‌టన్నుల వ్యర్థాలు తరలింపు

**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలను స్వచ్ఛతిరుమలగా తీర్చిదిద్దుతున్న తిరుమల తిరుపతి దేవస్థానం అందుకు తగ్గట్లు భక్తులు కూడా స్వచ్ఛ తిరుమలకు సహకరించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. వ్యర్థాల నిర్వహణలో దేశంలోనే ఇతర ఆలయాలకు తిరుమల ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. మూడవ శనివారం స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞలో భాగంగా తిరుమలలో టిటిడి అధికారులతో కలసి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛత నాగరికతకు ,సంస్కృతికి ప్రతిబింబమన్నారు. ఎక్కడైతే స్వచ్ఛత బాగుంటుందో అక్కడ పరిపాలన, క్రమశిక్షణ బాగున్నట్లు అన్నారు. ప్రతినెలా మూడవశనివారం స్వచ్ఛతిరుమల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరుమలలో స్వచ్ఛత కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలుచేపట్టామన్నారు. తిరుమలలో 24గంటలూ 1,200మంది సిబ్బంది నిరంతరాయంగా పరిశుభ్రత కోసం పనిచేస్తున్నారన్నారు. టిటిడి ఆరోగ్యవిభాగం ఎప్పటికప్పుడు పారిశుధ్యాన్ని పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు. తిరుమల డంపింగ్‌యార్డులో పేరుకుపొయిన 2లక్షలు టన్నుల చెత్తను ఎరువుగా మార్చినట్లు తెలిపారు. 40వేల మెట్రిక్ టన్నుల లెగసీ వ్యర్థాలను రాబోయే రెండునెలల్లో పూర్తిస్థాయిలో తొలగిస్తామన్నారు. తిరుమలలో రోజుకు 78మెట్రిక్ టన్నుల తడి, పొడిచెత్త ప్రోగవుతోందన్నారు. ఐఓసిఎల్ ప్లాంట్ ద్వారా జూన్‌నెల నుండి 45మెట్రిక్ టన్నుల తడిచెత్తతో 1.5టన్నుల మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉత్పత్తిచేసి తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో వినియోగించుకోనున్నట్లు చౌదరి తెలిపారు. రథసప్తమిరోజు పారిశుధ్యంపై భక్తులు 97శాతం సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. భక్తులు స్వచ్ఛతిరుమలకు సహకరించాలని, చెత్తను వేరుచేసి సూచించిన చెత్తకుండీల్లో వేయాలన్నారు. అనంతరం స్వచ్ఛతిరుమల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఇఇ సుబ్రమణ్యం, ఆరోగ్యఅధికారి మధుసూదన్, యూనిట్ ఆఫీసర్ త్యాగరాజు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో సెల్‌కాన్ సంస్థ ఎండి గురుస్వామినాయుడు

**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం సెల్‌కాన్‌గ్రూప్ సంస్థ ఎండి గురుస్వామినాయుడు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# మహిళా భద్రత, సంక్షేమానికి కీలక చర్యలు : మంత్రులు అనిత, సంధ్యారాణి

## సచివాలయ మహిళా పోలీసుల వినియోగంపై సమీక్ష

విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి: హోంమంత్రి అనిగ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నేతృత్వంలో సచివాలయ మహిళా పోలీసుల వినియోగంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా భద్రత, శిశు సంక్షేమం , లైంగిక వేధింపుల నివారణ, బాల్య వివాహాల నియంత్రణ వంటి పలు కీలక అంశాలను సమగ్రంగా చర్చించారు. మహిళల సాధికారిత భద్రతను బలోపేతం చేసే కార్యక్రమం . మహిళా పోలీసులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా మహిళలకు మరింత రక్షణ. మహిళలు అనుభవించే హింసకు తక్షణ సహాయం అందించేందుకు ఏర్పాటు. పోలీస్ లాయర్లు కౌన్సిలర్లు వైద్య సేవలు-అన్నీ ఒకే చోట. మహిళా హాస్టల్స్ బాలికల వసతి గృహాల్లో భద్రతా ప్రమాణాలు పెంపు. వేధింపులు, అక్రమ కార్యకలపాల నిరోధానికి చర్యలు. బాలల హక్కులపరిరక్షణకు ప్రత్యేకంగా పోలీస్ యూనిట్ల ఏర్పాటు బాలలపై జరుగుతున్న హింస, వేధింపులను అరికట్టే చర్యలు. బాల్య వివాహాలను పూర్తిగా నియంత్రించేందుకు కఠిన చట్టాల అమలు. ఈ సమీక్ష ద్వారా మహిళా పోలీస్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా వినియోగించడం, మహిళలు పిల్లల భద్రతకు కట్టుబడటం , అధికారులు సమర్థవంతమైన పాలన అందించేందుకు చర్యలు తీసుకోవడం లాంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి సంధ్యారాణి నాయకత్వంలో మహిళా సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇస్తూ, సమాజంలో సురక్షిత వాతావరణాన్ని నెలకొల్పే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.



మంత్రులు అనిత ,సంధ్యారాణి

# చిరుతల సంచారం!

### - రాత్రి 9.30గంటల తరువాత నడకమార్గం క్లోజ్

### - మధ్యాహ్నం 2గంటల తరువాత పిల్లలకు అనుమతినో

**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిప్రారంభానికి ముందే అలిపిరి కాలిన డకమార్గంలో,తిరుమల ఘాట్‌రోడ్లపై చిరుతల సంచారం ఉండటంతో భక్తుల భద్రతకు టిటిడి అన్ని జాగ్రత్తలు తీసుకుంది. అలిపిరి కాలినడక మార్గంలో 12ఏళ్ళలోపు పిల్లలను మధ్యాహ్నం 2గంటల తరువాత అనుమతించకూడదని నిర్ణయించారు. రాత్రి 9.30గంటల తరువాత పూర్తిగా నడకమార్గాన్ని మూసివేస్తారు. శనివారం ఉదయంనుండి 70మందినుండి వందమంది భక్తులను గుంపుగా భద్రత సిబ్బంది నడుమ నడకమార్గంలో అనుమతిస్తున్నారు. చిరుతల సంచారం మొదలవడంతో టిటిడి విజిలెన్స్, అటవీశాఖ సిబ్బంది గస్తీని ముమ్మరం చేశారు. గతంలో నడకమార్గంలో ఎదురైన అనేక విషాద సంఘటనలు, చిన్నారులపై దాడి వంటి ఘటనలతో టిటిడి ముందుగానే అప్రమత్తమైంది. కాలినడక భక్తుల భద్రతకు ప్రధానమైన అంశాలపై దృష్టి సారించారు. చిరుతపులుల సంచారం ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో 7వ మైలు నుండి మొదటిఘాట్‌రోడ్డు కలిసే లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు అలర్ట్‌జోన్‌గా టిటిడి ప్రకటించింది. గురువారంరాత్రి చిరుతపులి ఘాట్‌లో 7వ మలుపువద్ద కనిపించడంతో భక్తులు భయంతో పరుగులుతీశారు. దీంతో ముందుగానే టిటిడి అధికారులు అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం వరకు, గాలిగోపురం నుంచి 7వ మైలు వరకు, లక్ష్మీనరసింహస్వామి ఆలయం మార్గంలో సిసి కెమెరాల పుటేజీని మరింత నిశితంగా గమనిస్తున్నారు. చిరుత సంచారంతో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పూర్తిగా రాత్రివేళ నడకమార్గాన్ని మూసివేసి ఉదయం 5గంటలకు తెరుస్తారు. శేషాచలంఅటవీప్రాంతంలో చిరుతలు సంచారం పెరగడంతో కాలినడక భక్తుల భద్రతలో భాగంగా చిన్నారుల భద్రతపై మరింతగా ఫోకస్‌పెట్టింది. ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకే 12ఏళ్ళలోపు చిన్నపిల్లలున్న తల్లిదండ్రులను అలిపిరి నడకమార్గం, శ్రీవారిమెట్టుమార్గాల్లో అనుమతిస్తారు.రాత్రి 9గంటల వరకు నడకదారి భక్తులను వందమంది లెక్కన గుంపుగా భద్రత సిబ్బంది గట్టి బందోబస్తు నడుమ అనుమతించేలా నిర్ణయించారు. చిరుత పులులు, వన్యమృగాలు సంచారం తగ్గి, పరిస్థి తులు చక్కబడే వరకు ఈ నిర్ణయాలు అమలులో ఉంటాయి. ప్రతిరోజూ అలిపిరి కాలినడక మార్గంలోనే 25వేలమంది వరకు భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కొండకు చేరుకుంటున్నారనేది టిటిడి వర్గాల సమాచారం.

# గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సాంకేతిక శాఖ ఉన్నతాధికారులు



**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యున్నత స్థాయి ఉపాధి అవకాశాలు పొందడానికి పాలిటెక్నిక్ కోర్సులు సహకరిస్తాయని పలువురు అధికారులు వెల్లడించారు. ఈ కోర్సులు పూర్తయిన తరువాత వెంటనే మంచి ఉద్యోగం లభించే అవకాశం ఉందన్నారు. పాలిసెట్ 2025, గోడ పత్రికను సాంకేతిక విద్యాశాఖ కార్యాలయంలో ఉన్నత విద్య నైపుణ్యా శిక్షణ కార్యదర్శి కోన. శశిధర్, సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ జి. గణేష్ కుమార్, కళాశాల విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భగత్ గుప్తా ,పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి. విజయరామరాజు సాంకేతిక విద్యాశాఖ ఉన్నతాధికారులు రాష్ట్ర సాంకేతిక శిక్షణ మండలి అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఇందులో పాలిటెక్నిక్ విద్య ప్రత్యేకతలు ప్రయోజనాలు, పాలిటెక్నిక్ విద్య అనంతరం ఇతర ఉద్యోగ విద్యా అవకాశాలు గురించి పొందుపరచడం జరిగింది. పాలిటెక్నిక్ విద్యను అభ్యసించి ప్రాంగణ నియామకాల ద్వారా ప్రముఖ బహుళ జాతి కంపెనీలో అత్యుత్తమ వేతనాలతో ఉద్యోగం పొందిన కొంతమంది విద్యార్థుల విజయాలను మరియు ఇతర ఉపకాల వేతనాల ప్రయోజనాలను కూడా ప్రస్తావించడం జరిగినది. క్యాలెండర్ ఆవిష్క రణలో పాల్గొన్న అధికారులు అంతా పాలిటెక్నిక్ విద్యను ప్రమోట్ చేస్తూ మాట్లాడారు. ఈ కోర్సుల్లో చేరడానికి పాలిసెట్‌ను రాయాలన్నారు.

# శివరాత్రి సంబరాలకు కంచిపీఠాధిపతికి ఆహ్వానం

## తమిళనాడు ముఖ్యమంత్రికిస్వాగతం

**శ్రీకాళ హస్తి,ఫిబ్రవరి 15 ప్రభాత వార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఈ నెల 21 నుంచి ప్రారంభం అయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు ఓ వైపు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మరో వైపు ఇఓ టి.బాపిరెడ్డి, మరో వైపు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి వారి సిబ్బంది పొరుగు రాష్ట్రాల నాయకులను ఆహ్వా నాల్లో పరుగులు తీస్తున్నారు. శనివారం తమిళనాడులోని నాయకులు,పీఠాధిపతులకు ఆహ్వానాలు అందించారు. డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి వేదపండితులు కంచికామకోటటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతికి ఆహ్వానించారు. డెప్యూటీ ఇఓతో పాటు వేదపండితులు మారుతీశర్మ, శివప్రసాద్‌శర్మలు, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, శివప్రసాద్ శర్మ వెంటరాగా ఆహ్వానించారు. శివయ్య ప్రసాదాలను స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. పీఠాధిపతి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని దేశ వ్యాప్తంగా గుర్తింపు రావాలని పీఠాదిపతి ఆశీర్వదించారు. కాగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి చెన్నైలో అధికార ప్రతిపక్ష సభ్యుల ఆహ్వానాల్లో తలమునకలై ఉన్నారు. ఉదయం నుంచి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ఆహ్వానించారు. అలాగే దయానిధి మారన్‌ను ఆహ్వానించారు. రాజకీయ రంగంలో తిరుగులేని పార్టీలుగా మారుతున్న నాయకులకు ఆహ్వా నించారు. కాగా వైద్యరంగంలో దిగ్గజంగా ప్రజాసేవలో ముందంజలో ఉంటూ శ్రీకాళహస్తీ శ్వరాలయానికి ఎనలేని సేవలు, దానాలు అందించిన అపోలో చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి సిని ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి స్వయంగా కలసి ఆహ్వానించారు. ఆయన నుంచి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆహ్వానాలు అందుకున్న నాయకులు ఎంతో సంతోషపడ్డారు. మొదటి సారి ఓ ప్రజా ప్రతినిధి స్వయంగా వచ్చి ఆహ్వానించటంతో ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఇప్పటికే హైదరాబాదులో సినీ ప్రముఖులను రాజకీయ నాయకులను, విజయవాడలో కూటమి ప్రభుత్వంలోని భాగస్వాములకు ఆహ్వానించారు. ఢిల్లి వెళ్ళి సుమారు20 మంది మంత్రులకు ఆహ్వానించారు.



కంచిపీఠాదిపతి విజయేంద్ర సరస్వతి,తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ఆహ్వానాలు అందిస్తున్న దృశ్యం

# గత ప్రభుత్వంలో అదానీతో చేసుకున్న భూ కేటాయింపులు రద్దు చేసుకోండి

### - ఎమ్మెల్యేల పనితీరుపై దృష్టి పెట్టండి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ


**అనంతపురం, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త బ్యూరో)** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పారిశ్రామికవేత్త గౌతమ్ అదానితో చేసుకున్న భూ కేటాయింపుల ఒప్పందం, సోలార్ విద్యుత్ సరఫరా అగ్రిమెంట్లు రద్దు చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేల పనితీరు పై దృష్టి పెట్టాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను సరిచేయాలని ఆయన సీఎంకు విజ్ఞప్తి చేశారు. శనివారం అనంతపురం సిపిఐ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో నాటి సీఎం జగన్ను బురిడీ కొట్టించి రూ.1750 కోట్ల లంచమిచ్చి 2వేల ఎకరాల భూములను అప్పనంగా కొట్టేసిన గౌతమ్ ఆదానిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు . గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు , నేటి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సదరు గౌతమ్ అదానిపై కేసు పెట్టి విచారణ చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 25 ఏళ్లపాటు రూ.1.10 లక్షల కోట్ల విద్యుత్ ఛార్జీలు వినియోగదారులపై అదనపు భారాన్ని మోపడానికి చేసుకున్న అగ్రిమెంట్ రద్దు చేసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కి సరఫరా చేసే విద్యుత్ కోసం రాజస్థాన్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే అక్కడివారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తారే కానీ, ఆంధ్రప్రదేశ్లో నిరుద్యోగ ఉపాధి సంగతి ఏమిటని ప్రశ్నించారు. ఆదానితో జరిగిన అగ్రిమెంట్లు, కేటాయింపులు రద్దు చేస్తే ఇక్కడ ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు పనితీరుపై చంద్రబాబు దృష్టి సారించాలని తాను ఒక్కడే కష్టపడితే రాష్ట్రం, ఇక్కడి ప్రజలు బాగుపడరని క్షేత్రస్థాయిలో జరుగుతున్న తతంగాన్ని సరి చేసుకోవాలని సూచించారు. కమ్యూనిస్టులుగా తాము సలహాలు ఇస్తున్నామని వాటిని పాటించకపోతే చంద్రబాబు ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుందని గుర్తు చేశారు. కేంద్రం ప్రస్తుతం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతాంగానికి, సాధారణ ప్రజలకు ఒరిగేదేమీ లేదని మధ్య తరగతి ఉద్యోగులకు మాత్రము కొంతమేరకు ఉపశమనం ఉన్నప్పటికీ రైతులు పండించిన పంటలకు గిట్టుబాట ధర కల్పించడంపై తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు.



# కూరగాయలు,మిర్చి ధరల స్థిరీకరణకు పటిష్ట చర్యలు

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పచ్చిమిరప,ఎండు మిరప పంటలు సహా వంగ,టమాటా తదితర కూరగాయలు ధరల స్థిరీకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చెప్పారు. కూరగాయలు,ఇతర పంటల ధరల మానిటరింగ్ పై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి వ్యవసాయ, మార్కెటింగ్, పౌర సరఫరాలు, మార్క్ ఫెడ్ శాఖల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి ప్రస్తుతం ఆయా పంటలకు మార్కెట్లో రైతులకు అందుతున్న ధరల వివరాలను సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పంటలు పండించిన రైతులకు కనీస ధర వచ్చేలా చూడడంతో పాటు వినియోగదారులకు కూడా కనీస ధరలకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన రైతుకు ఎట్టి పరిస్థితుల్లోను పంటకు కనీస మద్దత్తు లభించాలని ఆదిశగా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు, వ్యవసాయ, మార్కెటింగ్, ఫౌర సరఫరాలు, మార్క్ ఫెడ్ అధికారులు సమన్వయంతో పనిచేసి టమాటా, వంగ తదితర కూరగాయలు, పచ్చిమిరప, ఎండు మిరప పండించే రైతులకు తగిన కనీస ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరల హెచ్చు తగ్గులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అటు రైతులకు ఇటు వినియోగ దారులకు ఇబ్బందులు లేని రీతిలో ధరలు ఉండే విధంగా చూడాలని సిఎస్ ఆదేశించారు. మార్కెట్ ఇంటర్వెన్సన్ కింద అధిక ఉత్పత్తులు గల ప్రాంతాల్లో ధరలు పడిపోవడం సరఫరా లేని చోట్ల అధిక ధరలు అధికంగా ఉండే పరిస్థితులు ఉంటాయని కావున అలాంటి సందర్భాల్లో నుండి ఉత్పత్తి తక్కువ ఉన్న ప్రాంతాలకు ముఖ్యంగా రైతు బజారులకు తరలించడం ద్వారా కొంత వరకూ ధరల స్థిరీకరణకు అవకాశం ఉంటుందని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. అగ్రివాచ్ తో పాటు రియల్ టైమ్ గవర్నెస్ అనుసంధానంతో ఎప్పటికప్పుడు కూరగాయలు ధరలను పర్యవేక్షించాలని ఆదేశించారు. కనీస మద్దత్తు ధర రాని పరిస్థితులు నెలకొన్నప్పుడు మార్కెట్ ఇంటర్వెన్సన్ కింది ప్రభుత్వ పరంగా ధరల స్థిరీకరణ కింద రైతులను ఆదుకోవడం తోపాటు వినియోగ దారులకు కూడా కనీస ధరలకు అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని సిఎస్ స్పష్టం చేశారు. రైతు బజారులు చురుగ్గా వ్యవహరించేలా చర్యలు ధరల సమర్థవంతంగా ఉండాలన్నారు.



# క్రమశిక్షణతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట

## శిరస్త్రాణం ధరించడం ఒక ఫ్యాషన్ గా మారాలి : కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

**విజయవాడ .ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** రహదారులపై జరిగే ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోకుండా రహదారుల భద్రత, రవాణా శాఖల సూచించిన నిర్దిష్ట ప్రమాణాలు పాటించటం తో పాటు ద్విచక్ర వాహన దారులు హెల్మెట్లను తప్పనిసరిగా ధరించి ఎన్టీఆర్ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు భాగస్వాములు కావాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ అన్నారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమం స్థానిక ఎన్జీజిఓ హోమ్ లో శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ మాట్లాడుతూ

రహదారులపై వాహనాలతో ప్రయాణించే సందర్భంలో జరుగుతున్న ప్రమాదాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు కూడా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. చాలామంది వాహనదారులు తనకేమి ప్రమాదం జరగదు... తాను రోడ్డుపై చాలా జాగ్రత్తగా ఉంటాను అనే భ్రమలో ఉంటారన్నారు. కానీ ప్రమాదాలు అనేవి ఎప్పుడైనా.. ఎవరికైనా జరగవచ్చు అనే స్పృహను కలిగి ఉండటం తప్పనిసరి అన్నారు. రహదారులపై వాహనదారుల భద్రతపై నిరంతరం అవగాహన ప్రచార కార్యక్రమాలు జిల్లా రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే ఎన్నో ప్రాంతాలను గుర్తించి ప్రమాద నివారణ కోసం రహదారుల మరమ్మత్తులు చేయడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతా లలో హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేశామన్నారు. అయినప్పటికీ కొంతమంది బాధ్యత లేని పౌరులు చేస్తున్న తప్పుల కారణంగా కొన్ని అవాంఛిత ప్రమాదాలు జరుగు తున్నాయని తెలిపారు. ఒక ప్రమాదం జరిగితే ఆ ఒక్క వ్యక్తి కాకుండా అతనిపై ఆధారపడిన ఎన్నో జీవితాలు ప్రభావితం అవుతాయని పేర్కొన్నారు. గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా వివిధ కళాశాలల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగ ఆవశ్యకతను గురించి ప్రచారం చేయాలన్నారు. ఇప్పటివరకు రవాణా, పోలీస్ శాఖల అధికారులు నిర్వహించిన అవగాహన సదస్సులతో 100 హెల్మెట్ ధారణ సాధిం చాలన్నారు. రవాణా, పోలీస్ శాఖల సం యుక్తంగా హెల్మెట్ ధరించని వారిపై. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ

ప్రస్తుతంఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లవాడికి ఏదిఇష్టమో తెలుసుకోకుండా వాళ్ల పిల్లలను ఇంజినీర్‌నుచేయాలని, డాక్టర్‌గా చేయాలని భావిస్తున్న పిల్లలకు ఇష్టం లేకపోయినా వారిని ఆయా కోర్సులలోలచేర్పిస్తున్నారు. తీరా విద్యార్థులు ఆయా కోర్సుల్లో చేరిన తరువాత తాము ఆ కోర్సుపట్ల శ్రద్ధచూపలేక ఫెయిలవుతారు. దీంతో తల్లిదండ్రుల మందలింపులు, ఇతర విద్యార్థుల మాటలమూలంగా విద్యార్థులు కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పరీక్షలకు ముందు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నతీరు మూలంగా కూడా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తమపిల్లలను ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల్లో చేర్పించినప్పటికీ ఆయా విద్యాసంస్థలు నిర్దేశించిన ఫీజులను సకాలంలో చెల్లించలేకపోతున్నారు. దీంతో విద్యార్థులను యాజమాన్యాలు పరీక్షలకు ముందుమొత్తం ఫీజును చెల్లిస్తేనే హాల్‌టికెట్లను ఇస్తామని చెబుతున్నారు. కొన్ని యాజమాన్యాలు విద్యార్థులను తోటి విద్యార్థుల ముందు అవమానపరిచే విధంగా మాట్లాడుతుండటంతో తట్టుకోలేక, విద్యా సంస్థల వేధింపులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రెండు మూడు రోజుల క్రితం ఇటువంటి ఘటనలే తెలంగాణ రాష్ట్రంలో రెండు జరిగాయి. మార్చి 1నుంచి మొదలయ్యే వార్షికపరీక్షలు ఏప్రిల్ నెలాఖరు వరకు కొనసాగనున్నాయి. టెన్త్, ఇంటర్ విద్యార్థుల బోర్డు పరీక్షతోపాటు 1నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించే వార్షికపరీక్షలు, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల సెమిస్టర్ పరీక్షల వరకు చూస్తే ఏప్రిల్ వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఏప్రిల్, మేనెలల్లో జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్ రెండో విడత, అడ్వాన్స్‌డ్, నీట్, సీయూఈటీతోపాటు రాష్ట్రాల్లో నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లు వరకు చూస్తే మే31వరకు వివిధ పరీక్షలు జరగనున్నాయి.

# పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

నాగమణీంద్ర పల్లాపు

రాష్ట్రంతోపాటు దేశంలోని విద్యార్థులు పరీక్షల కోసం సిద్ధమవుతున్నారు. మార్చి నుంచి మొదలు పెడితే మే చివరి వరకు వివిధ పరీక్షలు దేశవ్యాప్తంగా జరగనున్నాయి. టెన్త్, ఇంటర్ బోర్డు పరీక్షలతోపాటు వార్షిక పరీక్షలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా పరీక్షల కోసం కోట్లాదిమంది విద్యార్థులు ప్రిపేర్ అవుతున్నారు. అందులో భాగంగా సీబీఎస్‌సీ బోర్డు విద్యార్థులకు ఈ నెల 14న శుక్రవారం నుంచే టెన్త్ బోర్డు పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇక దేశంలోని వివిధ రాష్ట్ర బోర్డులద్వారా జరిగే పరీక్షలు మార్చి నుంచి ప్రారంభం కానున్నాయి. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 1నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానుండగా తెలంగాణలో మార్చి 5నుంచి ప్రారంభం కానున్నాయి. ఇక 10వ తరగతి విద్యార్థులకు మార్చి 21నుంచి బోర్డు పరీక్షలు జరగనున్నాయి. వారికి మార్చి 6 నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇక 1వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్‌లో వార్షిక పరీక్షలను నిర్వహించనున్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు నిర్వహించే సెమిస్టర్ పరీక్షలను ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించనున్నారు. వార్షిక పరీక్షలు ముగిసిన తరువాత ఉన్నత విద్యలో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్, సీయూఈటీతోపాటు ఉన్నత విద్యామండలి నిర్వహించే వివిధ కామన్ ఎంట్రన్స్ పరీక్షలు ఏప్రిల్, మే నెలల్లో విద్యార్థుల వార్షిక పరీక్షలు ముగిసిన తరువాత నిర్వహించనున్నారు. విద్యార్థులు వార్షిక పరీక్షలు అన్నా, వాటితోపాటు ఎంట్రన్స్ పరీక్షలు అన్నా చాలా ఒత్తిడికి గురవుతూ భయంతో ఉంటారు. ఎంట్రన్స్ పరీక్షల్లో విజయం సాధించలేమనే ఆత్మన్యూనతతోపాటు ఒత్తిడి, భయంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాగే వివిధ బోర్డులు నిర్వహించే వార్షిక పరీక్షల్లో సైతం పాస్ కాలేమని తల్లిదండ్రులు తిడతారని, భయంతో సూసైడ్‌లు చేసుకునే విద్యార్థులున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఒత్తిడి, వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడే విద్యార్థులుకూడా ఉన్నారు. పరీక్షల ఒత్తిడి, భయంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉండటం కోసంకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. కేంద్రంలో అయితే గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ ఏకంగా పరీక్ష పే చర్చ పేరుతో విద్యార్థులు నేరుగా మాట్లాడుతున్నారు. ఈ నెల 14న సీబీఎస్‌ఈ టెన్త్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు పరీక్షలంటే భయపడవద్దని సూచించారు. పరీక్షల్లో ఫెయిలైనంత మాత్రాన జీవితంలో ఓడిపోయినట్టు కాదని సూచించారు. విద్యార్థులకు వారికి ఇంట్రెస్టింగ్ ఉన్న



వాటిపై ఎక్కువగా దృష్టిపెట్టాలని సూచించారు. తల్లిదండ్రులతోపాటు, ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను పరీక్షలకు ఇష్టపూర్వకంగా సన్నద్ధం చేయాలని సూచించారు. పరీక్షలంటే విద్యార్థుల్లో ఉన్నభయాన్ని తొలగించేలా చూడాలన్నారు. అలాగే విద్యార్థులంటే మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలని సూచించారు. పరీక్షల భయంతో ప్రాణాలను తీసుకోవడం సరైంది కాదని విద్యార్థులు బాగా పట్టుదలతో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఇక రాష్ట్రప్రభుత్వాలు సైతం విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి పలురకాల చర్యలను తీసుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల్లో పరీక్షలంటే భయం పోగొట్టడానికి టెలీమానస్ అనే విధానంఅమలు చేస్తోంది. విద్యార్థులు టోల్‌ఫ్రీ నంబర్‌కి కాల్ చేస్తేవిద్యార్థులు పరీక్షలంటే భయపడకుండా ఉండేలాగా మానసిక నిపుణులతో కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నారు. ఆత్మహత్యల నివారణకు మానసిక నిపుణులు చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ఉండాలని సూచిస్తున్నారు. పరీక్షలనేవి జీవితంలో ఒకపార్ట్‌గా ఉంటాయని, పరీక్షలే జీవితం కాదని చెబుతూవిద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. పరీక్షల్లో ఫెయిలైతే జీవితంలో ఫెయిలైనట్టు కాదని మరోసారి ప్రయత్నించడంలో తప్పులేదని చెబుతున్నారు. రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సుమారు 62 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్నారు. వారిలో సుమారు 5.08 లక్షల మంది ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కాబోతున్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల నుంచి సుమారు 9.75 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు. వీరు కాకుండా డిగ్రీలో సుమారు 6లక్షల మందికిపైగా, పీజీలోసుమారు 70వేలకిపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇక ఇంజినీరింగ్‌లో అయితే నాలుగు సంవత్సరాలకు కలిపిసుమారు 2.50 లక్షల మందికిపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఇవి కాకుండా మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, లా కోర్సులు ఇలా ఇతర కోర్సులకు చెందిన విద్యార్థులు మొత్తం సుమారు 90 లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏడాది వార్షిక పరీక్షలకు హాజరవుతుంటారు. విద్యార్థులు వార్షికపరీక్షలకు హాజరు కావాలంటే భయపడుతుంటారు.విద్యార్థుల్లో వార్షిక పరీక్షలతోపాటు, ఎంట్రన్స్ పరీక్షలంటే భయపడటానికి మరోకారణం ప్రశ్నాపత్రాలు లీకవడం కూడా ఒకటి. జాతీయస్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షల్లో క్వశ్చన్ పేపర్ లీకైతే మరోసారి పరీక్ష రాయడానికి విద్యార్థులు ఒత్తిడికి గురవుతారు. మొదటిసారి బాగారాసిన వారు తరువాత అలాగే రాస్తారనే నమ్మకం ఉండదు. అలాగే సాధారణంగా నిర్వహించే టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల ప్రశ్నపత్రాలు కూడా లీకవుతున్నాయి. ఇలా లీకవడంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతారు. వారు మొదటిసారి రాసినప్పుడు బాగా చదువుకొని రాస్తారు. ఆ తరువాత మరోసారి రాయాలంటే భయంతో మొదటిసారి రాసినట్టుగా రాయలేకపోతుంటారు. వాటితోపాటు విద్యార్థులు పరీక్షలంటే భయపడటానికి మరో కారణం తమకు ఇష్టం లేని కోర్సులోచేరడం. ప్రస్తుతంఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లవాడికి ఏదిఇష్టమో తెలుసుకోకుండా వాళ్ల పిల్లలను ఇంజినీర్‌నుచేయాలని, డాక్టర్‌గా చేయాలని భావిస్తున్న పిల్లలకు ఇష్టం లేకపోయినా వారిని ఆయా కోర్సులోలచేర్పిస్తున్నారు. తీరా విద్యార్థులు ఆయా కోర్సుల్లో చేరిన తరువాత తాము ఆ కోర్సుపట్ల శ్రద్ధచూపలేక ఫెయిలవుతారు. దీంతో తల్లి దండ్రుల మందలింపులు, ఇతర విద్యార్థుల మాటల మూలంగా విద్యార్థులు కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.పరీక్షలకు ముందు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నతీరు మూలంగా కూడా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తమపిల్లలను ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల్లో చేర్పించినప్పటికీ ఆయా విద్యాసంస్థలు నిర్దేశించిన ఫీజులను సకాలంలో చెల్లించలేకపోతున్నారు. దీంతో విద్యార్థులను యాజమాన్యాలు పరీక్షలకు ముందు మొత్తం ఫీజును చెల్లిస్తేనే హాల్‌టికెట్లను ఇస్తామని చెబుతున్నారు. కొన్నియాజమాన్యాలు విద్యార్థులను తోటి విద్యార్థుల ముందు అవమానపరిచే విధంగా మాట్లాడుతుండటంతో తట్టుకోలేక, విద్యాసంస్థల వేధింపులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రెండు మూడు రోజుల క్రితం ఇటువంటి ఘటనలే తెలంగాణ రాష్ట్రంలో రెండు జరిగాయి. మార్చి 1నుంచి మొదలయ్యే వార్షికపరీక్షలు ఏప్రిల్ నెలాఖరువరకు కొనసాగనున్నాయి. టెన్త్,ఇంటర్ విద్యార్థుల బోర్డు పరీక్షతో పాటు 1నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించే వార్షిక పరీక్షలు, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్,మెడికల్, ఎంబీఏ,ఎంసీఏ కోర్సులసెమిస్టర్ పరీక్షలవరకు చూస్తే ఏప్రిల్ వరకు పరీక్షలుకొనసాగనున్నాయి. ఏప్రిల్, మేనెలల్లో జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్ రెండో విడత,అడ్వాన్స్‌డ్, నీట్, సీయూఈటీతోపాటు రాష్ట్రాల్లో నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లువరకు చూస్తే మే31వరకు వివిధ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అటు ప్రభుత్వాలతోపాటు ఇటు విద్యారంగ నిపుణులు, మానసిక నిపుణులు కూడా చెబుతున్నది ఒకటే మాట పరీక్షలంటే భయపడొద్దు. పరీక్షలకు మానసిక స్థైర్యంతో సిద్ధంకావాలి. పరీక్షల్లో ఫెయిలైతే జీవితంలో ఓడిపోయినట్టు కాదని చెబుతూ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. ●

# 'సుప్తా'వస్థలోకి..

మణిపూర్

ఎ.వి.వి ప్రసాద్

జాతుల సంక్షోభం ఒక చిన్న రాష్ట్రాన్ని అతిపెద్ద సమస్యలోకి నెట్టివేసింది. అటు కుకీలు, ఇటు మైతీలు రాష్ట్రాన్ని చెరోపక్కకు లాగడంతో అక్కడ ప్రభుత్వం పని చేయలేని పరిస్థితిలోకి జారిపోయింది. ఈ అవకాశాన్ని అన్ని రాజకీయ పార్టీలు యథాశక్తి ఉపయోగించుకొని లబ్ధిపొందాలని చూశాయి. చివరికి ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ గత ఆదివారం రాజీనామా చేయగా, గురువారం (13,ఫిబ్రవరి) విధిలేని పరిస్థితిలో రాష్ట్రపతి పాలన విధించారు. ప్రజలు ఓట్లువేసి ఎన్నుకొన్న నాయకులు అసమర్థులైతే ఆ రాష్ట్రం ఎటువంటి దుస్థితిని ఎదుర్కొంటుందో చెప్పడానికి మణిపూర్ పెద్ద ఉదాహరణ. ఒక ముఖ్యమంత్రి రాజీనామాచేస్తే, ఆయన స్థానం భర్తీ చేయడానికి అధికార పార్టీలో మరో నేత కరవయ్యారు. అటువంటి అవకాశం కోసమే ఎదురుచూసే ప్రతిపక్షానికి కూడా చేతులు కదలని పరిస్థితే ఏర్పడింది. అందుకే రాష్ట్రపతి స్వయంగా జోక్యం చేసుకొని గవర్నర్‌కు పగ్గాలందించారు. ఇదంతా రాజ్యాంగం ప్రకారం జరిగే ప్రక్రియే అనుకోవచ్చు. కానీ నిత్యం ఉద్రిక్తతల మధ్య ఏ పక్కకు వెళ్తే ఏకాలు విరుగుతుందోననే భయాల మధ్య సాధారణ ప్రజలు ఎంత కాలం జీవించాలి? సమర్థులైన నేతలను ఎన్నుకొనే అవకాశం మళ్లీ రావాలంటే ఇంకా రెండేళ్లు ఆగాలి. 2027 ఫిబ్రవరిలోగాని మళ్లీ ఎన్నికలు జరిగే అవకాశంలేదు. అప్పటి దాకా గవర్నర్ పాలనలోనే నడపడమూ కష్టమే. కొన్ని ప్రత్యేకపరిస్థితుల మధ్యఈలోగా ఎన్నికలు నిర్వహించవచ్చు. కానీ అందుకు పరిస్థితులు అనుకూలిస్తాయా? ఇంతటి పెనుసంక్షోభంలో రాష్ట్రం చిక్కుకొనడానికి ప్రధానంగా కుకీ, మైతీ జాతుల సంఘర్షణే కారణం. దాదాపు 21నెలలుగా రెండు ప్రధాన తెగలమధ్య కొట్లాట వల్ల దాదాపు 250 మంది మరణించినట్లు తెలుస్తోంది. అది అధికార లెక్క. నిజంగా మరణించినవారు దానికి మూడు రెట్లు ఎక్కువే ఉండొచ్చునని అంటున్నారు. మణిపూర్‌లో ఉన్నది 'డబులింజన్' ప్రభుత్వమే. అయినా సంక్షోభాన్ని పరిష్కరించలేక రాష్ట్రపతిపాలన దాకా వచ్చారంటే దానిని ఏమనుకోవాలి! రాష్ట్రంలో తెగలమధ్య ఘర్షణలను సాక్షాత్తు సిఎం ఎగదోసినట్లుగా కూడా వర్తాలు వచ్చాయి. కొద్దిరోజుల క్రితం ఈ సమాచారం వెలుగులోకి వచ్చిన తర్వాత మణిపూర్ కథ మరిన్ని ఆసక్తికరమైన మలుపులు తిరిగింది. మానవ హక్కులపై ఏర్పాటైన కుకీ సంస్థ కొట్లాటల్లో సిఎం ప్రమేయంపై ఆడియో సాక్ష్యాలున్నాయంటూ సుప్రీంకోర్టుకువెళ్లడంతో అప్పటి నుంచే బీరేన్ భవిష్యత్తుపై చీకటి ఛాయలు ఆవరించాయి. ఆ టేపులను పరిశీలించవలసిందిగా సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (సిఎఫ్ఎస్ఎల్)ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ టేపులను క్షుణ్ణంగా పరిశీలించిన ట్రూత్‌లాబ్స్ ఫోరెన్సిక్ సర్వీసెస్ అనేసంస్థ దానిలోని గొంతు 95 శాతం బీరేన్‌దేనని ధ్రువీకరించింది. సిఎఫ్ఎస్ఎల్ ఫలితం రాకుండానే బీరేన్ గుట్టు బయటపడడంతో పరువు మరింత పోయేముందే తప్పుకోవడం మంచిదని అధిష్టానం సూచించడంతో ఆయన



బీరేన్ సింగ్

రాజీనామా చేశారనీ, రెండు సంవత్సరాలుగా ఎవరెన్ని విమర్శలుచేసినా చీమకుట్టినట్లు కూడా లేని బీరేన్ హఠాత్తుగా రాజీనామా చేయడానికి అదే కారణమనీ అంటున్నారు. సిఎఫ్ఎస్ఎల్ ఫలితంలో కూడా అదేనిజమైతే ఇంతటి నరమేధానికి కారణమైన బీరేన్‌పై కూడా కఠినచర్యలే తీసుకోవలసివస్తుంది. 2023మే 23నమైతీలు,కుకీలమధ్య రాజుకొన్న ఘర్షణలు తర్వాత రోజురోజుకుపెరిగి అదుపు చేయలేని పరిస్థితికి వచ్చాయి. వాటివల్ల నిరాశ్రయులైన వారు వేలల్లో ఉన్నారు. దాదాపు 60వేలమంది ఇప్పటికి స్వస్థలాలకువెళ్లలేక సహాయక శిబిరాల్లో అల్లాడుతున్నారు. మైతీలు,కుకీలు ఎక్కడ కనిపిస్తే అక్కడే పచ్చగడ్డి సైతం భగ్గుమంటోంది. జరుగుతున్న ఘర్షణలు రెండుజాతుల మధ్యకాదనీ, కేంద్రభద్రతా బలగాలకు, కుకీల మధ్య జరుగుతున్నాయనీ అంటూ సమస్యను పక్కదారి పట్టించడానికే ముఖ్యమంత్రి చాలా కాలం ప్రయత్నించారు. దానిని అప్పటి రక్షణ దళాల చీఫ్(సిడిఎస్)జనరల్ అనిల్‌చౌహాన్ ఖండించారు కూడా. అవి రెండు తెగలమధ్య జరుగుతున్న ఘర్షణలేనని ఆయన స్పష్టంచేశాకఏమీ ఎరుగనట్లు బీరేన్ కూడా తలాడించారు. అయితే సమస్యపరిష్కారానికి ఆయన ప్రయత్నించినట్లుగా ఎటువంటి దాఖలాలులేవు. పైగా ఆయనే రెచ్చగొట్టారనే ఆడియోటేపులు బయటకు రావడంతో అప్పటికి పరిస్థితి పూర్తిగా చేయిదాటేసింది. ముఖ్యమంత్రి గట్టిచర్యలే తీసుకొంటున్నారనీ, ఆ రెండుతెగలు అనవసరంగా ఘర్షణపడుతున్నాయనీ అంటూ కేంద్ర హోంశాఖ కూడా ఒక దశలో చేతులు దులుపుకొనడానికే ప్రయత్నించింది. కానీ ఎన్నాళ్లు తప్పించుకొంటుంది! పార్టీ లోనే ఒకవర్గం బీరేన్ రాజీనామాకు డిమాండ్ చేయడం,అదేఅదనుగా ప్రతిపక్ష కాంగ్రెస్ జూలు దులపడం బీరేన్ మెడక్ చుట్టుకున్నాయి. మణిపూర్‌ను విభజించి తాముండేప్రాంతాలనుకేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలనే కుకీల డిమాం డ్‌ను కొందరు సమర్థించగా, మరికొందరు మణి పూర్ సమగ్రతను కాపాడాలని కోరుతూవచ్చారు. బీరేన్ రాజీనామా డిమాండ్ చేసేవారి సంఖ్య పెరగడంతో, పార్టీలో పెరిగిన అసమ్మతిని తట్టుకోలేని పరిస్థితిలో చివరికి ఆయన రాజీనామా చేశారు. అయితే ఆయన స్థానాన్ని భర్తీ చేయగల నేతలే పార్టీలో కరవయ్యారు. అయితే ఆయన రాజీనామాగాని, రాష్ట్రపతి పాలనగాని అసలుసమస్యను పరిష్కరించ గలవా? కుకీలు, మైతీలను ఒక్క చోటుకు తెచ్చిసామరస్య ధోరణితో చర్చలు జరిపేట్లు ఎవరు చేయగలరు? 60సీట్లున్న అసెంబ్లీలో అధికార పార్టీకి 43మంది సభ్యుల బలం ఉంది. దానిలో బిజెపికి స్వయంగా 37 మంది ఉన్నారు. అంటేపూర్తి మెజారిటీ ఉంది. సమస్యను అధికార పార్టీచాలా తేలికగానే పరిష్కరించగలదు కానీ, నరమేధం జరుగుతుంటే ఎందుకో మరి వేడుక చూస్తోంది. ఇప్పటికైనా కళ్లు తెరచి పరిస్థితిని శాంతింపచేయడానికి అధికార పార్టీయే గట్టిగా ప్రయత్నించాలి. మరికొన్ని తెగలు కూడా ఘర్షణ మార్గంపట్టకుండా ఇప్పటికైనా శాంతిచర్యలకు అన్ని పార్టీలు పూనుకోవడం అవసరం. ●

# పద్మవ్యూహంలో జెలెన్‌స్కీ

ఉక్రెయిన్

గన్ని మోహన్


అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి పదవీ బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ మొట్టమొదటగా దృష్టి సారించింది విదేశీ దిగుమతులపైసుంకాలు, అక్రమ వలసదారుల ఏరివేత, మూడో అంశం ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని నిలిపివేయడం. మొదటి రెండు అంశాలు పూర్తిచేసిన ట్రంప్ ఇప్పుడు మూడో అంశంపై ఫోకస్ పెంచారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో సుమారు గంటన్నరసేపు ఫోన్‌లోనే సంభాషించారు. తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీతో కూడా చర్చలు జరిపినట్లు ఆయనే స్వయంగా ప్రకటించారు. రెండోసారి బాధ్యతలు స్వీకరించిన ట్రంప్ తనశైలిని మొత్తం మార్చేసారు. రష్యాతో ఉప్పునిప్పుగా సాగినా తొలిసారి కంటే ఈసారి కొంత రష్యా డిమాండ్లకు తలొగ్గినట్లే విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. ఉన్నట్లుండి హఠాత్తుగా ట్రంప్‌చేసే వ్యాఖ్యలు ఉక్రెయిన్ ప్రజలను కూడా గందరగోళంలోకి నెట్టివేస్తున్నాయి. రానున్న కాలంలో ఉక్రెయిన్ రష్యాలో అంతర్భాగం అయినా కావచ్చు, కాకపోవచ్చు అని చేసిన వ్యాఖ్యలు ఉక్రెయిన్ రాజకీయ నేతలను కలవరపాటుకు గురిచేసాయి. నాటోలో సభ్యత్వం కష్టమేనన్న సంకేతాలు పంపించడం, యూరోపియన్ యూనియన్ సభ్యత్వంపైనా తన వైఖరిని చెప్పకపోవడం వంటి అంశాలకు తోడు ఇటీవల జర్మనీనగరం మ్యునిచ్‌లో జరిగిన సదస్సులో అమెరికా విదేశాంగమంత్రి మార్క్ రుబియో, నాటో రక్షణమంత్రుల సమావేశంలో అమెరికా రక్షణమంత్రి పీట్ హెగ్సెత్ చేసిన వ్యాఖ్యలు ఉక్రెయిన్‌కు ఎంతమాత్రం సానుకూలంగా లేవనే తెలుస్తోంది. ఉక్రెయిన్‌తో రష్యాయుద్ధాన్ని తక్షణమే నిలిపివేస్తామని, ఇందుకు తాను ఇరు దేశాలతో సంప్రదిస్తానని, సౌదీఅరేబియాలో ఇందుకు సమావేశం ఏర్పాటయితే తను సిద్ధమేనని ట్రంప్ ప్రకటించారు. దీనితో ఉక్రెయిన్ ప్రజలు ఎంతో సంతోషించారు. తీరా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ట్రంప్ ఆయన యంత్రాంగంలో తలెత్తిన పరిణామాలు ఉక్రెయిన్‌ను కలవరపాటుకు గురిచేస్తున్నాయి. బైడెన్ హయాంలో అమెరికా ఉక్రెయిన్‌కు పెద్దన్నగా నిలిచింది. దండిగా ఆయుధ సాయం అందించింది. అందువల్లనే ఉక్రెయిన్ రష్యాసేనలతో భీకరంగా తలపడింది. ఆక్రమించిన స్థానాలను వెనక్కిరాబట్టుకోగలిగింది. ఒక విధంగా చెప్పాలంటే జెలెన్‌స్కీ పద్మవ్యూహంలో చిక్కుకున్నట్లు కనిపిస్తోంది. పుతిన్‌తో చర్చించిన తర్వాత వివరాలనుట్రంప్ వెల్లడించకపోయినా నాటోలో ఉక్రెయిన్‌కు సభ్యత్వం ఇవ్వకపోవడం, నాటోసాయం,అమెరికా సాయం తక్షణమే నిలిపివేయడం వంటివి పుతిన్ కచ్చితంగా ముందుంచుతారు. ఇక ఉక్రెయిన్ పరంగాచూస్తే రష్యా స్వాధీనం చేసుకున్న తమ భూభాగాలను మొత్తం అప్పగించడం, నాటో సభ్యత్వం, యూరోపియన్ యూనియన్ సభ్యత్వం అన్న అంశాలే కీలకంగా ఉంటున్నాయి. శాంతి నెలకొల్పేందుకు తాము సిద్ధమేనని, అగ్రరాజ్యాలు చర్చలకుపిలిస్తే తాము తప్పక వస్తామని



వోలోదిమిర్ జెలెన్‌స్కీ


చెప్పిన ఉక్రెయిన్ అధ్యక్షుడు మారిన ట్రంప్ వైఖరితో మీమాంసలో పడాల్సివస్తోంది. ఎప్పుడయితే క్రిమియా ప్రాంతాన్ని రష్యా ఆక్రమించుకుని దాడులకు పాల్పడిందో అప్పటినుంచి ఉక్రెయిన్‌కు యుద్ధసవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి. సుమారు మూడేళ్లుగా నడుస్తున్న ఈ యుద్ధాన్ని విరమించకపోతే ఉక్రెయిన్ ప్రజలకు మనుగడ సైతం కష్టం అవుతుంది. ఇప్పటికే ఇతర దేశాలకు వలసలు పోయిన ఉక్రెయిన్‌ప్రజలు ట్రంప్ స్వరంపై అంతగా విశ్వాసం చూపించలేకపోతున్నారు. పైగా రష్యాలో అంతర్భాగం కావచ్చన్న ట్రంప్ వ్యాఖ్యలు ఉక్రెయిన్ ప్రజలకు తీవ్ర ఆగ్రహం కలిగించాయి. ప్రత్యర్థులపై తీవ్ర స్వరంతో వ్యవహరించే ట్రంప్ ఈసారి మృదు స్వభావంతో వ్యవహరించడంపట్ల వారిలో అనుమానాలు మరింత తీవ్రమయ్యాయి. దేశ ప్రయోజనాలు అటుంచితే ట్రంప్‌పూర్తిగా రష్యా ఒత్తిడికి తలొగ్గి వ్యవహరిస్తున్నారన్న ప్రచారం ప్రపంచ దేశాల్లో పెరిగిపోయింది. ఇప్పటికీ ఎక్కడా యుద్ధ ఛాయలు తొలగిపోలేదు. ఉక్రెయిన్‌పై డ్రోన్ల సాయంతో రష్యా దాడులుచేస్తూనే ఉంది. 180కి పైగా డ్రోన్లు ఏకకాలంలో దాడులు చేసాయని వాటిలో 150వరకూ కూల్చివేసామని ఉక్రెయిన్ రక్షణ అధికారులు చెప్పకనే చెప్పారు. చెర్నోబిల్ అణువిద్యుత్‌ప్రాంతం కూడా భద్రత ముప్పును ఎదుర్కొంటున్నదంటే ట్రంప్ మధ్య వర్తిత్వం ఎంతమేరకు పనిచేస్తుందన్నది ఉక్రెయిన్ వాసులకు ప్రశ్నార్థకం అవుతున్నది. ఇప్పటికే ఉక్రెయిన్‌లోని 20శాతం భూభాగాన్ని రష్యా ఆక్రమించింది. కీలకనగరాలను కైవసం చేసుకుని సైనిక స్థావరాలను కొనసాగిస్తోంది. పుతిన్ డిమాండ్ చేస్తున్నట్లు ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం ఇవ్వకపోతే రష్యాకు రాయితీలు ఇచ్చినట్లే అవుతుంది. దీనివల్ల అమెరికా హోదా ఐరోపా కూటమిలో మరింత బలహీనపడే ప్రమాదంకూడా లేకపోలేదు. అమెరికా, నాటోసాయం నిలిస్తే యూరోపియన్ కూటమి దేశాలిప్పుడు ఉక్రెయిన్‌కు మద్దతి వ్వాల్సి ఉంటుంది. అలాకాకుండా ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం ఇవ్వకపోయినా నాటో సైనిక సాయంఅందిస్తూ అటు యూరోపియన్ సాయం కూడా అందుతుంటే ఉక్రెయిన్ కొంత ధైర్యంగా రష్యాను ఎదుర్కొనే అవకాశంఉంటుంది. కేవలం చర్చలు సంప్రదింపులద్వారా మాత్రమే ఉక్రెయిన్ సమస్యకు పరిష్కారం లభిం చాలంటే ముందు పుతిన్‌ను దారిలో పెట్టాలి. ఆ శక్తి సామర్థ్యాలు డొనాల్డ్ ట్రంప్‌కు మాత్రమే ఉన్నాయని ఇప్పటికే విదేశాంగమంత్రి మార్క్ రుబియో వెల్లడించారు. అయితే ట్రంప్ శైలి మాత్రం ఏకపక్షంగా పోతున్నట్లుందని ఉక్రెయిన్ మద్దతు దేశాలు పేర్కొంటున్నాయి. ఏది ఎలాఉన్నా అటు నాటోసభ్యత్వం, ఇటు నాటో సైనిక సాయం, అమెరికా ఆయుధ, నిధుల సాయంతోపాటు రష్యా దురాక్రమణలు వంటి వాటితో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పద్మవ్యూహంలో నిలిచారని స్పష్టం అవుతోంది. ఈ వ్యూహం నుంచి బయటపడాలంటే ట్రంప్ ధృఢసంకల్పం ఒక్కటే ఆయుధం అని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ●

# నిరర్థక పథకంగా గుడ్ 'సమరిటన్' స్కీమ్!



డాక్టర్
నీలం సంపత్

దేశంలో లక్షల సంఖ్యలో జరుగుతున్న ఘోర రోడ్డు ప్రమాదాలలో ఏటా లక్షాఏభైవేల పై చిలుకు ప్రజలు ప్రాణాలను కోల్పోతుండడంతో పాటు లక్షల సంఖ్యలో ప్రమాద బాధితులు ప్రమాద స్థలాల్లో క్షతగాత్రులుగా మృత్యువుతో పోరాడుతున్నా సదరుప్రమాద స్థలాల్లో వుండి కూడా మెడికో లీగల్ కేసుల భయంతో, హాస్పిటల్లో వైద్యులు వేసే ఎదురు ప్రశ్నలకు జవాబు చెప్పలేక బై స్టాండర్స్‌గా వున్న ప్రజలు గాయపడిన వారిని సమీప ట్రామాకేర్ హాస్పిటల్స్‌కు చేరవేసే సాహసం చేయక పోవడం మూలాన ప్రమాద బాధితులు తమ విలువైన ప్రాణాలను కోల్పోతుండడం దురదృష్టకరం. ఈ పరిస్థితులను గమనించిన సేవ్ లైఫ్ ఫౌండేషన్ అనే యన్.జి.ఓ.2016లో భారత సర్వోన్నత న్యాయ స్థానంలో మోటారు వాహనాల చట్టాన్ని సవరిస్తూ మెడికో లీగల్ అవరోధాలను తొలగించాలంటూ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేయడం గమనార్హం. ఆ ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్ని విచారించిన సర్వోన్నత న్యాయ స్థానం ఎవరైనా మంచి ఉద్దేశ్యంతో ప్రమాద ఘటన స్థలాల నుండి గాయపడ్డ వారిని సమీప ట్రామాకేర్ సెంటర్లకు తరలిస్తే వారిని ప్రాణదాతలుగా పరిగణిస్తూ వారిని మెడికో లీగల్ కేసుల బారి నుండి విముక్తి కలిగించాలని సుప్రీం కోర్టు విస్పష్టమైన తీర్పు నిచ్చింది. ఆ ఉత్తర్వుల నేపథ్యంలో మార్చి 15, 2021వ తేదీన మోర్త్ మార్గదర్శకాలను రూపొందించి దేశంలోని అన్ని రాష్ట్రాలూ, కేంద్రపాలిత ప్రాంతాలకు వాటిని అమలు పరచాల్సిందిగా ఆదేశాలను జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు మార్చి 31 2026 వరకు అమలులో వుంటాయని తేల్చిచెప్పింది. మోర్త్ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి? మన దేశంలో ఏ రోడ్లపైనైనా మేజర్‌సర్జరీ, వెన్నెముకకు తీవ్రగాయం, తలకు లేదా మెదడుకు గాయంవల్ల మూడు లేదా అంతకంటే ఎక్కువ రోజులపాటు హాస్పిటల్స్‌లో వైద్యం తీసుకోవాల్సిన అవసరమున్న ఘోర రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారిని బై స్టాండర్స్‌గా వున్న వారు ట్రామాకేర్ సెంటర్లకు గోల్డెన్ అవర్‌గా పరిగణించే గంటలోపు చేర్పితే వారిని గుడ్ సమారిటన్‌గా పరిగణిస్తారు. వారిని పోలీసులుగాని డాక్టర్లు గాని ఎలాంటి ఇబ్బందులకు గురిచేయడానికి వీల్లేదు. మార్గదర్శకాల ప్రకారం వారిగా వివరాలను సైతం పోలీసులు గానీ, డాక్టర్లు గానీ అడగడానికి వీల్లేదు. ఒకవేళ రివార్డును ఆశిస్తే మాత్రం ఘోర రోడ్డు ప్రమాదాల ఘటనలో బైస్టాండర్లు తమ వివరాలను పోలీసులకు తెలియ జేయాలి. తదనంతరం పోలీసులు ట్రామాకేర్ సెంటర్లలో వైద్యులను సంప్రదించి గుడ్ సమారిటన్ వివరాలను మోర్త్ మార్గదర్శకాలలోని అనెగ్జూర్ ఏ లో పొందుపరిచి జిల్లా రవాణాశాఖ అధికారికి సమర్పించడంతో పాటు దాని నకలును గుడ్ సమారిటన్‌కు అందించాలి. జిల్లా రవాణాశాఖ అధికారి పోలీసుల చేత అందుకున్న సదరు ప్రతిపాదనను సమగ్ర విచారణ తదనంతర చర్యలకోసం జిల్లా అప్రైజల్ కమిటీకి పంపిస్తారు. జిల్లా యస్.యస్.పి, సి.యమ్. ఓ,హెచ్‌లతోపాటు ఆర్.టి.ఓ లు సభ్యులుగా జిల్లా మెజిస్ట్రేట్ నేతృత్వంలో పనిచేసే ఈ అప్రైజల్ కమిటీ సమగ్ర విచారణ అనంతరం గుడ్ సమారిటన్ ప్రతిపాదనను ప్రతినెలా క్రమంతప్పకుండా రాష్ట్ర రవాణాశాఖ ముఖ్య కమిషనర్‌కు పంపాల్సివుంటుంది. ఆ తర్వాత అర్హులుగా నిర్ధారించబడిన గుడ్ సమారిటన్లకు 5,000 రూపాయల పారితోషికాన్ని విడుదల చేస్తూ వారి బ్యాంకు ఖాతాకు జమచేయడం జరుగుతుంది.(జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈ పారితోషికాన్ని 25,000 కు పెంచినట్టు గౌరవ ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ మౌఖిక ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.)నగదు పారితోషికంతోపాటు గుడ్ సమారిటన్‌లకు ధృవీకరణ పత్రం కూడా అందించడం జరుగుతుంది. జాతీయ స్థాయి గౌరవమూ దక్కుతుంది! ప్రతిఏటా అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి రాష్ట్రస్థాయి అప్రైజల్ కమిటీ ముగ్గురు ఉత్తమ గుడ్ సమారిటన్‌ల జాబితాను తయారు చేసి కేంద్రప్రభుత్వానికి పంపడం జరుగుతుంది. తదనంతరం జాతీయస్థాయి అప్రైజల్ కమిటీ జాతీయ స్థాయిలో పదిమంది ఉత్తమ గుడ్ సమారిటన్‌లను ఎంపిక చేసి నేషనల్ రోడ్ సేఫ్టీ మీటింగ్‌లో 1,00,000 రూపాయల పారితోషికంతో పాటు ప్రధాన మంత్రి చేతుల మీదుగా ట్రోఫీని అందిస్తారు. ఇలా రాష్ట్ర స్థాయిలో, జాతీయస్థాయి గుడ్ సమారిటన్‌లను ఎంపిక చేసి పారితోషికం ప్రశంసాపత్రాలతో సత్కరించడం ద్వారా రాష్ట్రంలో, దేశంలో అన్నిరకాల రహదారుల పై జరుగుతున్న ఘోర రోడ్డు ప్రమాదాలలో మరణాల సంఖ్యను యాభై శాతానికి తగ్గించాలనేది మోర్త్ తన లక్ష్యంగా ప్రకటించింది. అసలేం జరుగుతోంది? మార్చి 15 తేదీ 2021 న మోర్త్ జారీచేసిన గుడ్ సమారిటన్ మార్గదర్శకాల విషయం జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీతోపాటు దాని స్టేక్ హోల్డర్లయిన రవాణాశాఖ,పోలీసుశాఖ, వైద్య ఆరోగ్యశాఖ రహదారులు భవనాలశాఖలకు తెలుసో తెలియదో తెలియడం లేదు. ఎందుకంటే నిన్నటికి నిన్న ఎంతో కోలాహలంగా ముగిసిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో ఆయా జిల్లాల కొనసాగుతున్న జిల్లా రోడ్డుభద్రత అప్రైజెల్ కమిటీల వివరాలు గానీ, గుడ్ సమారిటన్ పథకం తాలూకు ఆనవాళ్లు కూడా ఎక్కడా కనపడకపోవడం ఆ పథకం అమలు పట్ల అనేక సందేహాలను రేకెత్తిస్తోంది. నిజానికి ఈపథకం ప్రారంభమై నేటికి దాదాపు నాలుగేళ్ల కాలం పూర్తయినా రహదారి భద్రతలో స్టేక్ హోల్డర్లయిన పోలీస్, రవాణా, వైద్యఆరోగ్య శాఖలు ఈ పథకం నియమ నిబంధనల గురించి ఎందుకు ప్రచారం చేయడం లేదనే ప్రశ్న మిలియన్ డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోతోంది. తమకు విస్తృతంగా ఓటు బ్యాంకును సృష్టించే జనాకర్షక పథకాల గురించి రాజధాని నగరంతో సహా అన్ని జిల్లా కేంద్రాలలో పెద్ద, పెద్ద హోర్డింగ్‌లతో హోరెత్తిస్తున్న ప్రభుత్వాలు ఏటా లక్షల మంది ఘోర రోడ్డు ప్రమాదాల బాధితులకు ఊపిరులూదే ఈ పథకం గురించి ఆయా స్టేక్ హోల్డర్ల రాష్ట్ర,జిల్లాల ప్రధానకేంద్రాలతోపాటు, కనీసం సదరు ప్రమాదాలకు నెలవుగా కొనసాగుతున్న బ్లాక్ స్పాట్లలోనైనా ఎందుకు హోర్డింగ్‌లతో ప్రచారం చేయడం లేదనే ప్రశ్న యక్షప్రశ్నగానే మిగిలిపోతుంది. నాలుగేళ్ల పుణ్యకాలం గడిచిపోయినా గుడ్ సమారిటన్ పథకం పట్ల స్టేక్ హోల్డర్లయిన సంబంధిత ప్రభుత్వ శాఖలు ఈ పథకం అమలు పట్ల నిమ్మకు నీరెత్తుతుండడం బాధాకరం. ఫలితంగా గుడ్ సమారిటన్‌లుగా మారి ప్రభుత్వం ప్రమాద బాధితులకు ప్రాణంపోయాలని భావించే బై స్టాండర్‌లకు పోలీసుల వేధింపులు తప్పడంలేదు. వైద్యులసలే సహకరించడం లేదనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. అందుకే దేశంలో ఈపథకం అమలులోకి వచ్చిన 2021నుండి 2022 వరకు కేవలం 80 మంది బైస్టాండర్లకు మాత్రమే గుడ్ సమారిటన్ రివార్డు అందినట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఇకపోతే 2022 నుండి నేటి వరకు ఈదేశంలో, రాష్ట్రంలో ఎంతమందికి పారితోషికాలు, ప్రశంసాపత్రాలు ట్రోఫీలు అందాయనే విషయం చిదంబర రహస్యంగా మిగిలిపోవడం అత్యంత దురదృష్టకరమే. గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన ప్రభుత్వం ఈరాష్ట్రాన్ని రోడ్డుప్రమాదాలకు ఆస్కారం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామనే తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవడంలో భాగంగా ఘోర రోడ్డు ప్రమాదాలను నివారించడానికి డ్రంకెన్ డ్రైవ్‌తో,మితిమీరిన వేగంతో, ప్రమాదకర డ్రైవింగ్‌తో రోడ్డుయూజర్ల ప్రాణాలతో చెలగాట మాడుతున్న దాదా పు ఆరువేల పైచిలుకు డ్రైవర్ల లైసెన్సులను రద్దుచేయడంతోపాటు వారిని జరిమానాలతో, జైలు శిక్షలతో శిక్షిస్తున్న వైనం ఆహ్వానించదగినదే. దానితో తెలంగాణ రాష్ట్రంలోని ఎక్స్‌ప్రెస్‌వేలు, హైవేలకు చేరువలో కోట్ల రూపాయల వ్యయంతో మల్టీ స్పెషాలిటీ, క్రిటికల్ కేర్ హాస్పిటల్స్‌ని ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. అంతేకాకుండ ప్రమాదాల నివారణకోసం రహదారుల నిర్మాణంలో లోపాలను తొలగించడంతో పాటు ఎన్ని చర్యలు చేపట్టినా ఘోర రోడ్డుప్రమాదాలు జరుగుతున్నప్పుడు అందులో గాయపడిన వారిని గోల్డెన్ అవర్ లో సమీప క్రిటికల్ కేర్ హాస్పిటల్లలో చేర్చడానికి ఎంతో ఉపయోగపడే గుడ్ సమారిటన్ మార్గదర్శకాలను రాబోయే మార్చ్ 2026 తో నిలిపివేయకుండా వాటిని నిరంతరం కొనసాగించాల్సిందే. అది చేయగలిగినప్పుడే ఘోర రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిలో ఏభై శాతం మందికి ప్రాణం పోయవచ్చనే మోర్త్ ఆశయం నెరవేరుతుంది. ●



# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపిలావు, ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** ఏపి గిరిజన సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు శనివారం జరిగాయి. స్థానిక



షాదీఖానాలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కైలాశేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం

**వినుకొండ, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** స్థానిక శ్రీనివాసనగర్ నందు గంగా, గౌరి సమేత కైలాశేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, అర్చకులు వారికి సాధర స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



# గుంటూరు వార్త

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి వ్యక్తిగత భాధ్యత

### - జిల్లా సంయుక్త కలెక్టరు

**గుంటూరు ,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా చేపట్టాలని జిల్లా సంయుక్తకలెక్టర్ ఏ.భార్గవ తేజ అన్నారు.శనివారం స్వర్ణఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్వచ్ఛతా కార్యక్ర మాల్లో జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవతేజ,జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కె ఖాజావలితో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భార్గవ తేజ అధికారులు,ఉద్యోగులతో కలసి కలెక్టరేట్ ప్రాంగణంలో చెత్త,వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.పౌర సరఫరాల కార్యాలయం వద్ద మొక్కలు నాటారు.పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.కార్య క్రమంలో కలెక్టరేట్ ఏవో పూర్ణచంద్రరావు,మత్స్యశాఖ డిడి గాలిదేముడు, .డిపిఓ సాయికుమార్,జిలా ఉధ్యాన శాఖాధికారి రవీందర్,జిల్లా భూగర్భ జలవనరులశాఖ ఉపసంచాలకులు వందనం, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రత నిబంధనల పై అవగాహన పెంచుకోవాలి : బాపట్ల జిల్లా కలెక్టరు

**బాపట్ల, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన పెంచడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భంగా రోడ్డు భద్రత నిబంధనలపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలను జిల్లా కలెక్టర్ అభినందించారు. స్థానిక బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు రవాణా శాఖ నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్స్ తో పాటు మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుక్త వయస్సులో నిబంధనలను తెలియచెయ్యడం వలన అవి వారి మెదడుపై బలంగా ప్రభావం చూపుతాయని భవిష్యత్తులో వారు ప్రమాదాల భారిన పడకుండా కాపాడటంతో పాటుగా వారు మిగిలిన వారిని కూడా చైతన్యవంతులను చెయ్యగలుగుతారన్నారు. పిల్లలకు అర్హత కలిగిన వయస్సు వచ్చి డ్రైవింగ్ లైసెన్స్ పొందేవరకు వాహనాలు నడుపుటకు అనుమతిని ఇవ్వవద్దని తల్లితండ్రులను ఈ సందర్భంగా ఆయన కోరారు. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.కె. పరంధామ రెడ్డి మాట్లాడుతూ తాము నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల్లో పి.శ్రీవల్లి(8 వ తరగతి) మొదటి బహుమతి, జె.షణ్ముఖ ప్రియ(9 వ తరగతి) రెండవ బహుమతి, టి. సన్నిధి(6 వ తరగతి) మూడవ బహుమతి మరియు ఎన్. మాధురి(7 వ తరగతి),పి.వర్షిక(5 వ తరగతి) లు కన్సోలేషన్ బహుమతులు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసన్న కుమారి, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ పి. అంకమ్మరావు, రోడ్డు సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్ర కుమార్, బి. ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు జి.హేమలత మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# నేర సమీక్ష నిర్వహించిన పల్నాడు జిల్లా ఎస్పీ

**నరసరావుపేట క్రైం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు అధ్యక్షతన నేర సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. మహిళలు, బాలికలు, చిన్నారుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ఫోక్సో కేసులు, మహిళలపై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చోట స్టాప్ బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ప్రతి రోజూ రైడ్ నిర్వహించాలన్నారు. మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ, అమరావతి, సత్రశాల, దైవ శివాలయాల వద్ద బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె.వి.సంతోష్, డిఎస్పీ కె.నాగేశ్వరరావు, హనుమంతరావు, జగదీష్, మహిళా పోలీస్‌స్టేషన్ డిఎస్పీ వెంకటరమణ పాల్గొన్నారు.



## విగ్రహాల శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**యడ్లపాడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జగ్గాపురం గ్రామంలో నూతనంగా నిర్మితం చేయబోతున్న శ్రీ వినాయక స్వామివారి దేవస్థానం మరియు అంజనేయ స్వామి వారి విగ్రహ శంఖుస్థాపన కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ శంఖుస్థాపన కార్యక్ర మాలలో స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమాలలో స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ

**గుంటూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వారం స్థానిక హిందూ కాలేజ్, ప్రభుత్వ ఒకేషనల్ మహిళా కళాశాల లో తద్వారా ఎటువంటి అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని,ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం వలన అవి మనకు రక్షణ ఇస్తామని తెలియపరిచారు.స్టెప్ మేనేజర్ బి.రాధిక మాట్లాడుతూ నీలం కలర్ డస్ట్




పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ, మానవహారం,ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్ర మంలో సదరు కాలేజ్‌లలోని హిందూ కాలేజీ ప్రిన్సిపాల్ పులిపాటి మల్లికార్జున ప్రసాద్,ప్రభుత్వ ఒకేషనల్ మహిళా కళాశాల ఎస్.ఆనంద్, ప్రిన్సిపాల్ బి.ఎస్.సురేష్ వైస్ ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.చంద్రముని ముఖ్యకార్య నిర్వాహణాధికారి యువజన సర్వీసుల శాఖ, స్టెప్,స్వశక్తి,గుంటూరు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత,ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని బిన్ నందు పొడి చెత్త వేయాలని అనగా చిత్తు కాగితాలు, అట్టముక్కలు, ప్లాస్టిక్ డిస్పోజల్ బాటిల్స్ వేయాలని తద్వారా పునరుత్పత్తి చేయడానికి అవకాశం కలదని,ఆకుపచ్చ కలర్ డస్ట్‌బిన్‌లో తడిచెత్త,మిగిలిన అన్నం,కూరలు వేయాలని తద్వారా వర్మికంపోస్టు,బయో గ్యాస్ ఉత్పత్తి కి అవకాశం ఉందన్నారు.కార్యక్రమంలో తన్నీరు శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ యువజన సర్వీసులు శాఖ పలు రకాలైన స్లోగన్స్,ర్యాలీ ప్రదర్శించి,మానవ హారం నిర్వహించి అందరిచేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

## వాణిజ్య విభాగంలో ముగిసిన జాతీయ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త : వర్సిటీలో వాణిజ్య విభాగంలో రెండు రోజులుగా జరుగుతున్న వా ్యపార విశ్లేషణ మేదస్సు పురోగతి అనే రెండురోజుల యుజిసి జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలొ ్గన్న ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి మాట్లాడుతూ వస్తు ఉత్పత్తిపై అవగాహన ఉండాలని వస్తువు నాణ్యత పాటించినట్లయితే వినియోగదారుడు దానిపై నమ్మకాన్ని నిలెబట్టుకుంటారని పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలంన మాట్లాడుతూ వాణిజ్య విభాగం నిరంతరం విద్యార్తులకు అవసరమైన నూతన వ్యాపారాత్మక దోరణి అంశాల్లో సదస్సులు వర్క్‌షాప్‌లు ప్రత్యేక లెక్చర్‌కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయ మన్నారు .విభాగాధిపతి, జాతీయ సదస్సు డైరెక ్టర్ ఆచార్య ఆర్.శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ నిరంతరం విద్యాసంబంధ పరిశోధలను ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రస్తుత ప్రపంచీకరణలో వ్యాపారాత్మక ధోరణిపై కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు .పాండిచ్చేరి యూనివర్సిటీ ప్రొఫెసర్ లు రాజేష్ విశ్వనాధన్,వై.శ్రీనివాసులు, సంయుక్త ఇన్ఫో టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో బుచ్చిబాబు తదితరులు వారి అనుభవాలను పంచుకున్నారు. అనంతరం పరిశోధన పత్రాలు సమర్పించిన వారికి సర్టిఫికేట్లు ప్రధానం చేశారు.కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎన్.రత్నకిషోర్, డాక్టర్ ఎ.కనకదుర్గ,డాక్టర్ జి.నాగరాజు,డాక్టర్ వి.విష్ణు,డాక్టర్ కె.సుధీం కుమార్,డాక్టర్ కృష్ణకుమారి,డాక్టర్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ డైట్ కాస్మోటిక్ చార్జీల చెల్లింపుకు ఆమోదం

### -కేశన శంకరరావు



**మంగళగిరి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** బిసి సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,వసతి గృహాల విద్యార్థుల రూ.50.27కోట్ల పెండింగ్ డైట్ బిల్లులు,రూ.31.20కోట్ల పెండింగ్ కాస్మోటిక్ బిల్లులు వెంటనే చెల్ ్లించాల్సిందిగా ఆర్థిక శాఖ అధికారులను ఆజ్ఞాపించడాన్ని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం తరుపున రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు హర్షం వ్యక్తంచేశారు.అలాగే రూ.3.35కోట్ల ట్యూటర్ల పెండింగ్ గౌరవవేత నాలు,ఫ్రీ మరియు పోస్ ్ట మెట్రిక్ స్కాలర్ షిప్పులు కలిపి రూ.254.48కోట్లు,ఎన్టీఆర్ విదేశీ విద్యాధారణ పథకపు పెండింగ్ బిల్లులు రూ.49. 55కోట్లు వేంటనే చెల్లించాల్సిందిగా అధికారులను కోరడం ఆనందదాయక మన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 660బిసి సంక్షేమ హాస్టళ్ళ రిపేర్ల కోసం రూ.110.52కోట్లు ,మరో నాలుగు గురుకుల పాఠశాలల నిర్మాణానికి రూ.119.79కోట్లు కేటాయించడం సంతోషదాయ మన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం చేసిన బిసి విద్యార్థుల సంక్షేమాన్ని ఇలా పెండింగ్ బిల్లులతో సహా చెల్లించి,తిరిగి గాడిలో పడేలా కృషి చేసు ్తన్నందుకు సీఎంకు కేశన కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు,నెల్లూరు,కర్నూలులో మహాత్మా జ్యోతిభాపూలే బిసి భవనాలను పూర్తిచేయాలని, అలాగే అనంతపూర్, తిరుపతి,విశాఖపట్నంలలో నిరుద్యోగ బిసి యువతకు శిక్షణ ఇచ్చేలా బిసి స్టడీ సర్కిళ్ళ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని ,బిసి సమాజం హర్ ్షస్తుందన్నారు.కుప్పం నియోజక వర్గంలో ఒక గురుకుల పాఠశాల ఏర్పా టుకు,నసనకోట,ఆత్మకూరుల్లో గురుకుల పాఠశాలల్ని జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం ఆనందదాయకమన్నారు.తామడిగినట్లు బిసి ఫైనాన్స్ కార్పొరేషన్‌కు మరియు 56బిసి కులాలల కార్పొరేషన్లకు వారి వారి జనాభా పేదరికాల అంచనా మేరకు రానున్న బడ్జెట్‌లో కేటాయింపుల చేస్తానన్న సీఎంకు శంకరరావు ధన్యవాదాలు తెలిపారు.

## తప్పించుకు తిరుగుతున్న నిందితుడు అరెస్టు

**తాడేపల్లి, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** గంజాయి కేసులో 4సంవత్సరాల నుండి తప్పించుకు తిరుగుతున్న తాడేపల్లి పట్టణానికి చెందిన కట్ట రత్తయ్య ను మంగళగిరి డిఎస్పీ మురళీకృష్ణ నేతృత్వంలో తాడేపలి సిఐ కళ్యాణ్ రాజు పర్యవేక్షణలో ముద్దాయిని అరెస్టు చేయడం జరిగిందని సీఐ తెలిపారు.కార్యక్రమంలో ఎస్సై ఖాజావలి,స్టేషన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## హిందూ ఫార్మసీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జొన్నా శివజ్యోతికి డాక్టరేట్

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ఫార్మాస్యూటికల్ బయో టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్,విభాగాధిపతి జొన్నా శివజ్యోతి కి జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారు డాక్టరేట్ ప్రధానం చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.నెల్లూరు స్వాతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ రీసెర్చ్ డైరెక ్టర్ మరియు ప్రొఫెసర్ డాక్టర్ కడింపాటి కిషోర్ కుమార్ పర్యవేక్షణలో పుల్లులనేజ్ మరియు లాకేజ్ యొక్క సూక్ష్మజీవుల నుంచి ఉత్పత్తి మరియు శుద్ధీకరణ : జీవ సంబంధమైన అనువర్తనాలు" అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఈ డాక్టరేట్ సాధించారన్నారు.ఈ సందర ్భంగా కళాశాల్లో జరిగిన అభినందన కార్యక్రమాలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు,ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం,వైస్ ప్రిని ్సపాల్ డాక్టర్ ప్రత్యూష,ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య,సహచర అధ్యాపకులు,సిబ్బంది,డాక్టరేట్ సాధించిన జొన్నా శివజ్యోతి కి అభినందనలు తెలియజేశారు.

## అలరించిన కూడిపూడి నృత్యప్రదర్శన

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం, శ్రీత్యాగరాజ కళావేదిక పై విశ్వనాథ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో రిందా శరణ్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీ,గురు యశోధ ఠాకూర్ శిష్యులు,హైదరాబాద్ విద్యార్థులచే శనివారం కూచిపూడి నృత్యం కనుల పండువగా జరిగింది.నర్తకీమణులు బొల్లా సిరిచందన,ె క.శ్రీనిధి,సంయుక్తా భరత్ చక్కటి హావభావాలతో నృత్యప్రదర్శన చేసి ఆహుతులను అలరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసా ్థపకులు శ్రీసాయి మంజీరా కూచిపూడి ఆర్ట్స్ అకాడమి గురు డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం,చైర్మన్ కార్యదర్శి మోదుగుల రవికృష్ణ,కన్వీనర్ సైట్లం చంద్రమోహన్,భూసురపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నృత్యప్రదర్శన అనంతరం కళాకారులను కాజా సుబ్రహ్మణ్యం సత్కరించారు.సంస్థవారు ముఖ్యఅతిథిని ఘనంగా సత్కరించారు.



## ఏబివిపి ఆధ్వర్యంలో సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** అఖిల భారతీయ విద్యార్ ్థి పరిషత్ విశ్వవిద్యాలయం శాఖ ఆధ్వర్యంలో



సంత్‌శ్రీ సేవాలాల్ జయంతి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఏబివిపి ఉపాధ్యక్షుడు హేమత్ రామ్ మాట్లాడుతూ సేవాలాల్ అహింసావాదాన్ని విడనాడండి అని 17వ శతాబ్ధంలోనే ప్రజలకు పిలుపునిచ్చారన్నారు. ఆయన చేసిన ధర్మప్రచారం,ఆర్థిక సంస ్కరణలు,మతమార్పిడిలు అరికట్టడం వంటి ఉద్యమాలు ఎంతో స్ఫూర్తిదాయకమని చెప్పారు.ఆనాటి విదేశీ అక్రమదారుల నుండి తమ సంస్కృతిని కాపాడుకోవడానికి సంత్‌శ్రీ సేవాలాల్ విస్తృతంగా ధర్మప్రచారం చేశారని ఈ సందర్భంగా తెలిపారు.సేవాలాల్ మన తెలుగువారు కావడం ఎంతో గర్వకారణమన్నారు.ఇటువంటి మరెందరో మహనీయుల చరిత్రలను స ్మరించుకుంటూ వారు చూపించిన మార్గంలో నడవాలని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర విశ్వవిద్యాలయాల కన్వీనర్ గంగాధర్,యూనివరి ్సటీ కార్యదర్శి వంశీ,యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల అధ్యక్షులు రాజేష్,పరిశోధక విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమేధ విద్యార్థిని అభినందించిన తూర్పుఎమ్మెల్యే నజీర్ అహ్మాద్

గుంటూరు విద్య,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త : ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఇటీవల ప్రకటించిన సీఎంఎ ఫైనల్ ఫలితాల్లో ఆలిండియా 18వ ర్యాంక్ సాధించిన శ్రీమేధ విద్యార్థి షేక్ మహ్మద్ ఆలీని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మాద్ శనివారం తన కార్యాలయంలో అభినందించిన జ్ఞాపికతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామర్స్ కోర్సులైన సీఏ,సిఎంఎ చదివి పూర్తిచేసిన విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు.దేశ ఆర్థికాబి ్వృద్ధిలో వీరి పాత్ర గణనీయమైంద న్నారు.ఎంతోమంది విద్యారు ్థలను కామర్స్ ప్రొఫెషనల్స్‌గా తీర్చిదిద్దుతున్న శ్రీమేధ విద్యా సంస్థలను ఈ సందర్భంగా ఆయన అభినందిం చారు.కార్యక్రమంలో శ్రీమేధ విద్యాసంస్థల డైరెక్టర్ అన్నా నందకిషోర్,గుంటూరు టిడిపి జిల్లా కోశాధికారి కొనకళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## తిరునాళ్ళ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండ వద్ద జరిగే తిరునాళ్ళ మహోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పార్టీ నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. పార్టీ సీనియర్ నాయకులు కడియాల రమేష్, వాసిరెడ్డి రవి తదితరులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు భక్తులు, యాత్రికులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. 20 లక్షల మంది భక్తులు హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. స్వామివారి దర్శనం ప్రశాంతంగా జరుపుకొని సంతోషంగా తిరిగి ఇళ్ళకు వెళ్ళేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా స్వామివారి ప్రసాదాలు, మంచినీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, భద్రత, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తిరునాళ్ళ విజయవంతానికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు.



## భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్న జిఆర్‌పి పోలీసులు

**తెనాలి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :** పూరి–తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో భారీగా గంజాయి అక్రమ రవాణ జరుగుతుందని ఉన్నతాది కారులు అందించిన సమాచారం మేరకు శనివారం తెనలి రైల్వే స్టేషన్‌లో మూడవ నెంబర్ ప్లాట్‌ఫారంపై ఉన్న పూరి–తిరుపతి ఎక్స్‌ప్రెస్ ఏవన్ కోచ్‌లో జిఆర్‌పి పోలీసులు ఆర్పిఎఫ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నాలుగు బ్యాకులలో 23కేజీల గంజాయిని గుర్తించారు. తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ సమక్షంలో రైల్వే పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలు జిఆర్‌పి సిఐ శ్రీనివాసరావు, ఎస్సై వెంకట్రాది తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు. కాగా తనిఖీలు క్రమంలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారు తప్పించుకున్నట్లు సిఐ శ్రీనివాస్‌రావు తెలిపారు.



## వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ పాల్‌కుమార్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** వ్యాయామ విద్య నూతన ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ పిపిఎస్ పాల్‌కుమార్ నియమితులయ్యారు.శనివారం ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధరరావు నియామక ఉత్తర్వులను పాల్‌కుమార్‌కు అందజేశారు.పాల్‌కుమార్ ప్రస్తుతం వ్యాయామ విద్య డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈనెల 21వ తేది నుంచి పాల్‌కుమార్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించనున్నారు.ఈ సందర్భంగద పాల్‌కుమార్ విసి గంగాధర్ రావుకు,రెకా ్టర్ ఆచార్య కే.రత్నషిలామణి,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంకు ధన్యవాదాలు తెలియజేశారు.కళాశాల్లో బోధన,పరిశోధన,నాణ్యవంతమైన విద్యను అందించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంలో యోగ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ డి.సూర్య నారాయణ,విభాగం అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలపాటి విజయం కూటమి ప్రభుత్వానికి గౌరవం

### -మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ మౌలానా ముస్తఫ అహ్మాద్

**తెనాలి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :** పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకోవడం ద్వారా పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చక్కని మర్గాం ఏర్పడుతుందని, ఆలపాటి విజయం కూటమి ప్రభుత్వానికి గౌరవమని, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ మౌలానా ముస్తఫా అహ్మాద్ పేర్కొన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ కొనసాగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని మైనార్టీ నాయకులు షేక్ నసీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ మౌలానా ముస్తఫా అహ్మాద్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నిర్దిష్టమైన విధానాలతో రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కూటమి ప్రభుత్వానికి గౌరవమని, ఆ దిశగా పట్టభద్రులు ఉద్యోగులు, ఆలపాటి విజయానికి కృషి చేయాలని కోరారు.

## వాసవీ సప్తశతి అద్వితీయం

### -పెనుగొండ శ్రీవాసవీ పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి

**తెనాలి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :** వాసవీ సప్తశతిని మానవాళికి అందించిన అమ్మవారి చరిత్ర అద్వితీయమని పెనుగొండ శ్రీవాసవి పీఠాధిపతులు శ్రీ ప్రజ్ఞానంద భారతి స్వామి వారు భక్తులను దర్శించి అనుగ్రహ భాషణ చేశారు. పెనుగొండ శ్రీ వాసవి పీఠం పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో శనివారం శ్రీ ప్రజ్ఞ సరస్వతీ స్వామి తెనాలి చేరుకున్నారు. ఈ సందర్భంగా విఎస్‌ఆర్ అండ్ ఎన్‌విఆర్ కళాశాల ఎదురుగా గల బారీ వినాయక విగ్రహం సెంటర్ నుండి స్వామి భక్తులు, శిష్యులు, ఆర్యవైశ్య సంఘీయులు స్వామిజీకి బత్తిమీర స్వాగతం పలికారు. వివిధ కూడళ్ళను కలుపుకుంటూ సాగిన శోభాయాత్ర గంగానమ్మపేటలోని శ్రీ విద్యాపీఠం శ్రీసాలిగ్రామ మఠం ప్రాంగణానికి చేరుకుంది. భక్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి భక్తులను ఉద్దేశించి తమదైన శైలిలో అనుగ్రహ భాషణ చేశారు. ఈ కార్యక్రమంలో దాసాంజనేయ ట్రస్ట్ నిర్వాహకులు వాసు ఆధ్వర్యంలో కోలాట భజనలు నిర్వహించారు. శ్రీసాలిగ్రామ్ మఠం ఛైర్మన్ నంబూరు వెంకట కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి రావూరు సుబ్బారావు, ఎం.రమణయ్య, పెనుగొండ వెంకటేశ్వరరావు, గోపు రామకృష్ణ, తదితర భక్తులు పాల్గొన్నారు.



## ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : బాపట్ల జిల్లా కలెక్టరు జె వెంకట మురళి

**బాపట్ల,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** రేపటితరం కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. శనివారం స్థానిక బాపట్ల పట్టణంలో 32వ వార్డు చంగళ్‌రాయుడుతోటలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారము స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టణాల్లో, పల్లెల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేటు సంస్థలలో, రైల్వే స్టేషన్ల్లో, ఆర్టీసీ బస్టాండ్ లో శుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా ప్రతిరోజు పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించా రన్నారు. ప్రతిరోజు గృహాలలో పరిశ్రమల్లో హాస్పటల్లో వచ్చే వ్యర్థ పదార్థాల ను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించా లన్నారు. మున్సిపాలిటీల్లో, పల్లెల్లో ప్రజలు వ్యర్థ పదార్థాలను సేకరించ డానికి మూడు రకాల డస్ట్ బిన్లనుగృహాలకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్లాస్టిక్ వస్తువులు వాడకం మానవజాతికి మనం మనుగడకు పెను ప్రమాదంగా ఉందని ఆయన అన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన సూచించారు. 32 వార్డు చంగల్ రాయుడు తోటలో చెత్త నుండి సేకరించిన ఎరువు ద్వారా పూల మొక్కలు పండ్లతోటలను సాగుచేస్తున్న పుష్ప అనే మహిళ గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పుష్ప అనే మహిళను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పీ. గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,బాపట్ల తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళి అమలు

**గుంటూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నిబంధనల నియమావళి అమల్లో ఉన్న కారణంగా ఏ వ్యక్తి,వ్యక్తులు కాని సరైన ఆధారం లేకుండా రూ.50వేల కు మించి నగదు కలిగి ఉండరాదు.పరిమితికి మించి నగదు తీసుకొని వెళ్ళిన యెడల ఎన్నికల నియమావళి ఉల్లంఘనగా భావించి సదరు నగదు జప్తు చేయబడుతుందని,అదేవిధంగా అనుమతి/ఆధారం లేకుండా మాదకద్రవ్యాలు,బంగారు వెండి ఆభరణాలు,ఎన్నికల ప్రచార సామాగ్రి ఓటర్లను ప్రలోభపెట్టు ఏఇతర సామాగ్రి రవాణా చేయటానికి ప్రయత్నించినా ఎన్నికల నియమావళి ప్రకారం సదరు వాహనాల అనుమతులు రద్దుచేసి వారిపై కేసు నమోదు చేయబడుతుందని కనుక ప్రజలు ఎన్నికల నియమావళిని పాటించాల్సిందిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం తెలియజేస్తుంది.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యకరం

**రేపల్లె(నిజాంపట్నం), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ తమ ఇంటి, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యకరమని ప్రొహిబిషన్ అ ండ్ ఎక్సైజ్ శాఖ రేపల్లె ఏరియా సిఐ రెడ్రౌతు దివాకర్ అన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు మనకు అవసరమైన ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి వ్యాధులుదరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ఎక్సైజ్ శాఖ రేపల్లె ఏరియా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



**ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో. . .** స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సూచనలతో కళాశాల ప్రిన్సిపాల్ టిసి రవిచంద్ర ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్కిల్ హబ్ సమన్వయకర్త బి కోటేశ్వరరావు, కో ఆర్డినేటర్ సిహెచ్ రవికుమార్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## కుందేరు వాగు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

**బాపట్ల,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** కుందేరు వాగు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో కుందేరు వాగు ఆక్రమణలు తొలగించడానికి తీసుకోవాల్సిన చర్యల పై రెవెన్యూ, డ్రైనేజ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుందేరువాగు బాపట్ల చీరాల మండలాలలో ప్రవహిస్తుందన్నారు. కుందేరు వాగు కొన్ని చోట్ల35 మీటర్లు మరి కొన్ని చోట్ల 75 మీటర్లు వెడల్పు ఉంటుందని ఆయన చెప్పారు. కుందేరు వాగు బాపట్ల చీరాల మండలాల్లో మూడు గ్రామాలను కలుపుతూ వెళుతుందన్నారు. దినికి సంబంధించి సమగ్ర సర్వే రిపోర్ట్ ను రూపొందించాలని ఆయన సర్వే శాఖ అధికారులను ఆదేశించారు. కుందేరు వాగు వెడల్పు చేయడానికి రెండువైపులా కాలువలు నిర్మించడానికి అవసరమైన డిపిఆర్ ప్రతిపాదనలను తయారు చేయాలని డ్రైనేజీ శాఖ ఇంజనీర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కుందేరు వాగులో ఉన్న చెట్లను వేలం నిర్వహించి తొలగించాలన్నారు. దాని ద్వారా వచ్చిన నిధులను కాలువ మరమ్మత్తులకు ఖర్చు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, డ్రైనేజ్ శాఖ ఇంజనీర్ సుబ్బారావు, బాపట్ల తహసిల్దార్ సలీమా, చీరాల తహసీల్దార్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు పిల్లలకు దగ్గరగా ఉండాలి

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** తల్లిదండ్రులు ఎలక్ట్రానిక్ వస్తువులకు దూరంగాను, పిల్లలకు దగ్గరగాను ఉండాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సూచించారు. స్థానిక వేద హైస్కూల్‌లో తల్లిదండ్రులే తొలి గురువు అనే అంశంపై జరిగిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. పిల్లల కదలికలపై తల్లిదండ్రులు ఎప్పుడుకప్పుడూ వాచింగ్ చేస్తూ ఉండాలన్నారు. ప్రముఖ పిల్లల మానసిక వైద్య నిపుణుడు, విద్యావేత్త ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ భవిష్యత్తుకు బాల్యమే పునాది, ఆ పునాది దృఢంగా నిర్మించడంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమైందన్నారు. పిల్లల విజయంలో తల్లిదండ్రుల పాత్ర అందులోనూ తల్లిపాత్ర మరింత కీలకమైంద న్నారు. పిల్లల విజయాన్ని తమ విజయంగానే తల్లిదండ్రులు భావించాలన్నారు. తమను తాము మార్చుకున్నవారు తమ పిల్లల విజయంలో ప్రముఖపాత్ర పోషిస్తారన్నారు. ఆ మార్పు ద్వారానే సామాన్య కుటుంబంలో పుట్టిన పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. తల్లిదండ్రులు టీవీ, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ ఆ సమయాన్ని ప్రేమను పంచుతూ, పిల్లల్లో నైతిక విలువల నిర్మాణానికి ఉపయోగించాలన్నారు. రోజూ తరగతి గదిలోని పాఠ్యాంశాలను చర్చిస్తూ ఉండాలన్నారు.తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన పిల్లలు ఆ ప్రేమను బయటివారిలో వెతుక్కుంటారన్నారు. ఇది తరువాత చాలా సమస్యలకు దారితీస్తుందన్నారు. చదువుల విషయంలో ముందుగా [illegible] సాధించి ఆ తర్వాతనే మార్కులు సాధించేలా పిల్లలకు నేర్పాలన్నారు. పిల్లల వ్యక్తిత్వ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమైందన్నారు. అందులో భాగంగా ముందుగా భార్యాభర్తలు ఒకరినొకరు ప్రేమించుకోవాలన్నారు. ఇది వారిలో ఉన్న ఇగోను పోగొడుతుందన్నారు. స్కూల్ డైరెక్టర్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు హోమ్ వర్క్ చేస్తున్నప్పుడు తల్లిదండ్రులు వారితో ఉండాలని, ఇది పిల్లల చదువులో తల్లిదండ్రులను అంతర్భాగం చేయడమేనన్నారు. త్వరలో పిల్లల పెంపకం తల్లిదండ్రులు పాత్ర అనే అంశంపై ఒక్కరోజు పూర్తిస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబటి ఏడుకొండలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తడి చెత్త-పొడి చెత్త పై అవగాహన కలిగి ఉండాలి: ఎంపిడివో

**యడ్లపాడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** గ్రామస్థులు విధిగా తమ గృహాల వద్దనే తడి చెత్తను పొడి చెత్తను వేరుగా ఉంచుకోవాలని, మీ ఇంటి వద్దకు వచ్చిన పారిశుద్య కార్మికులకు వేరు వేరుగా ఉంచి చెత్తను అందజేయాలని, దీని వలన కార్మికులు ఇబ్బందులు లేకుండా అలాగానే సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుల వద్దకు చేర్చి అక్కడ ఏర్పాటుచేసిన వర్మి కంపోష్టు తయారుచేయుటకు పూనుకోవటం జరుగుతుందని, దీనిపై సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగిందని, ప్రతి గ్రామ పంచాయితీలలో షెడ్డులు నిర్మిత మైఉన్నాయని, వాటిల్లోని వర్మి కంపోష్టు బెడ్డులలో వీటిని వేయాలని ఎంపీడివో హేమలతాదేవి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన అవగాహన కారా ్యక్రమాలు నిర్వహించుతున్నామన్నారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ అం ధ్ర స్వచ్ఛ దివాస్ దినోత్సవంగా నిర్వహించుతున్నామన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ పంచాయితీలో జరిగిన కార్యక్రమంలో అమె పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇవోపిఆర్‌డి జాకీర్ హుసేన్, పంచాయితీ కార్యదర్శి బాపిరాజు, సచివాలయ సిబ్బంది, కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛంద్రా-స్వర్ణాంధ్ర

**దుర్గి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ప్రభుత్వ కార్యాలయాల్లో శనివారం స్వచ్ఛంద్రా-స్వర్ణాంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో కార్యాలయ సిబ్బంది పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అదేవిధంగా సచివా లయాలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో పరిశుభ్రతను పాటిస్తూ కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఒ శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత వ్ం ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛంద్రా-స్వర్ణాంధ్రా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. పరిసరాలలో శుభ్రం చేసిన చెత్తను వేరుచేసి అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఈఒపిఆర్‌డి సత్యప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజు, నాగమణి, శ్రీనివాసరావు, బెంజిమెన్, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తహాశీల్దార్ కార్యాలయం వద్ద స్వచ్ఛ భారత్

**యడ్లపాడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** యడ్లపాడు తహాశీల్దార్ కార్యాలయం వద్ద శనివారి స్వచ్ఛతా భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ విజయశ్రీ వివరిస్తూ ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛతా భారత్ కార్యక్రమం నిర్వహించుతున్నామని అందులో భాగంగానే కార్యాలయం వద్ద మరియు పరిసరాలను పరిశుభ్ర పరిచే కార్యక్రమం చేపట్టటం జరిగిందన్నారు. ఇందులో కార్యాలయ సిబ్బంది, గ్రామ స్థాయి రెవెన్యూ సిబ్బంది పాల్గొనటం జరిగిందన్నారు.



## తహాశీల్దారుకు వినతి పత్రం అందజేత

**నిజాంపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మా గ్రామ సమీపంలో రొయ్యల చెరువులు తవ్వకుండా మా గ్రామాన్ని కాపాడండి అంటూ తహశీల్థార్ షాకిర్‌పాషాను మండలంలోని బావాజీపాలెం గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. శనివారం ఈ విషయమై సర్పంచ్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో తహశీల్ధార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమీపంలో బావాజీపాలెం గ్రామ పరిధిలో ఒక రైతు తన పొలంలో గుంట తవ్వుతున్నాడని దానిని రొయ్యల చెరువుగా మార్చుతాడని తహశీల్థార్‌కు తెలిపారు. సుమారు 6 సంవత్సరాల క్రితం ఇదే విధంగా ఒక రైతు తన పొలంలో గుంట తవ్వుతుండగా అడ్డుకున్నామని అయినా 3 ఎకరాల రొయ్యల చెరువు వేశాడని వారు తెలియజేశారు. మరలా నేడు గుంట తవ్వుకుంటామని చెబుతూ రొయ్యల చెరువులు వేయవచ ్చని వివరించారు. పొలంలో ఫాంపాండ్ అని చెబుతూ తవ్వుతునా ్నరని తహశీల్థార్ దృష్టికి తీసుకువచ్చారు. రొయ్యల చెరువుల వల్ల సమీప వ్యవసాయ భూములు నిస్సారమై పంటలు పండటంలేదని తెలియజేశారు. పంట పొలాలన్నీ బీడు భూములుగా మారే అవకాశం ఉందన్నారు. పంట పొలాలకు మాత్రమే కాకుండా భూగర్భ జలాలు తాగు, వాడుక నీటికి పనికిరాకుండా పోతాయని తెలియపర్చారు. ఫాంపాండ్ తవ్వుకునేందుకు తమ పంచాయితీ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలియజేశారు. తమ వ్యవసాయ భూముల సమీపంలో రొయ్యల చెరువులు వేయకుండా చూడాలని రైతులు కోరారు. ఈ విషయమై స్పందించిన తహశీల్థార్ షాకీర్ పాషా మాట్లాడుతూ సమగ్ర విచారణ నిర్వహించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిలాని, సులేమాన్, రబ్బాని, నూరుద్దీన్, సత్తార్, నబి తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన జాతీయ స్థాయి ఎఐసిటిఇ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ ఫ్యాకల్టీ డెవలఫ్‌మెంట్ ప్రోగ్రాం

**యడ్లపాడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని ఉన్న మిట్టపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్(అటానమస్) కళాశాలలో ఈ నెల 10వ తేది నుండి 15వరకు నిర్వహించిన జాతీయ స్థాయి ఎఐసిటిఇ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ ఫ్యాకల్టీ డెవలఫ్‌మెంట్ ప్రోగ్రాం విజయవంతముగా ముగిసినదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ఈ వర్క్‌షాప్ ముఖ్యంగా అర్టిఫిషియాల్ ఇంటలిజెన్స్ మరియు వాటి ఉపయోగాలు అనే అంశంపై లోతైన అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయబడిందని, కార్యక్రమంలో మొత్తం 246మంది అధ్యాపకులు, రిసెర్చ్ స్కాలర్స్ వివిధ రాష్ట్రాల నుండి అన్‌లైన్‌లో పాల్గొనటం జరిగిందని, ఎఐకి సంబంధించిన పలు టెక్నాలజీలపై అవగాహన అందించడానికి డాక్టర్ బత్తినేని గోపి(యూనివర్సిటీ అఫ్ కమేరినో), డాక్టర్ బాలాజీ బానోతు(ఎన్ఐటి తిరుచునాపల్లి), డాక్టర్ వినయ్ రాజ్(ఎన్ఐటి తిరుచునాపల్లి), డాక్టర్ రవీంద్రనాథ్ కదిరప్ప(ఎఎస్ఐసి వెరిఫికేషన్ ఇంజనీర్), డాక్టర్ జగదీష్ ఎమ్ఎస్ మిట్ వారు హాజరవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా అధ్యాపకులు కొత్త టెక్నాలజీలను అర్థంచేసుకోవడం తోపాటు విద్యార్ధులకు మెరుగైన బోధన అందించగల్గుతారన్నారు. అనంతరం కళాశాల సెక్రటరీ ఎంబివి సత్యనారాయణ ఎఫ్‌డిపి యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించి, ఇందుకు సహకరించి విజయవంతం చేసిన ప్రొఫెసర్స్‌కు, ఇంజనీర్స్‌కు మరియు కళాశాల అధ్యాపక బృంధానికి అభినందనలు తెలిపారు.

## ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో పరిశుభ్రత - ఆరోగ్యంపై అవగాహన

**కారంపూడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** స్థానిక ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం పీహెచ్‌సీ ఆవరణలో పరిశుభ్రత ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కె.ఉదయలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలు పరిశుభ్రతపట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రతపై కరపత్రాలను విడుదల చేశారు. ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## లయోలా ప్రేమాలయంలో పీఆర్కే జన్మదిన వేడుకలు

**కారంపూడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** వైకాపా జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదినోత్సవ వేడుకలు వైకాపా ఆధ్వర్యంలో మాచవరం గ్రామంలోని లయోలా ప్రేమాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. కేకును కట్ చేసి పీఆర్కేకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనాథ బాలబాలికలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్, బీసీ సెల్ నాయకులు బొంకూరి నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్‌పాల్ నాయక్, గుండెబోయిన శివ, కొమెర అంకారావు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యాక్రమంలో పాల్గొన్న మిట్టపల్లి విద్యార్థులు

**యడ్లపాడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛ అంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని కళాశాల సమీపంలోని తుమ్మలపాలెం పంచాయితీలో శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమ నిర్వహించి విద్యార్దులు స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపికృష్ణ, ఎవో సిహెచ్ శ్రీనివాస్, ఎంపీడీవో శివపార్వతి, ఇవోపిఆర్‌డి జి రవికుమార్, పిఎస్ కాజా, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



## ఆలయంలో 300 మందికి అన్నదానం

**కారంపూడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** కారంపూడిలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో శనివారం 300 మందికి అన్నదానం చేశారు. దాతలు ఇల్లూరి పుల్లయ్య, ఆదిలక్ష్మి, యాగంటి కోదండ రామయ్య, కమలమ్మ, కంభంపాటి సత్యనారాయణ, మల్లి, ధరణేష్, రంజని, సుంకేసుల రంగయ్య, సైదమ్మ, వెంకటకృష్ణ అనూష, అభి, ఇందుల సహకారంతో అన్నదానం చేపట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిఎపారు. కార్యక్రమంలో కమిటీ కన్వీవనరు భవిరిశెట్టి రామారావు, మహిళా కమిటీ సభ్యులు లక్ష్మి, సీతామహాలక్ష్మి, వాణి, మహేశ్వరి, పార్వతి, దేవి, రమాదేవి, ధనలక్ష్మి, శారద, కుమారి, వెంకాయమ్మ, లక్ష్మి, సుశీల, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి వెళ్ళి చెత్తను సేకరించిన పంచాయితీ సిబ్బంది

నిజాంపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: ఉపయోగంలేని వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఒక చెత్త సేకరణకు కుండీ ఎర్పాటు చేసుకుని అందులో వేసి చెత్తసేకరణకు పంచాయితీ సిబ్బంది వచ్చినపుడు అందజేయాలని ఎంపిడిఒ నాగలక్ష్మి సూచించారు. శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపట్నంలోని పలు వీధులలో పంచాయితీ స్వీపర్లు ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా కార్యాలయంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**వినుకొండ,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** తెదేపా కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. నియోజకవర్గ ఎస్టీసెల్ నాయకులు హనుమానాయక్, విష్ణునాయక్ తదితర నాయకులు పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి ప ూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజనుల సంక్షేమాభివృద్ధికి సేవాలాల్ మహరాజ్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పి.వి సురేష్, బొల్లాపల్లి మండల అధ్యక్షులు గోవిందునాయక్, పట్టణ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్, మేనేజర్ రమణారావు, పెమ్మసాని నాగేశ్వరరావు, మస్తాన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర

**కారంపూడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** కారంపూడి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయాల్లో లోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీనివాసనాయక్, ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్డీ కసిన్యా నాయక్, ఆర్ఐ శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని పేటసన్నెగండ్ల పరిధిలోని శ్రీచక్ర సిమెంట్ కర్మాగారంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ప్లాంట్ ఇన్‌ఛార్జి రాజేంద్రప్రసాద్, కర్మాగార కార్మికులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

**నూజెండ్ల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపిడివో ఉమాదేవి శనివారం తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయం పరిసరాల్లో అవాంచిత మొక్కలను తొలగించి పరిశుభ్రం చేయించాయి. కార్యక్రమంలో ఏఈ అల్లాభక్షు, ఏపివో ఆంజనేయరాజు, పంచాయితీ కార్య దర్శులు, రిసోర్స్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, టెక్నికల్ అసిస్టెంట్స్ భాస్కర్‌రెడ్డి, సతీష్, సిఒ కొండయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.



## ఉమ్మడివరం గ్రామంలో స్వచ్ఛాంధ్ర

**వినుకొండ, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహిం చారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ది లింగమూర్తి పాల్గొన్నా రు. కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఏపిడి బూసిరెడ్డి, ఎంపిడివో పుట్టారెడ్డి, సెక్రటరీ కృష్ణ పాల్గొన్నారు.



## ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

**విజయపురిసౌత్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** సంత్‌శ్రీ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలు విజయపురిసౌత్‌లోని ఆలయ ధర్మకర్త కరంటోత్ పాండునాయక్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనునాయక్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న దానం చేశారు. ఈ సందర్భంగా ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తెదేపా నేతలు వీరాస్వామి యాదవ్, బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, గుండాల శ్రీను, డా॥ ఎన్.బసివిరెడ్డి, మైలపల్లి అప్పలరాజు, వెంకటేశ్వర్లునాయక్, బాలాజీ, వెంకటేశ్వర్లు, రవీంద్ర, ఊరే మార్క్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన అంగన్‌వాడీ శిక్షణ తరగతులు

**వినుకొండ,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా జరుగుతున్న అంగన్‌వాడీ శిక్షణ తరగతులు శని వారంతో ముగిశాయి. చివరి రోజు కార్య క్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఉమా దేవి పాల్గొన్నారు. అలాగే పట్టణ సూపర్‌వైజర్ శ్రీలత, సిడిపివో అనురాధ తదితరులు పాల్గొన్నారు. పోషన్ భి పట్టాయి భి కార్యక్రమంపై ప్రతి కార్యకర్త అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అంగన్‌వాడీ చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు.



## స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

### -తెదేపా మైనార్టీ నాయకుడు పఠాన్ పిరోజ్‌ఖాన్

**పొన్నూరు, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఈ నెల 27వ తేదీన జరిగే పోలింగ్‌లో ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటును ఇవ్వాలని కోరారు. పట్టణంలోని నాల్గవ వార్డులో ఫిరోజ్‌ఖాన్ ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్ధించారు. పిరోజ్‌ఖాన్ వెంట పలువురు నాయకులున్నారు.



## సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వేను 3రోజుల్లోగా పూర్తి చేయాలి



**బావట్ల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వేను 3 రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో సూక్ష్మ మధ్యతరగతి పరిశ్రమల సర్వేను పూర్తి చేయడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సూక్ష్మ ,చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వే ను డ్రై మోడ్ లో చేపట్టాలని అధికారులకు సూచించారు. సర్వే జాబితాలో ఉన్న డూప్లికేట్ పేర్లనువేరుచేసిన జాబితాలనుఎంపీడీఓ లకు ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలు సూక్ష్మ, చిన్న మధ్యతరగతి పరిశ్రమల సర్వే చేపట్టడానికి సచివాలయ సిబ్బంది సహకారం తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాల మేరకు సర్వే పూర్తి చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి బి. శ్రీనివాసరావు, గ్రామ సచివాలయం వార్డు సచివాలయం ఇంచార్జ్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

**బాపట్ల,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్



ధరించాలని అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ అన్నారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్నంవారిపాలెంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి నిర్వహించారు. బాపట్ల పట్టణంలోని మున్నంవారిపాలెంలో జరిగిన పల్లెనిద్ర కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ పాల్గొన్నారు. ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించి ఆ ప్రాంతంలో నివాసముండే చెడు నడత కలిగిన వ్యక్తుల యొక్క సమాచారాన్ని ప్రజల నుండి సేకరించారు. స్థానికంగా ఉన్న ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు స్థానికంగా జరుగుతున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను దృష్టికి తీసుకొని వస్తే వాటిని చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారి గురించిన సమాచారం తెలపాలని సూచించారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు పోలీస్ శాఖకు అందించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించాలన్నారు. ఇటీవల జరిగిన అనేక రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారే ఎక్కువ శాతం మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం వారు హెల్మెట్ ధరించకపోవడమేనన్నారు. హెల్మెట్ ధరిస్తే తల మెదడు భాగాలకు రక్షణ కల్పిస్తుందన్నారు. తద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని తెలియజేశారు. పల్లె నిద్ర కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తోపాటు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు "పోషణభీ-పడాయిభీ" 3రోజులు శిక్షణ తరగతులు



**కర్లపాలెం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** పేరలి జడ్పీ హైస్కూల్ లో పోషణ భీపడాయి భీ మీద మూడు రోజులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా నవచేతన 03 సంవత్సరాల పిల్లలకు, ఆధర్వ 36 సంవత్సరాల పిల్లలకు మెరుగైన విద్యను అందించడం,మెరుగైన పౌష్టిక హారంపై దృష్టి సారించడం లాంటివి పిల్లలు ఎదుగుదల కుంటు పడరాదని వారు వయస్సుకి తగ్గ ఎత్తు బరువు ఉండాలని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గురించి వారికి న్యూట్రిషన్ వాల్యూస్ గల ఫుడ్ ఇవ్వాలని పిహెచ్సి కర్లపాలెం డాక్టర్ గోపీనాథ్ తెలియజేసారు .ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎం.నాగమల్లేశ్వర్రి, కుమారి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ వి.వి సురేంద్ర సస్పెండ్

**బాపట్ల,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ వి.వి. సురేంద్రను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి శనివారం విధులనుండి సస్పెండ్ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ జిల్లాలో జరుగుతున్న సూక్ష్మ,చిన్న మధ్యతరగతి పరిశ్రమల సర్వేపై అధికారులను తప్పుదోవ పట్టించినందుకు ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.విధులలో నిర్లక్ష్యధోరణి వహిస్తే సహించేది లేదన్నారు..

## క్షీరభావన్నారాయణ స్వామి జీర్ణోద్ధరణ పనులకు రూ.12లక్షల నగదు అందజేత



**బాపట్ల,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** బాపట్ల పట్టణం లోని శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయ జీర్ణోద్ధరణ పనులలో భాగంగా గర్భాలయం నిర్మాణమునకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు రూ.12,00116/- అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు దేవాలయాలు విజయవాడ దుర్గ గుడి శివాలయం, వెంకటపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయం, అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయం మరియు ఇతర ప్రముఖ దేవాలయాల నిర్మాణం చేసిన నటరాజన్ గణేశన్ పనిచేశారన్నారు. భావన్నారాయణ స్వామి దేవాలయ జీర్ణోద్ధరణ పనులను కూడా నటరాజన్ గణేశన్ కు అప్పగించామన్నారు. ఈ మేరకు వర్క్ అగ్రిమెంట్ మరియు అడ్వాన్స్ రూ.12,00116/- ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కావూరి శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధితులకు శివశక్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం



**వినుకొండ,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** బొల్లాపల్లి మండలం ఘాటి తండాలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాబు నాయక్ కుటుంబానికి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ అండగా నిలిచింది. వంట సామాగ్రి, దుస్తులు, బియ్యం, నిత్యవసర సరుకులు, రూ.5వేలు ఆర్థిక సాయం అంద జేశారు. కార్యక్రమంలో బొల్లాపల్లి తెదేపా నాయకులు పాల్గొని బాధిత కుటుంబానికి సాయం అందజేశారు. బొల్లాపల్లి మండల నాయకులు జరపాల గోవిందునాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, హనుమానాయక్, విష్ణునాయక్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు శిక్షణ తరగతులు



**నూజెండ్ల,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉప్పలపాడు గురుకుల పాఠశాల నందు అంగన్‌వాడీలకు మూడు రోజులు శిక్షణ తరగతులను నిర్వహించినట్లు వినుకొండ ప్రాజెక్టు సీడీపీఓ అనూరాధ తెలిపారు. శనివారం చివరి రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా నవచేతన ఆధార్ శీల ప్రాధాన్యం, ఐదు రకాల అభివృద్ధి పిపి 1, పిపి2, గురించి వీడియో,ఆడియో ద్వారా కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగరాజకుమారి, విన్నాసమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 19న మండల పరిషత్ సమావేశం

**దుర్గి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** దుర్గి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 19న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శివ ప్రసాద్ తెలిపారు. మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏమూరి సునీతాసాంబశివరావు అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సమావేశానికి ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, గ్రామ, మండలస్థాయి అధికారులు తగిన నివేదికలతో హాజరు కావాలని కోరారు.

## జాతీయ స్థాయి శిబిరానికి హాజరైన విద్యార్థులకు అభినందనలు

**తాడేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** జాతీయ స్థాయి సమైక్యతా శిబిరానికి కెఎల్ యూనివర్సిటీ నుంచి హాజరైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు యూనివర్సిటీ యాజమాన్యం అభినందను



తెలిపింది. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్‌లోని శ్రీ వై.ఎన్.కళాశాల్లో 7రోజులపాటు జరిగిన జాతీయ స్థాయి సమైక్యతా శిబిరానికి శాస్త్రీయ నృత్య విభాగం నుంచి పి.నందిని, సంస్కృతి సాంప్రదాయాలు విభాగం నుంచి కె.సాయిచైతన్య హాజరయ్యారని వర్సిటీ ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు తెలిపారు. నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌కి భారతదేశంలోని 10రాష్ట్రాలనుంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హాజరయ్యారన్నారు. దేశంలోని విభిన్న ప్రాంతాలనుండి యువతను ఒకచోటకు చేర్చి, వారి మధ్య జాతీయ ఐక్యత, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడమే శిబిరం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఎంహెచ్ఎస్, అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల సంస్కృతులు, సాంప్రదాయాలు, కళలను ఇతర ప్రాంతాల యువతకు పరిచయం చేయడంతోపాటు వారిలో నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసి సమాజానికిసేవ చేసే విధంగా ప్రోత్సహించడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సమాజ సేవ ప్రాజెక్టులు, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాల్లో యువత పాల్గొనడానికి అవకాశం కల్పించడం ఈ శిబిరం లక్ష్యమని పేర్కొన్నారు. జాతీయ స్థాయి శిబిరానికి ఎంపికైన వాలంటీర్లను వర్సిటీ ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు ,విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వి.జోనితిన్ తదితరులు అభినందించారు.

## ఆలపాటి రాజకీయ అనుభవం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** పట్టభద్రులు తమ ఓటు ద్వారా రాష్ట్ర రూపురేఖలు మార్చబోతున్నారని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం పట్టణంలోని పలు వార్డులలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్తిపాటి ప్రచారం నిర్వహించారు. 8,9 వార్డుల సచివాలయాలు, శారదా జిల్లా పరిషత్ హైస్కూల్, కావూరు జిల్లా పరిషత్ హైస్కూల్ పలు ప్రభుత్వ కార్యాలయాలలో ప్రచారం నిర్వహించారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ రావాలని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆలపాటి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోరుకునే వ్యక్తి కావడం వలన కూటమి ప్రభుత్వం ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టిందన్నారు. విద్యార్థి దశనుంచే రాజకీయాలలో కీలకపాత్ర పోషించారని ఆ అనుభవం ప్రజా సంక్షేమానికి ఉపయోగపడుతుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోట రాజారమేష్, బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి జయరామిరెడ్డి, టిడిపినాయకులు కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, పఠాన సమద్‌ఖాన్, కామినేని సాయిబాబు, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి తదితరులు పాల్గొన్నారు.

## షిర్డిసాయిబాబా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్‌లో ఉన్న శ్రీ షిరిడిసాయిబాబు దేవస్థాన 16వ వార్షికోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఘంటా వీరరాఘవయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోట రాజారమేష్, షేక్ కరిముల్లా, బి చెంచుపున్నయ్య, తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కెల్లంపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాలలో స్వచ్ఛాంధ్ర



**నాదెండ్ల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** గణపవరంలోని కెల్లంపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాలనందు శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ పాల్గొన్న ఆమె విద్యార్థులకు పాఠశాల పరిశుభ్రత, ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. పరిశుభ్రత, మా ఆరోగ్యానికి మేలు కొలుపు అని, విద్యార్థులు స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మంచి విద్యను అభ్యసించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐ కృష్ణా నాయక్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిఈ సుబ్బారావు సేవలు అమూల్యం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** వర్సిటీలో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న కంకణాల సుబ్బారావు సేవలు అమూల్యమని వికాస అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.ప్రసాద్, జె.శ్రీనివాసరావు లు అన్నారు. శుక్రవారం డిఈఈ సుబ్బారావు పుట్టినరోజు సందర్భంగా వికాస కార్యాలయంలో దినసరి వేతన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు బి.రత్తయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్.ప్రసాద్, జై శ్రీనివాసరావులు కేక్ కట్‌చేసి సుబ్బారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్టు విభాగం, వాటర్ సప్లయి విభాగంలో సుబ్బారావు అందించిన విధులు అభినందనీయమన్నారు. వర్సిటీ ఉద్యోగుల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న సుబ్బారావు మరిన్ని జన్మదినోత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంలో వికాస ఉపాధ్యక్షుడు దాసరి విజయప్రకాష్, కోశాధికారి యేసయ్య, కార్యవర్గ సభ్యులు పి.నాగరాజు, నూతక్కి వెంకటేశ్వర్లు, సిహెచ్ ఆనంద్, శ్రీను, ఉద్యోగులు టి.రవి, కె.కనకరాజు, డాక్టర్ కె.శశిధర్, డాక్టర్ నంబూరు బాబు తదితరులు సుబ్బారావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుబ్బారావు కార్యక్రమంలో పాల్గొన్న అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్య సేవలను పొందండి

### -నిడుబ్రోలు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్‌ఖాన్

**పొన్నూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యశాల సేవలను పొందాలని,



ప్రభుత్వ వైద్యశాలలో అన్ని వ్యాధులకు వైద్య సేవలను అందిస్తున్నామని ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్‌ఖాన్ సూచించారు. నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రిలో మూడో శనివారం సందర్భంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. తొలుత వైద్యశాల పరిసరాలను శుభ్రం చేశారు. తడిచెత్త, పొడిచెత్త, హానికర చెత్తపై వైద్యశాల సిబ్బందికి మునిసిపల్ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ నిడుబ్రోలు వైద్యశాలలో గుండె జబ్బులకు సంబంధించిన చికిత్స కూడా చేస్తున్నామన్నారు. అత్యంత ఖరీదైన ఇంజక్షన్ కూడా వైద్యశాలలో ఉన్నట్లు చెప్పారు. ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్ళి డబ్బును ఖర్చుచేసుకోవద్దని, ప్రభుత్వం వైద్యశాలలో అన్ని వసతులను కల్పించిందన్నారు. అవసరమైన రోగులందరూ ఈ వైద్యశాల సేవలను పొందాలని డాక్టర్ పిరోజ్‌ఖాన్ కోరారు.

## పట్టణాన్ని సుందరంగా ఉంచుదాం

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు



**పొన్నూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో స్వర్ణపురి పట్టణ ప్రజలు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సూచించారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల మూడో శనివారం పట్టణంలోని 17సచివాలయాలను సిబ్బందితో శుభ్రం చేయించారు. 31వ వార్డులోని ప్రజలకు తడి,పొడి, హానికర చెత్త వేరుచేసే విధానాన్ని వివరించారు. పెద్దన్న పార్కు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు. గృహ యజమానులు తడిపొడి చెత్తలను వేరే చేసి మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించి సహకరించాలన్నారు. మునిసిపాలిటీకి చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, మునిసిపల్ రెవెన్యూ అధికారి తోట వెంకటేశ్వరరావు, మునిసిపల్ సర్వేయర్ సిహెచ్ శ్రీనివాసరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, సిటి మిషన్ మేనేజర్ హనుమాన్ నాయక్, టిపిఎస్ పుసుకూరి రాఘవరావు తదితరులున్నారు.

## ఏఎన్‌యులో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** వర్సిటీలో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్సిటీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఇన్‌చార్జి విసి ఆచార్య గంగాధరరావు పర్యవేక్షణలో ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వర్సిటీ స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర నోడల్ ఆఫీసర్ ఆచార్య వి.దివ్యతేజో మూర్తి ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లను ఉద్దేశించి మాట్లాడారు.



విద్యార్థులకు స్వర్ణాంధ్రపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ద్వారా ఎలా స్వర్ణాంధ్రకు బాటలు వెయ్యాలో సూచించారు. ప్రతి విషయంలో సేవా భావాన్ని అలవర్చుకోవాలని దేశప్రగతికి రాష్ట్ర అభ్యున్నతికి దోహదపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.గోపికృష్ణ, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, డాక్టర్ సిహెచ్ ఉమాశంకర్, డాక్టర్ పి.యుగంధర్‌రెడ్డి, 300మంది వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం వాలంటీర్లను ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఇన్‌చార్జి ఓఎస్‌డి ఆచార్య ఆర్‌విఎస్ఎస్ రవికుమార్‌లు వాలంటీర్లను అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం సీనియర్ అసిస్టెంట్ కె.కోటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి

### -జిల్లా నీటియాజమాన్య సంస్థ సంచాలకులు వి.శంకర్

**పొన్నూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** నిత్యజీవితంలో జీవితాన్ని హరించే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా నీటియాజమాన్య సంస్థ



సంచాలకులు వి.శంకర్ కోరారు. మండల పరిధిలోని మునిపల్లె గ్రామంలో స్వచ్ఛాంధ్రా-స్వచ్ఛతాదివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన గ్రామంలో పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి సంబంధించిన పనులను పరిశీలించారు. హామీ పథకం మేట్స్, కూలీల మస్టర్స్ నిశితంగా పరిశీలించారు. పంటకాలువ పూడిక తీత పనులను ఆయన పరిశీలించారు. ఏ మేరకు కాలువ పూడిక తీశారు. ఎంత లోతు, ఎంత వెడల్పు తదితర విషయాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. మంచు తగ్గినందున కూలి పనులకు ఉదయమే రావాలన్నారు. ఇటీవల పశువుల సంరక్షణ కొరకు నిర్మించుకున్న గోకులం షెడ్‌లను పరిశీలించారు. పశువుల సంరక్షణ ఎలా ఉంది..? పరిశీలించారు. సోక్ పిట్స్ నిర్మించుకుంటున్న వారి ఇళ్ళను కూడా పరిశీలించారు. నిర్మాణంలో పాటించాల్సిన పద్ధతులను తదితర విషయాలను అడిగి తెలుసుకొన్నారు. మునిపల్లెలో చెత్తనుండి సంపద సృష్టించే కేంద్రాలను సందర్శించి వానపాములను వదిలిన వర్మీ కంపోస్టు తొట్టెలను పరిశీలించారు. ఆవరణలో మొక్కలను నాటారు. ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు గ్రామస్తులతో, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ గణేష్, ఇసి సింగారావు, తహశీల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్-2 రామారావు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరాంజనేయస్వామి దేవస్థాన తృతీయ వార్షికోత్సవం

**నాదెండ్ల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** గణపవరం కావూరు డొంక మార్గంలో ఉన్న వీరాంజనేయ స్వామి దేవస్థానం తృతీయ వార్షికోత్సవం





శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయులు, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, నరసరావుపేట డిఎస్‌పి కె నాగేశ్వరరావు, రూరల్ సిఐ సుబ్బానాయుడు, జిజిహెచ్ సూపరింటెండెంట్ సంకా రమణ యశస్వీలు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు ఆలయకమిటి సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. భక్తుల సౌకర్యార్ధం నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటిని గెలిపించాలి

**చెరుకుపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎంఎల్‌సి ఎన్నికలలో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు ఓటు వేసి గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల తెదెపా సీనియర్ నాయకులు ఎంఆర్‌కె మూర్తి అన్నారు. శనివారం మండలంలోని గుళ్ళపల్లి జడ్‌పి ఉన్నతపాఠశాలలో మండల తెదెపా సభ్యులతో కలిసి ఆయన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఓటు యొక్క ప్రాధాన్యత రాష్ట్ర పరిస్థితి ఓటు వేయాల్సిన ఆవశ్యకత గురించి ఆయన వివరించారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి వేగవంతం అయిందని ఈ అభివృద్ధిని రాష్ట్రం మొత్తం కొనసాగించే విధంగా ఎంఎల్‌సి ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, ఉప్పాల సాంబశివరావు, దివి రాంబాబు, నాగుల పున్నారావు, విస్సంశెట్టి శ్రీనివాసరావు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌విఆర్ జెసిలో నూతన ఆవిష్కరణల క్యాంపు

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో ఏఐసిటిఈ - ఇనోవేషన్ డిజైన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ బూత్ క్యాంపు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే భాగంలో ఏఐసిటిఈ (అఖిల భారత



సాంకేతిక విద్యామండలి)మరియు మినిస్ట్రీ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్త సహకారంతో భారతదేశం మొత్తంలో ఒకేసారి 11చోట్ల వివిధ ప్రాంతాల్లో ఈనెల 17నుంచి 21వరకు ఇన్నోవేషన్ డిజైన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ (ఐడిఈ) బూత్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అందులో సౌత్ రీజియన్ పరిధిలో ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాలలకు మాత్రమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కేంద్రం ఎంపికచేసి రూ.13లక్షల నిధులను అందిస్తూ అరుదైన అవకాశం కల్పించింది. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి పలు కళాశాలల విద్యార్థులు 75జట్ల రూపంలో మొత్తం 350మంది విద్యార్థులు పాల్గొని, వారు రూపొందించిన వివిధ రకాల నూతన ఆవిష్కరణలను ప్రదర్శించి నూతన అంకుర పరిశ్రమల స్థాపనలకు వారి ఆలోచనలను పంచుకోనున్నారని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ డాక్టర్ గంగాధరరావు, ఏఐసిటిఈ నుండి పర్యవేక్షకులు ,నిపుణుల బృందం మరియు దేశ నలుమూలల నుండి పలువురు అంకుర పరిశ్రమల వ్యవస్థాపకులు హాజరు కానున్నారని, 5రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని రకాల వసతి సౌకర్యాలను ఏర్పాటుచేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంధ్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, కళాశాల సిఎస్‌డి విభాగాధిపతి డాక్టర్ ఎం.వి.పి.చంద్రశేఖర్, ఐటిటి విభాగాధిపతి డాక్టర్ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో గత పదిహేను సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం హోమియోపతి వైద్య విధానంపై సమగ్ర అవగాహన సభ నిర్వహించబడనుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 16న ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు ప్రధానవక్తగా సీనియర్ హోమియో వైద్యులు డాక్టర్ విప్పాల మారుతీ నందన్ పాల్గొంటారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కాగలరని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయాలి : పల్నాడు జిల్లా కలెక్టరు



**నరసరావుపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాలిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలను భాగస్వాములను చేయడం ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైల్స్ పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించాలన్నారు. తడి, పొడి చెత్త సేకరణ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, రెవిన్యూ అధికారి మురళీ పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ పై ద్విచక్ర వాహనాలతో ర్యాలీ



**నరసరావుపేట క్రైం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం 200 మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీని పట్టణంలో నిర్వహించారు. డిఎస్పీ కె.నాగేశ్వరరావు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా రవాణాశాఖాధికారి సంజీవ్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలను ఏ విధంగా కాపాడుకోవచ్చో వివరించారు. ఖచ్చితంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహనాల డీలర్లు, ఈశ్వర్ కళాశాల విద్యార్థులు, నెహ్రూ యువకేంద్రం వాలంటీర్లు, రోడ్డు సేఫ్టీ ప్రతినిధులు డాక్టర్ నవ్య, ఆర్టీసీ డిపో మేనేజర్, వాహన తనిఖీ అధికారులు శివనాగేశ్వరరావు, సి.హెచ్.రాంబాబు శేషిరెడ్డి, సి.హెచ్.మనిషా, వంశీకృష్ణ, ట్రాఫిక్ సి.ఐ. లోక్‌నాథం, ఎస్.ఐ. వేణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన అధికారులు

**నరసరావుపేట క్రైం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని ఎస్పీ తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. మొక్కలు నాటడం వలన పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె.వి.సంతోష్, సత్తిబాబు, డిఎస్పీలు కె.నాగేశ్వరరావు, హనుమంతరావు, జగదీష్, సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.



## మునిసిపల్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్



**నరసరావుపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని కమిషనర్ జశ్వంత్‌రావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యాలయంలోని చాంబర్స్‌లో టేబుల్స్, డోర్స్, విండోస్, రూఫ్‌లు, రికార్డు రూమ్స్, టాయ్‌లెట్స్‌ను శుభ్రపరిచారు. టెర్రర్స్‌పై పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. అదే విధంగా 34 వార్డుల పరిధిలోని ప్రజలకు పొడి చెత్త, తడి చెత్త, హానికరమైన వ్యర్థాల గురించి తెలియజేశారు. చెత్త నుండి సంపదను సృష్టించే విధంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను ఎరువుగా తయారు చేయాలని కమిషనర్ జశ్వంత్‌రావు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, పర్యావరణ కార్యదర్శులు, డ్వాక్రా సంఘ సభ్యులు, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## కెఎల్‌యులో విద్యార్థులకు అవగాహన సదస్సు



**తాడేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ఈనెలలో జరగనున్న ఎన్‌సిసి బి సర్టిఫికేట్, సి సర్టిఫికేట్ల గురించి స్థానిక వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఉన్న ఎన్‌సిసి 10ఆంధ్రా (బాలికలు), 22ఆంధ్రా బెటాలియన్‌ల క్యాడెట్లకు అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం.చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసి లో క్యాడెట్లు రాయనున్న బి,సి, సర్టిఫికేట్ పరీక్షలపై అవగాహన కల్పించారు. మెరుగైన గ్రేడ్ సాధించేందుకు పలుసూచనలను చేశారు. అనంతరం ఆయన భారత వీర జవాన్ల త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో వర్సిటీ ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంక ట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జ్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, ఎన్‌సిసి లెఫ్టినెంట్ పావని తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి : జడ్జీలు



**మాచర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మార్చి 8న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జస్టిస్ శ్రీనివాసకల్యాణ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జస్టిస్ ప్రశాంత్‌లు అన్నారు. శనివారం కోర్టులో వారు మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని అభిప్రాయపడ్డారు. కేసు గెలిస్తే ఒక్కరే గెలుస్తారని, రాజీ పడితే ఇరువైపులా గెలుస్తారన్నారు. కాబట్టి కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు లోక్‌అదాలత్‌లను ఉపయోగించుకోవాలని చెప్పారు.

## ఆర్టీవో కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర

**మాచర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మాచర్ల రవాణాశాఖ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర,



స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో శేషిరెడ్డి, స్వామివివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఫౌండర్, ఛైర్మన్ మెట్టు గోవిందంరెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆర్టీవో శేషిరెడ్డి మాటాన్లడుతూ కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి, సంరక్షిస్తే భావితరాలకు ఎంతో ఉపయోగమన్నారు. అనంతరం గోవిందరెడ్డి మాట్లాడుతూ పచ్చని చెట్లు, పచ్చని పంట పొలాలు, గలగల పారే సెలయేర్లు ప్రకృతి మనకిచ్చిన సంపద అని, వాటిని మనం భావితరాల వారికి అందించాలన్నారు. ఉద్యోగుల చేత పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్టీఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణలో ఒలింపియాడ్ తరగతులపై అవగాహన సదస్సు

**మాచర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** పట్టణంలోని నారాయణ స్కూల్‌లో ఒలింపియాడ్ తరగతులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాఠశాలల రీజనల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సింహాద్రి, ఏజీఎం లక్ష్మణ్‌రెడ్డి, జడ్ సీఈఓ భద్రారెడ్డి, గౌసియాలు పాల్గొన్నారు. ఒలింపియాడ్ తరగతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి, ముఖ్యఅతిథులు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి పైచదువుల కోసం పోటీ పడాలన్నారు. దానికోసం ఈ ఒలింపియాడ్ తరగతులు ఉపయోగపడతాయమన్నారు. పదో తరగతి తర్వాత ఇంటర్‌లో నిర్వహించే అడ్వాన్స్ జేఈఈ మెయిన్స్ పరీక్షలకు ఈ ఒలింపియాడ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జిలు ఆంజనేయులు, ఉదయలక్ష్మి, సునీత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివకిరణ్‌రాజు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హోం కంపోస్టింగ్‌కు ప్రోత్సాహం కల్పిస్తాం : కమిషనరు బి శేషన్న



**తెనాలి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త :** హోమ్ కంపోస్టింగ్ విధానం అమలు చేసుకునేందుకు అవకాశం లేని వారంతా కమ్యూనిటీ హోమ్ కంపోస్టింగ్ విధానాన్ని అవలంభించడం ద్వారా వ్యర్థాలు అర్ధవంతమైన ఆదాయ వనరులుగా మారుతాయని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సోర్స్, రిసోర్స్ అనే నినాదంతో మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో వార్డు పర్యటన నిర్వహించి తడిచెత్త, పొడిచెత్త విడివిడిగా అందించాల్సిన అవసరాన్ని, వీటితో పాటుగా ప్రమాదకరమైన వ్యర్థాలను ప్రత్యేకంగా రెడ్‌బుట్ట ద్వారా అందజేయాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వ్యర్థాలను అర్ధవంతమైన ఎరువుగా మార్చుకునే విధానంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. హోమ్ కంపోస్టింగ్ నిర్వహించుకునే అవకాశం లేని వార్డు ప్రజలు కమ్యూనిటీ కంపోస్టింగ్ తయారు చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. కమ్యూనిటీ కంపోస్టింగ్ కార్యాచరణపై ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత అంశంపై ఆ ప్రాంత ప్రజలు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ హెలెన్ నిర్మల, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, ఆరోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఆలపాటిని అఖండ మెజార్టీతో గెలిపించాలి

### -దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ సాంబిరెడ్డి

**కొల్లిపర, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :** కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగాసాంబిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆలపాటి విజయాన్ని ఆకాంక్షిస్తూ టిడిపి నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, రెవెన్యూ మండల పరిషత్ కార్యాలయాల్లో పట్టభద్రులను ఉద్యోగస్తులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయం అనుభవం ఉన్న వ్యక్తి ఆలపాటి అని అతనిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, నీటి సంఘం ఉపాధ్యక్షులు ఆరిమండ శివనాగమల్లేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, భీమవరపు లంక కోటిరెడ్డి, వింతా శ్రీనివాసరెడ్డి, షేక్ రఫీ, విస్సారపు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి లక్ష్మణరావును గెలిపించుకుందాం

**కొల్లిపర, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :** ఉపాధ్యాయుల సమస్యల కోసం పనిచేసే వ్యక్తి ఎమ్మెల్సీ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. మండల కేంద్రం కొల్లిపరలో శనివారం లక్ష్మణరావు గెలుపు కోసం సీఐటియూ, రైతు సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను, ఉద్యోగస్తులను కలిసి లక్ష్మణరావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ లక్ష్మణరావును గెలిపించినట్లు అయితే పాఠశాలలకు, ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియూ మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, ఎ.సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ అనుమతి లేకుండా ఫాంపాండ్ తవ్వుతున్నవారిపై చర్యలు తీసుకోవాలి


**నిజాంపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** తమ పంచాయితీ అనుమతి, తీర్మానంలేకుండా ఫాంపాండ్ తవ్వుతున్నవారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని బావాజీపాలెం సర్పంచ్ నజీర్ అహ్మద్, గ్రామ ప్రజలు కోరారు. ఈ విషయమై ఎంపిడిఓ నాగలక్ష్మికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పంచాయితీ పరిధిలోని వ్యవసాయ భూమిలో ఫాంపాండ్ పేరుతో ఎన్‌ఆర్‌ఇజిఎస్ కూలీలచే పనులు చేస్తున్నారని తెలియజేశారు. ఫాంపాండ్ తవ్వకునేందుకు తమ పంచాయితీ ఎలాంటి తీర్మానం చేయలేదన్నారు. గతంలో ఇలాగే గుంట తవ్వకుంటామని చెప్పి తవ్వి రొయ్యల చెరువులు వేశారని, మరలా అదేవిధంగా చేసేందుకు ఫాంపాండ్ పేరుతో గుంట తవ్వుతున్నారని తెలిపారు. రొయ్యల చెరువుల వల్ల తమ వ్యవసాయ భూములు బీడు భూములుగా మారుతున్నాయని తెలియజేశారు. తాగునీటికి, వాడుక నీటికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుందని ఫాంపాండ్ తవ్వకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిలాని, సులేమాన్, రబ్బాని, నూరుద్దీన్, సత్తార్, నబి తదితరులు పాల్గొన్నారు.



## కాటూరి ఆర్ట్ గ్యాలరీ శిల్ప సౌరభం అద్భుతం

### -మార్గదర్శి ఎమ్.డి.శైలజాకిరణ్

**తెనాలి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :** కాటూరి శిల్పశాల ద్వారా ఆర్ట్ గ్యాలరీని ఏర్పాటు చేసుకుని నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ అద్భుతాలు సృష్టించడం ముదావహమని మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శైలజకిరణ్ పేర్కొన్నారు. స్థానిక ఆటోనగర్ వెనుక గల



కాటూరి ఆర్ట్ గ్యాలరీని శనివారం మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శైలజకిరణ్ సందర్శించారు. ఆర్ట్ గ్యాలరీలో 3డి టెక్నాలజీతో తయారు చేసిన వార్తశృంగ, అనె ఆధునిక శిల్పాన్ని ఆవిష్కరించారు. టెలిఫోన్ వినియోగం నాడు నేడు అన్న తీరుగ, కమ్యూనికేషన్ పరిణామ క్రమాన్ని ప్రతిబింబించే వార్తాశృంగ శిల్పాన్ని కాటూరి వెంకటేశ్వరరావు తనయుడు కాటూరి శ్రీహర్ష 3డి టెక్నాలజీతో రూపొందించిన తీరును శైలజకిరణ్ ప్రశంశించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కమీషన్ మాజీ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ కళాత్మక శిల్పాల, రూపకల్పనతో తెనాలి కళ వైభవాన్ని దశదిశల చాటుతున్నారని, కాటూరి శిల్పులను అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక పార్కులలో కాటూరి శిల్ప కళానైపుణ్యానికి ప్రాధాన్యత కల్పిస్తే మరేంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. రామోజీ ఫిలిం సిటీలో కూడా కాటూరి వారి శిల్పకళా నైపుణ్యానికి అవకాశం కల్పించేలా చూడాలని రాజకుమారి కోరారు. కాగా కాటూరి ఆర్ట్ గ్యాలరీలో శైలజకిరణ్ తండ్రి సుందరనాయుడు కాంస్య విగ్రహాన్ని తీర్చిదిద్దుతున్న క్రమంలో ఆ విగ్రహ నమూనా శైలజాకిరణ్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, కాటూరి రవిచంద్ర ఆర్ట్ గ్యాలరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఈసి అధ్యాపకురాలికి అరుదైన గౌరవం



**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకురాలు అయ్యంగారి లక్ష్మిప్రసన్న అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. సివిల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన వారు ఐఐటి మద్రాస్ నుండి సర్టిఫికెట్‌ను సాధించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు అధ్యాపకురాలు లక్ష్మిప్రసన్నను అభినందించారు. వారు మాట్లాడుతూ ఎన్‌పిటిఇఎల్ కోర్సులో అత్యుత్తమ ప్రతిభ తమ కళాశాల అధ్యాపకురాలు సాధించడం సంతోషమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకట్వేర్లు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ పాల్గొన్నారు.

## ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు ముఖ్యఅతిథిగా శనివారం నిర్వహించారు. కళాశాలలో అడుగుపెట్టిన నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థులు భవిష్యత్తులో లక్ష్యాలను సాధించే విధంగా అడుగులు వేయాలన్నారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన జెకెసి కళాశాల అధ్యాపకులు నాగసుశీల మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఎంతటి కష్టాన్ని అయినా, సమస్యను అయినా అధిగమించవచ్చన్నారు.

## ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలపై దృష్టి సారించాలి

**కొల్లూరు, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :** సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విద్యపై అంగన్‌వాడీ కార్యకర్తలు దృష్టి సారించాలని భవిత కేంద్రం ఉపాధ్యాయులు ధనరాజ్ తెలిపారు. శనివారం కొల్లూరు బాలికోన్నత పాఠశాల ఆవరణలో పోషణ భి పడాయి భి అనే అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ధనరాజ్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల లోపు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి సరైన వైద్య సదుపాయాలు అందజేయాలన్నారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను క్రమం తప్పకుండా అందజేయాలన్నారు. ఏసీడీపీవో విజయారాణి మాట్లాడుతూ మానవ జీవన విధానంలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. గర్భిణీలు, బాలింతలు మంచి పోషకాహారం తీసుకోవాలని పిల్లలకు మంచి ఆహారంతో పాటు మంచి విద్యను అందించాలని కోరారు. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త తమ పరిధిలోనే చిన్నారులను గర్భవతులను బాలింతలను ఎక్కువ శాతం నమోదు చేసుకుని వారికి పౌష్టికాహారం అందించి ఆరోగ్య సమస్యలు లేకుండా జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. పిల్లల విషయంలో విద్య వాటి విలువల గురించి నేర్పించాలన్నారు. శిక్షణ పొందిన కార్యకర్తలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆరోగ్య విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఫజరున్నీసా, మాణిక్యం, డిఈవో సునీత, బిడిసి లక్ష్మి, కొల్లూరు, అనంతరం సెక్టార్ల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహాశివరాత్రికి గోవాడ వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలి: ఆర్డీఓ రామలక్ష్మి

**అమృతలూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 26 మహాశివరాత్రి సందర్భంగా గోవాడ శ్రీ బాలకోటేశ్వర స్వామి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు,



సమన్వయంతో పని చేసి మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని రేపల్లె ఆర్‌డిఓ రామలక్ష్మి తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో దేవస్థానం ఆవరణలో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్‌డిఓ రామలక్ష్మి మాట్లాడుతూ మహాశివరాత్రికి గోవాడ శ్రీ బాలకోటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు లక్షల సంఖ్యలో వస్తారని వారికి మంచినీటి సౌకర్యం కల్పించాలని, క్యూలైన్‌లో భక్తులు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రేపల్లె డిఎస్‌పి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాశివరాత్రికి గోవాడలో పూర్తిస్థాయిలో పోలీస్ బందోబస్తు ఉంటుందని తెలిపారు. ఆలయం ప్రాంగణం చుట్టూ సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తారని ఎవరైన అల్లరులకు పాల్పడి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆటోల వలన ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని ఆటోలను ఆలయానికి దూరంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శివరాత్రికి గోవాడకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తెనాలి, పొన్నూరు, బాపట్ల, రేపల్లె ఆర్‌టిసి డిపోల నుండి 30 బస్సులు ఏర్పాటు చేసా_మని ఆయా డిపో మేనేజర్లు తెలిపారు. గోవాడ పంచాయతీ భక్తుల కోసం ఆలయ సమీపంలో మంచినీటి పంపులు, మహిళలకు మెబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ ఇఓ అశోక్‌కుమార్ మాట్లాడుతూ భక్తుల కోసం చలువపందిళ్ల ఏర్పాటు చేస్తున్నామని, ఆలయం తరపున, దాతల సహాయంతో భక్తులకు మంచినీటి ప్యాకెట్లు ఏర్పాటు చేస్తున్నామని, భక్తుల రద్దీని క్రమబద్దీకరించేందుకు ఇనుప బారికేడ్‌లతో క్యూలైన్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, తహశీల్ధార్ కె.నెహ్రుబాబు, ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ, స్పెషల్ ఆఫీసర్ అనుప, సర్పంచ్ మండవ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాసన్, చుండూరు సిఐ సిహెచ్‌ఎల్ఎన్. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రరాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుతాం



**అమృతలూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిదేందుకు కృషి చేస్తామని పలువురు అధికారులు తెలిపారు. ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల స్థాయి అధికారులు గోవాడ శ్రీ బాలకోటేశ్వర స్వామి ఆలయ సమీపంలో రోడ్డు ఊడ్చి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, తహశీల్ధార్ కె.నెహ్రుబాబు, ఎంపిడిఓ బి.మారుతీశేషమాంబ, ఇన్‌చార్జ్ డిఎల్‌పిఓ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కోమలి, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**అమరావతి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మోతడక వద్ద 33 కె.వి.లైన్ నూతన నిర్మాణం దృష్ట్యా ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనర్ పి.రవికిరణ్ తెలియజేశారు. మండలంలోని ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## ఉల్లం శేషగిరిరావుకు సత్కారం



**సత్తెనపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయవాది ఉల్లం శేషగిరిరావుకు శనివారం చిరు సత్కారం జరిగింది. న్యాయవాద కార్యాలయంలో మానవహక్కుల న్యాయవాది బత్తిన శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో ఇటీవల శేషగిరిరావు దక్షిణమధ్య రైల్వే న్యాయ సలహాదారునిగా నియమించబడిన సందర్భంగా ఈ సత్కారం జరిగింది. ఈ సందర్భంగా బత్తిన శ్రీనివాసబాబు మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించే శేషగిరిరావును సత్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన ముమ్ముందు మరెన్నో ఉన్నత పదవులను అలంకరించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్వెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి



**అమరావతి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మాజీ మండల పరిషత్ అధ్యక్షులు బాణావత్ రామకోటేశ్వరరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా అచ్చంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోయ శ్రీనివాసరావు, పంచాయితీ ఈవో పంతులు నాయక్, అచ్చంపేట పంచాయితీరాజ్ ఏఈ ధరణికోట శివయ్యలు పాల్గొని మాట్లాడారు. మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అటవీ ప్రాంతాలలో తండాలుగా ఏర్పడి అనాగరిక సమాజంలో నివసిస్తున్న లంబాడీలను నాగరికత వైపు సేవాలాల్ మహారాజ్ మళ్లించారన్నారు. శాఖాహారులుగా ఉండాలని, అసత్య ఆడరాదని ఆయన బోధన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రామావత్ ముని బాలనాయక్, రామకోటినాయక్, బద్దు నాయక్, చిన్నిబాయ్, మూడవత్ కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు అడ్డంకిగా ఉన్న ప్రాంతాన్ని పరిశీలించిన ఆర్యవైశ్యులు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** పట్టణంలోని ఐదు లాంతర్ల సెంటర్‌లో ఉన్న వేణుగోపాలస్వామి దేవస్థానంకు ఆనుకొని ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. అలాగే ఈ ప్రాంతంలో ఏదో ఒక ప్రమాదం తరచూ జరుగుతుండటంతో శనివారం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు అన్నం బాల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు మాట్లాడుతూ గతంలో రోడ్డు విస్తరణలో భాగంగా కొంతభాగం షాపింగ్ కాంప్లెక్స్‌లో గదుల్లో కొంత భాగం పగులకొట్టి తర్వాత గౌరవ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అప్పటి నుంచి అంతే ఆగడంతో పాటు విస్తరణ తర్వాత రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు వలన అక్కడ వాహనాలు వెళ్ళడానికి చాలా ఇబ్బంది పడుతూ పలువురు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు, దేవాదాయశాఖ అధికారులు స్పందించి ప్రమాదాలకు నిలయంగా ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి తగు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.



16-2Pg5exH.qxd:16-2Pg5exH.qxd 01/01/01 8:17 AM Page 1



# ఇండియా కూటమి కొనసాగాల్సిందే!

## ఇండియా టుడే సీ ఓటర్ సర్వే..



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు అధికారం చేపట్టి 11 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న ఎన్డీయే ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు దేశంలోని పార్టీలన్నీ ఒక్కతాటిపైకి వచ్చాయి. తమిళనాడు నుంచి ఢిల్లీవరకూ వివిధ రాజకీయ పార్టీలు ఇండియన్‌నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్(ఇండియా) పేరుతో అన్ని పార్టీలు జట్టుకట్టాయి. ఈ పార్టీలన్ని కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా ఏమాత్రం విజయం సాధించలేకపోయాయి. అయితే చెప్పుకోదగిన సీటుమాత్రం సాధించాయి. ఆశించిన ఫలితాలు రాకపోవడంతో కూటమిలోని పార్టీలు వేరువేరు దార్లలో ఉన్నాయి. ఇండియా కూటమి ఉంటుందా బీటలు వారుతుందా అన్న చర్చలు ఇపుడు సాగుతున్నాయి. ఇండియా కూటమిపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకనేందుకు సి ఓటర్ ఇండియా టుడే సంయుక్తంగా మూడ్ ఆఫ్‌ది నేషన్ సర్వే నిర్వహించాయి. జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9 మధ్య 1,25,123 మంది ఓటర్లను ఈ సర్వేలో ప్రశ్నించారు. పాల్గొన్న వారిలో 65శాతం మంది ప్రతిపక్షాలన్నీ కలిసి ఇండియా కూటమిలోనే కొనసాగాలని సూచించారు. 26శాతం మంది ఆ అలయన్స్ అనవసరం అన్నారు. ఇక ఈ కూటమికి రాహుల్ గాంధీ నాయకత్వం వహించాలని అత్యధికంగా 24శాతం మంది చెప్పారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నేతగా ఉండాలని 14 శాతం మాత్రమే స్పందించారు. ఆ తర్వాత స్థానాల్లో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తొమ్మిదిశాతం, సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ ఆరు శాతం మంది కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే తాజా సర్వేలో ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఎన్డీయేకు 343 సీట్లు వస్తాయని ఇండియా కూటమికి 188 సీట్లు వస్తాయన్నారు. అయితే కూటమికి గత ఎన్నికల్లో 232 సీట్లు వచ్చాయి. సర్వేలో కొందరయితే ప్రజాస్వామ్య పరిరక్షణ పూర్తిస్థాయిలో జరగాలంటే విపక్షాలు బలంగా ఉండాలని అందుకే ఇండియా కూటమికి బీటలు వారకుండా ప్రతిపక్షాలు జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు సీనియర్లు నడుం బిగించాలని పలువురు ఈ సర్వేలో అభిప్రాయాలు వెల్లడించారు.

# అసోం-1 మేఘాలయ-2

## మద్యం సేవించే మహిళల్లో రికార్డు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** మద్యం సేవించడం అనేది ఒకప్పుడు పురుషుల్లోనే ఎక్కువగా ఉండేది. ఇపుడు మద్యం తాగే మహిళల సంఖ్యకూడా పెరుగుతోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే అస్సాంలో మద్యంసేవించే మహిళల సంఖ్య ఎక్కువగా ఉంది. దేశంలో మద్యపాన వినియోగంపై కేంద్ర ఆరోగ్య కుటుంబసంక్షేమ మంత్రిత్వశాఖ ఇటీవల నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడయింది. ఈ సర్వే పూర్తి వివరాలను ఇపుడు తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఎంతోఉంది. మహిళలు ఎక్కువగా మద్యంసేవించే రాష్ట్రాల్లో ఈశాన్యరాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఇకమద్యం సేవించే మహిళల విషయానికి వస్తే అస్సాంలో మద్యం సేవించే మహిళల సంఖ్య అత్యధికంగా ఉందని తేలింది. దేశవ్యాప్తంగా చూసుకుంటే దేశంలో 15-49 సంవత్సరాల వయసుగల మహిళల్లో సగటు మద్యపానం 1.2శాతం ఉండగా అస్సాంలో ఈ సగటు 16.5శాతానికి దగ్గరగా ఉంది. అస్సాం తర్వాత స్థానంలో మేఘాలయలో మద్యంసేవించే మహిళలసంఖ్య ఎక్కువగా ఉందని తేలింది. అక్కడ 8.7శాతం మంది మహిళలు మద్యం తాగుతున్నారు. ఇక ఈజాబితాలో అరుణాచల్‌ప్రదేశ్ మూడోస్థానంలో ఉంది. పాశ్చాత్య సంస్కృతి ఎక్కువ ఉన్న ప్రాంతాలు రాష్ట్రాల్లో సహజంగా మహిళా మద్యం ప్రియులు ఎక్కువ ఉంటారు. ఎక్కడో కార్పొరేట్ నగరాల స్థాయి సంస్కృతి ఇపుడు పట్టణాలు, పల్లెలకు సైతం వ్యాపిస్తోంది. అందులోనూ ఈశాన్యరాష్ట్రాల్లో ఈ సంస్కృతి మరింత విచ్చలవిడిగా ఉంది. మద్యం పానం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించకపోవడం వల్లనే ఇలా మద్యంప్రియులు పెరుగుతున్నట్లు కేంద్ర కుటుంబ ఆరోగ్యశాఖ నిర్వహించిన సర్వేలో వెల్లడి అయింది.

# మీర్జాపూర్ హైవేపై ప్రమాదం: పది మంది మృతి, 19 మందికి తీవ్రగాయాలు



**లక్నో, ఫిబ్రవరి 15:** రాష్ట్రంలోని ప్రయాగరాజ్ మీర్జాపూర్ హైవేపై శనివారంఉదయం ఘోరరోడ్డుప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మందికిపైగా దుర్మరణం పాలయ్యారు. మరో 19 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్‌లో పుణ్య స్నానాలు చేసేందుకు వెలుతున్న భక్తులు ఆప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగరాజ్ మీర్జాపూర్ హైవేపై ఉన్న మీజా ఏరియా వద్ద బొలెరో వాహనం బస్సును ఢీకొట్టింది. ఛత్తీస్‌ఘడ్‌లోని కోర్బాజిల్లానుంచిభక్తులు సంగం స్నానాలకోసం ప్రయాగరాజ్ వెళుతున్నారు. మధ్యప్రదేశ్‌లోనిరాజ్‌ఘర్‌జిల్లానుంచి వస్తున్న బస్సును బొలెరో వాహనం ఢీకొట్టింది. ప్రమాదం పట్ల యుపిసిఎం యోగి ఆదిత్యనాథ్ ఆరాతీసారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఈవారం ప్రారంభంలోనే హైదరాబాద్‌నుంచి వెళ్లిన ఏడుగురు భక్తులు కూడా రోడ్డుప్రమాదంలో మృతిచెందిన సంగతి తెలిసిందే. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లాలో ఒకట్రక్కును ఢీకొన్న ఘటనలో హైదరాబాదీభక్తులుప్రాణాలు కోల్పోయారు. కుంభమేళాలో జనవరి 29వ తేదీన జరిగిన తొక్కిసలాటలో 30మంది మృతిచెందగా 25 మందిని గుర్తించామని పోలీస్ అధికారి వైభవ్‌కృష్ణ తెలిపారు.ఆ తొక్కిస లాటలో 60 మంది గాయపడ్డారు.

# మేయర్ ఎన్నికలకు ముందు ఆప్‌కు షాక్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవం చవిచూసిన ఆమ్ ఆద్మీపార్టీకిమరో షాక్ తగిలింది. ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలకు ముందు ఆప్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు బిజెపిలో చేరారు. ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్రసచ్‌దేవ సమక్షంలో వారు పార్టీలో చేరారు. ఏప్రిల్‌లో మున్సిపల్ కార్పొరేషన్ ఢిల్లీలో మేయర్‌ఎన్నికలు జరగాల్సి ఉంది. అంతకుముందే ఈపరిణామం ఆప్‌కు గట్టిషాక్ అని చెప్పాలి. ఆప్ కౌన్సిలర్లు అనిత బసోయా, నిఖిల్ చాప్రాన, ధర్మవీర్‌లు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం సచ్‌దేవ మీడియాతోమాట్లాడుతూ ఢిల్లీలో త్వరలో కేంద్రం అసెంబ్లీమున్సిపల్ స్థాయిల్లో ట్రిపుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడనున్నదని మోడీ వికసిత్‌భారత్ లక్ష్యసాధనలో భాగంగా ఢిల్లీ అభివృద్ధికి ఇదే సరైన తరుణమని అన్నారు. ఢిల్లీని క్లీన్ అండ్ బ్యూటిఫుల్ సిటీగా మార్చేందుకు ఆప్ కౌన్సిలర్లు బిజెపిలో చేరారని చెప్పారు. షెడ్యూలుప్రకారం ఢిల్లీ మున్సిపల కార్పొరేషన్‌లో మేయర్ ఎన్నికలు రానున్న ఏప్రిల్‌లోజరగాలి. 2024 నవంబరులో మేయర్ ఎన్నికలు జరగ్గా మూడు ఓట్ల ఆధిక్యంతో ఆప్ గెలిచింది. ఎంసిడి మేయర్, డిప్యూటిమేయర్ ఎన్నికల్లో కౌన్సిలర్లతోపాటు ఏడుగురు లోక్‌సభ సభ్యులు,ముగ్గురు రాజ్యసభ సభ్యులు 14 మంది నామినేటెడ్ ఎమ్మెల్యేలకు ఓటింగ్ హక్కు ఉంటుంది. తాజాగా ముగ్గురు ఆప్ కౌన్సిలర్లు బిజెపిలో చేరడంతో ఆప్ సంఖ్యాబలాన్ని బిజెపి అధిగమించినట్లయింది. 2022లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఆప్ 134 వార్డులు, బిజెపికి 104 వార్డులు, కాంగ్రెస్‌కు తొమ్మిది వార్డులు, ఇండిపెండెంట్లకు 3 వార్డులు దక్కాయి. అయితేమేయర్ ఎన్నికల్లో లోక్‌సభ సభ్యులు నామినేటెడ్ ఎమ్మెల్యేల్లో కొందరు, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు ముగ్గురు కాంగ్రెస్ కౌన్సిలర్లు బిజెపి అభ్యర్థికి అనుకూలంగా ఓటేసారు. దాంతో బిజెపి బలం 134 అయింది కానీ రాజ్యసభ సభ్యులు ముగ్గురు ఆప్‌కు ఓటేయడంతోమూడు ఓట్ల తేడాతో ఆప్ ఢిల్లీ మేయర్ పీఠం దక్కించుకుంది. ఈనెల 13న ఎంసిడి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.17వేలకోట్లతో బడ్జెట్‌ను కార్పొరేషన్ ఆమోదించింది. పారిశుద్యానికి అత్యధికంగా 4907.11 కోట్లు కేటాయించడంపై సర్వత్రా ప్రశంసలు వస్తున్నాయి.




# మహాకుంభమేళాను పొడిగించండి

## సమాజ్‌వాది అధినేత అఖిలేష్ యాదవ్

**లక్నో, ఫిబ్రవరి 15:** ప్రపంచంలోనే అత్యంత భారీ ఆధ్యాత్మిక సమ్మేళనం మరో 11 రోజుల్లో ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాను ఇప్పటిదాకా 50కోట్ల మంది హాజరైనట్లు యుపి ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు ఇంకా కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వస్తున్నారు.ఈ క్రమంలో కుంభమేళాను పొడిగించాలని సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో కుంభమేళా రద్దీ దృష్ట్యా 75రోజులపాటు నిర్వహించారని, ఇప్పుడు తక్కువ రోజులు నిర్వహిస్తున్నారని ఇంకా ఎంతో మంది ప్రయాగ్‌రాజ్‌వైపు వస్తు న్నారు. ఈ క్రమంలో వాళ్లను నిరాశపర్చడం సరికాదు. కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా అని అన్నారాయన. కుంభమేళా కోసం క్యూ కడుతున్న భక్తుల సంఖ్య తగ్గడంలేదని, రైళ్లు, బస్సులు నిండిపోతున్నాయన్నారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా గ్రహాల స్థితి గతులు, శాస్త్రాలను అనుసరించి 45రోజుల పాటు కొనసాగుతాయి. ఈయేడాది కుం భమేళా ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగియనుంది.

# అమెరికా విమానాలపై పంజాబ్ సిఎం అభ్యంతరం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** అక్రమ వలసదారుల తరలింపు నేపథ్యంలో అమెరికా నుంచి వస్తున్న విమా నాలు అమృత్‌సర్ విమానాశ్రయంలో దిగుతుండడంపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పంజాబ్‌ను అప్రతిష్టపాలు చేయడానికే కేంద్రం ఈ పని చేస్తోందని ఆయన చేసిన ఆరోపణలను బిజెపి ఖండించింది. యుఎస్ నుంచి వచ్చే విమానాలకు అమృతసర్ దగ్గర కాబట్టే ఆ విమానాశ్రయాన్ని ఎంచుకున్నారని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి ఆర్పీసింగ్ పేర్కొన్నారు. ఇటువంటి సున్నితమైన విషయాలను రాజకీయ లబ్ది గురించి వినియోగించుకోవడం సరైన చర్య కాదని అన్నారు. భగవంత్‌మాన్ ఈ అంశాన్ని రాజకీయం చేస్తున్నారని, ముఖ్యమంత్రి తన స్థాయికి తగ్గట్లుగా నడచుకోవాలని మండి పడ్డారు. ఈ విషయంపై అవగాహ లేని పం జాబ్ సిఎం కుట్ర సిద్ధాంతాలను ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు దేశ భద్రత గురించి ఎప్పుడూ పట్టించుకోరని రాజకీయాలు చేయడానికి ఎక్కడ అవకాశం దొరుకుతుందా అని ఎదురుచూస్తుంటారని బిజెపి ఎంపి ప్రవీణ్ ఖండేల్వాల్ విమర్శించారు. అక్రమ వలసదారులను తిరిగి పంపించే కార్యక్రమంలో భాగంగా అమెరికా మరో రెండు విమానాల్లో భారతీయులను భారత్‌కు పంపనుంది. తొలి విమానం 119 మందితో శనివారం అమృత్‌సర్‌లో దిగనుంది. రెండో విమానం అదివారం ల్యాండయ్యే అవకాశం ఉంది. తొలి విమానంలో రానున్న 119 మంది భారత వలసదారుల్లో 67 మంది పంజాబ్‌కు చెందిన వారు. మిగతా వారు హర్యానా (33), గుజరాత్ (8), ఉత్తరప్రదేశ్ (3), గోవా (2), మహారాష్ట్ర (2), రాజస్థాన్ (2), హిమాచల్ ప్రదేశ్ (1), జమ్మూకశ్మీర్‌కు చెందినవారు ఒకరు ఉన్నారు.

# క్యాబ్‌డ్రైవర్‌తో ఘర్షణ..ఆపై లాడ్జిలో మాజీ ఎమ్మెల్యే మృతి



**బెంగళూరు, ఫిబ్రవరి 15:** మాజీ ఎమ్మెల్యే కారు ఒక క్యాబ్‌ను వెనకనుంచి స్వల్పంగా ఢీకొట్టింది. ఈ క్రమంలో క్యాబ్‌డ్రైవర్ ఆయనకు మధ్య ఘర్షణ జరిగింది. ఒకరిపై ఒకరు చెంపలపై కొట్టుకున్నారు. ఈ ఘర్షణ తర్వాత అక్కడి లాడ్జిలోకి వెళ్లిన ఆ మాజీ ఎమ్మెల్యే కుప్పకూలి మరణించారు. సిసిటివిల్లో రికార్డయిన ఈ విడియోక్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది కర్ణాటకలోని బెళగావిలో ఈసంఘటన జరిగింది. శనివారం మధ్యాహ్నం మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీకి చెందిన గోవా మాజీ ఎమ్మెల్యే లావూ మామ్లేదార్ కారులో వెళుతున్నారు. ఒక లాడ్జి సమీపంలో క్యాబ్‌ను ఆయన కారు ఢీకొట్టింది. ఈనేపథ్యంలో మాజీ ఎమ్మెల్యేకు క్యాబ్‌డ్రైవర్‌ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఇది ముదిరి ఘర్షణకు దారితీసింది. దీనితో క్యాబ్‌డ్రైవర్ చెంపపై మామ్లేదార్‌కొట్టారు. ఈ క్రమంలో ఆడ్రైవర్ మరింత రెచ్చిపోయాడు. మాజీ ఎమ్మెల్యే చెంపపై పలుమార్లు కొట్టాడు. ఇంతలో అక్కడున్న జనం జోక్యంచేసుకుని ఇద్దరిని విడిపిం చారు. ఘర్షణ తర్వాత మాజీ ఎమ్మెల్యే అక్కడే ఉన్న లాడ్జిలోకి వెళ్లారు. మెట్లు ఎక్కి లోపలకు వెళ్లిన వెంటనే కుప్పకూలి పడిపోయారు. ఆయనను హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు క్యాబ్ డ్రైవర్‌ను అరెస్టుచేసారు. కాగా ఆ లాడ్జిలోని సిసిటివిలో రికార్డయిన విడియోక్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది.

## దేవాలయ ఉత్సవాల్లో పటాశ్‌ల శబ్దానికి బెదిరిపోయిన ఏనుగులు

# కిందపడి ముగ్గురు భక్తులు మృతి

**కోజికోడ్, ఫిబ్రవరి 15:** కేరళలోని కోజికోడ్ జిల్లాలోని కోయిలాండి సమీపంలోని కురునంగడ్‌లోని మేనక్కులంగర భగవతి ఆలయంలో ఉత్సవ సందర్భంగా ఎక్కడి నుంచో తెచ్చిన రెండు ఏనుగులు బాణాసంచా శబ్దాలు విని అటు ఇటు పరుగెత్త సాగాయి. దానికి తోడు ఆ రెండు ఏనుగులు ఒకదానితో నొకటి తలపడ్డాయి. ఆ క్రమంలో పరిసరాల్లో ఉన్న భక్తులపైకి లంఘించుకున్నాయి. వారిలో ఆ ఏనుగుల దాడికి కొందరు పరుగెత్తగలిగినా మరికొందరు కిందపడి నలిగిపోయారు. చెలరేగిపోయి తొక్కిన ఘటనలో ముగ్గురు అక్కడిక్కడ మృతి చెందగా 24 మంది గాయపడ్డారు. భక్తుల మధ్య కూడా తోపులాట జరిగింది. చాలామంది కిందపడి లేవలేకపోయారు. ఏనుగులు తొక్కిసలాట, భక్తుల తోపులాటల్లో చిక్కుకున్న భక్తులు మృతి చెందిన సంఘటన ఇదే మొదటిది కాదు. వారం పది రోజుల నాడు కేరళలోని త్రిస్సూర్ జిల్లాలోని పైంగన్నికల్ దేవాలయ ఉత్సవాల కోసం తీసుకొచ్చిన ఏనుగొకటి స్నానం చేయిస్తుండగా మదమెక్కి గలాభా సృష్టించింది. ఈ దాడిలో 38 ఏళ్ల యువకుడొకడు ఆనంద్ ఎనుగు తొక్కగా చనిపోయాడు. మావటికి తీవ్రగాయాలయ్యాయి. జనం చూసి బెదిరినపుడు జంతువులు ఇలాగే పరుగులు తీస్తాయి. అందరూ భక్తులు చనిపోవడం తెలిసిందే!

దేవాలయ ఉత్సవాలకు ఏనుగులను తీసుకురావడం ఊరేగింపులు నిర్వహించడం ఆనవాయితీ, ఇలాంటి వాటిపై కేరళ హైకోర్టు నిషేధించినా సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. డిసెంబరు 2024 తిరువంబాడి, పారమెక్కవు దేవస్థానాలు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా స్టే దొరికింది. ఈ అంశం కోర్టు స్టే ఉన్నందున ఏనుగులు తీసుకు వచ్చి ప్రదర్శనలు నిర్వహించడంలో ప్రభుత్వాలకు వాటిని ఆపే అవకాశం లేకపోయింది.



# అదానీ అవినీతిని దాచిపెడుతున్న ప్రధాని మోడీ

## ఆరోపణలు చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** ప్రముఖ వ్యాపారవేత్త గౌతం అదానీ చేసిన అవినీతిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దాచా పెడుతున్నారని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ విషయం గురించి దేశంలో ఎవరైనా ప్రశ్నిస్తే మౌనం దాల్చే ప్రధానమంత్రి అదే ప్రశ్నను విదేశాల్లో ఎవరైనా అడిగితే అది వ్యక్తిగత విషయమని బదులిస్తారు అని రాహుల్ పేర్కొన్నారు. అదానీ అవినీతిని మోడీ అమెరికాలోనూ దాచిపెట్టారు అని ఆరోపించారు. అమెరికాలో జరిగిన ఒక ఉమ్మడి పత్రికా విలేకరుల సమావేశంలో అదానీ గురించి అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ భారత్ ఒక ప్రజాస్వామ్య దేశం. వసుధైక కుటుంబకం అనేది మా సంస్కృతి. ప్రపంచం యావత్తు ఒకే కుటుంబమన్నది మా భావన. ప్రతి భారతీయుడు నా వాడేనని నేను నమ్ముతాను అని మోడీ సమాధానమిచ్చారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగిన చర్చల్లో అదానీ విషయం చర్చకు రాలేదని ఆయన మరో ప్రశ్నకు బదులిచ్చారు.

# ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనేది సబబుకాదు

## స్పష్టం చేసిన కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. ప్రజాస్వామ్య భారత్‌లో ఉన్న తామంతా అద్భుతంగా జీవిస్తున్నామని ఓటింగ్‌లో పాల్గొంటున్నామని పేర్కొన్నారు. ఇందుకు గుర్తుగా ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తన వేలికి ఉన్న సిరా చుక్కనుచూపించారు. ప్రజాస్వామ్య దిశపై ఆశావాదంతో జీవిస్తున్నామన్నారు. భారత ఎన్నికల ప్రక్రియపై తనకు విశ్వాసం ఉందని అన్నారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు విడు దలైన తర్వాత ఎలాంటి వివాదాలు ఉండవని వివరించారు. మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జైశంకర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యం కష్టాల్లో కూరుకుపోయిందా అని అడిగిన ప్రశ్నపై ప్రసంగించారు. ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని ఓ సెనెటర్ అన్న మాటలకు జైశంకర్ బదులిస్తూ ప్రజాస్వామ్య భారత్ దాదాపు 800 మిలియన్ల మందికి పోషకాహార సహాయాన్ని అందిస్తోందని అన్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్థంగా పనిచేస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతాయనే విషయాన్ని తానుఅంగీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిని అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా పరిగణనలోకి తీసుకోవద్దని సూచించారు. భారత్ బలమైన ప్రజాస్వామ్య దేశమని జైశంకర్ అన్నారు. దేశంలో రాజకీయ నిరాశావాదం ప్రబలంగా ఉందన్న వాదనలను ఆయన ఖండించారు. దేశంలో జరుగుతున్న ఎన్నికలపై విదేశీ జోక్యం గురించి పేర్కొన్నారు. ఫిబ్రవరి 14 నుంచి 16 వరకు జర్మనీలోని మ్యూనిచ్‌లో 61వ మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ జరుగుతోంది.

## ఓ వైపు బర్డ్‌ఫ్లూ కేసులు పైపైకి..

# అయినా 'డిసీజ్ డిటెక్టివ్స్'పై ట్రంప్ సర్కారు వేటు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 15:** ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులు, ప్రభుత్వ శాఖల్లో వృథా ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తోన్న డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం ఉద్యోగాల్లో భారీగా కోతలు పెడుతోంది. తాజాగా డిసీజ్ డిటెక్టివ్స్‌పై వేటు వేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అంటువ్యాధుల (మహమ్మారి) నియంత్రణ, నిర్మూలన కార్యక్రమాల కోసం పనిచేసే వారినే 'డిసీజ్ డిటెక్టివ్స్'గా పిలుస్తారు. బర్డ్ ఫ్లూ కేసులు పెరుగుతోన్న తరుణంలో వారిని తొలగించడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రొబేషన్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరినీ సాగనంపాలని డొనాల్డ్ ట్రంప్ సర్కారు గురువారం ఆదేశించిన విషయం విదితమే. దీంతో యేడాది కాలంగా ప్రొబేషన్‌లో ఉండి ఇంకా పర్మనెంటు కాని లక్షల మంది ఉద్యోగులపై వేటు పడనుంది. నిరుడు మార్చి నాటికి యేడాది కన్నా తక్కువ కాలం ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న ప్రొబేషనరీ ఉద్యోగుల సంఖ్య 2,20,000. విద్యా శాఖలో, వినియోగదారుల ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణ సంస్థలో ప్రొబేషనరీ ఉద్యోగులకు ఉద్వాసన ఈ వారమే మొదలైంది. వృద్ధులకు కేన్సర్ చికిత్స, మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని మామూలు పరిస్థితికి తీసుకురావడం వంటి కార్యక్రమాల్లో నిమగ్నమైన పరిశోధక సిబ్బందినీ తీసేస్తున్నారు. ట్రంప్ రెండోవిడత పాలనలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కీలకంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు ట్రంప్ మరిన్ని అధికారాలు కట్టబెట్టారు. ఆయన నిర్వహిస్తోన్న డోజ్ విభాగానికి ప్రత్యేక అధికారాలిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడు తాజాగా సంతకం చేశారు. ఇకపై ఫెడరల్ ఏజెన్సీలు డోజ్ సహకారం, సంప్రదింపుల తర్వాతే ఉద్యోగుల ఉద్వాసన, నియామకాలపై నిర్ణయం తీసుకోవాలని తాజా ఉత్తర్వుల్లో ట్రంప్ ఆదేశించారు. ప్రతి ఏజెన్సీ ఉద్యోగుల తగ్గింపునకు ప్రణాళికలు చేపట్టాలని, అవసరమైన మేరకు మాత్రమే నియామకాలు చేపట్టాలని అందులో పేర్కొన్నారు.

# భూమిపైకి తిరిగొచ్చాక సునీతా విలియమ్స్‌కు గ్రావిటీ ఇబ్బందులు

## పెన్సిల్ లేపినా వర్కౌట్ చేసినట్టే..



**వాషింగ్టన్, ఫిబ్రవరి 15:** అనుకోని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో ఉండిపోవాల్సి వచ్చిన ఇద్దరు నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ తిరుగుప్రయాణం దాదాపు ఖరారైంది. ఎనిమిది నెలల ఎదురు చూపుల తర్వాత మార్చి 19న వారు భూమి మీదకు బయల్దేరనున్నారు. జీరో గ్రావిటీ నుంచి గురుత్వాకర్షణ కలిగిన వాతావరణంలోకి రానున్న వారికి సమస్యలు తప్పవట. పెన్సిల్ లేపినా వర్కౌట్ చేసినట్టే ఉంటుందట. ఈ విషయాన్ని విల్మోర్ మీడియాకు వెల్లడించారు.

'గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోయే క్రమంలో అసౌకర్యంగా ఉంటుంది. శరీరమంతా భారమైన భావన కలుగుతుంది. పెన్సిల్ ఎత్తినా వర్కౌట్‌తో సమానమవుతుంది' అని విల్మోర్ వెల్లడించారు. స్పేస్‌లో తేలియాడుతూ ఉండే వ్యోమగాములు.. భూమి మీదకు వచ్చిన 24 గంటల్లో ఆ ప్రత్యేక అనుభూతికి దూరమవుతూ ఉంటారు.

ఇదేగాకుండా అంతరిక్షంలో ఎక్కువ కాలం ఉండటం కూడా వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతుంది. ఒక వ్యోమగామి అంతరిక్షంలోకి ప్రవేశించిన వెంటనే శరీరం స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవుతుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్ర రక్తకణాలను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించుకుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపించొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది. ఎముకల సాంద్రత తగ్గిపోతుంది. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా గత జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. అయితే వారంలోగా వ్యోమగాములు భూమిపైకి తిరిగి రావాల్సి ఉంది. కానీ, ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ యాత్రలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వాహక నౌక థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ సమస్యగా పరిణమించింది. దీంతో అందులో ప్రయాణించ డం సురక్షితం కాదని నాసా తేల్చింది. దాంతో ఎనిమిది నెలలుగా వారు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో వారు తిరిగి భూమి మీదకు బయల్దేరనున్నారు.

# శీష్‌మహల్‌పై విచారణకు ఆదేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** ఢిల్లీలో ముఖ్యమంత్రి అధికారిక నివాసమైన శీష్‌మహల్ వ్యవహారం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్నపుడు శీష్‌మహల్ పునరుద్ధరణలో భారీగా అవకతవకలు జరిగాయన్న ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో కేంద్రం తాజాగా కీలకనిర్ణయం తీసుకుంది. బంగ్లాపై వస్తున్న ఆరోపణలపై విచారణకు ఆదేశించింది. కేంద్ర ప్రజాపనుల విభాగం నివేదిక సమర్పించిన తర్వాత ఈనెల 13న మగ్ర విచారణకు ఆదేశించింది. 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డులో 40 వేల చదరపు గజాల విస్తీర్ణంలో ఉనన ఈ బంగ్లా ఆధునీకరణకోసం నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కేంద్రం ఆదేశించింది. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ సీఎంగా పనిచేసిన సమయంలో సివిల్‌లైన్స్‌లో ఆయన అధికారిక నివాసం ఏర్పరుచుకున్నారు. అయితే ఆనివాసాన్ని బిజెపి శీష్‌మహల్‌గా వర్ణించింది. అంటే అద్దాలమేడ కట్టుకున్నారని ఎద్దేవాచేసింది. సుమారు 80 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టారు.

# రీసర్వే రద్దు చేసి పాత వెబ్‌ల్యాండ్‌ను పునరుద్ధరించాలి

**విజయవాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఐవిఆర్‌ఎస్ , సర్వే పేరిట రీసర్వే లను రద్దు చేసి 2019కు ముందున్న వెబ్‌ల్యాండ్ పద్ధతిని పునరుద్ధరించాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్రాధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు డిమాండ్ చేశారు. గ్రామ సభలు, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులను పిజిఆర్‌ఎస్‌లో ఆన్‌లైన్ చేసి వెంటనే పరిష్కరించాలని చెప్పిన అధికారులు పరిష్కారం చేసిన వాటిపై ఐవిఆర్‌ఎస్ సర్వే ద్వారా ఫిర్యాదుదారుడుకు ఫోన్ చేసి మీ ఫిర్యాదు పరిష్కారమయిందా, మీ వద్ద డబ్బులు తీసుకున్నారా అని విఆర్‌ఓల మనోభావాలు దెబ్బతినేలా ప్రశ్నిస్తున్నారని , ఫిర్యాదుదారుడు తెలిసీ తెలియక ఆప్షన్ ప్రెస్ చేస్తే దాని ఆధారంగా విఆర్‌ఓలను సస్పెండ్ చేస్తామని అధికారులు బెదిరించడం పై భూపతిరాజు, అప్పలనాయుడులు మండిపడ్డారు. ఈ రీసర్వేపై ప్రభుత్వం పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఐవిఆర్‌ఎస్ సర్వే పేరిట ఉద్యోగులపై చర్యలు తీసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు.

## రాష్ట్రంలో వచ్చే ఎన్నికల నాటికి అధికారంలోకి వస్తాం

### - బిఎస్పీరాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తున్న అధ్యక్షుడు గౌతమ్

**విజయవాడ.ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బహుజన సమాజ్ పార్టీ శ్రేణులతోపాటు కార్యకర్తలున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ అన్నారు. బిఎస్పీకి రాష్ట్రంలో బలీయమైన ఓటింగ్ ఉందనే విషయాన్ని నిరూపించే దిశలో తమ పార్టీ నిర్మాణాన్ని చేపడతామన్నారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం ప్రెస్ క్లబ్ లో జరిగింది. జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి చేత రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన బందెల గౌతమ్ కుమార్ . రాష్ట్ర కో ఆర్డినేటర్ గా నియమితులైన బి. పరం జ్యోతి రాష్ట్ర నాయకులు శాలువాలు కప్పి అభినందనలు తెలియచేశారు. అనంతరం బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ....తన మీద నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షుడుగా నియమించిన బి. ఎస్. పి జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి అందుకు సహకరించిన జాతీయ కో ఆర్డినేటర్ ఆకాష్ ఆనంద్ రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర ఇంచార్జి రాంజీ గౌతమ్ కి ధన్యవాదములు తెలిపారు. బహుజన మహా పురుషులు ఫూలే, అంబేద్కర్, కాన్షీరాం ఆశయాల సాధన కోసం పనిచేస్తూ... రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో అధికారం చేపట్టడమే ఆశయం గా పార్టీ శ్రేణులను సమాయాత్తం చేస్తానన్నారు.‘ పార్టీ కార్యకర్తలకు ఒక రక్షణ కవచంగా నిలబడుతానని, పార్టీలో పెద్దల సహకారంతో ఆంధ్రప్రదేశ్ లో అధికారం సాధిస్తామన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌతమ్ కుమార్ తెలిపారు. సెంట్రల్ కో ఆర్డినేటర్ బాలయ్య, రాష్ట్ర కో ఆర్డినేటర్ లు జె పూర్ణ చంద్రరావు,మరో కో ఆర్డినేటర్ పరంజ్యోతి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని, నూతన అధ్యక్షులు గౌతమ్ కుమార్ సారథ్యంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తమవంతు కృషి, సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు లకే రాజారావు,వందన్ కుమార్ బచ్చలకూర పుష్పరాజు, మల్లికల్,చిత్ర సేను, గురప్ప,తిరుపతి రావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వు!

### ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు - ఆపన్నులకు ఉచిత వసతితో కూడిన బ్లడ్ రీసెర్చ్ సెంటర్ - యుఫోరియా మ్యూజికల్ నైట్ లో మంత్రి నారా లోకేష్



చంద్రబాబు,పవన్ కళ్యాణ్‌లకు స్వాగతం చెబుతున్న నారా భువనేశ్వరి

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వు, ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే భరోసా, ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే నమ్మకం. విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్టీఆర్ గారి స్ఫూర్తి, చంద్రబాబు ఆలోచన, భువనేశ్వరి ఆచరణే ఎన్టీఆర్ ట్రస్ట్ అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 28వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా బాధితుల కోసం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్ లో మంత్రి నారా లోకేష్ ఎన్టీఆర్ ట్రస్ట్ గురించి వివరించారు. తలసేమియా బాధితులకు సహాయం చెయ్యడానికి ముందుకు వచ్చిన అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మీరు ఇచ్చిన ప్రతి రూపాయి ఒక ప్రాణాన్ని కాపాడుతుంది. 1997 లో ఒక్క అడుగుతో ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రయాణం ప్రారంభమైంది. 28 ఏళ్ల ప్రస్థానంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించింది ఎన్టీఆర్ ట్రస్ట్. విద్య, వైద్యం, స్వయం ఉపాధి, సురక్షిత త్రాగునీరు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తెలుగు ప్రజల మనస్సు గెలుచుకుంది ఎన్టీఆర్ ట్రస్ట్. ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రజల్ని అందరి కంటే ముందు పలకరించేది, సాయం అందించేది ఎన్టీఆర్ ట్రస్ట్. స్త్రీ శక్తి తో మహిళలు సొంత కాళ్ళ పై నిలబడే శక్తిని ఇచ్చింది ఎన్టీఆర్ ట్రస్ట్. ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలకు అండగా...ఫ్యాక్షన్ హింసకు గురైన అనేక కుటుంబాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆశాజ్యోతిగా నిలిచింది, వారికి విద్య, ఆర్థిక మద్దతును అందిస్తోంది. నా పాదయాత్రలో, ట్రస్ట్ చాలా మంది చిన్న పిల్లల జీవితాలను ట్రస్ట్ ఎలా మార్చేసిందో నేను ప్రత్యక్షంగా చూశాను.అనంతపురానికి చెందిన శ్రావణి అనే యువతి నన్ను కలిసింది. వీరి తండ్రి తగరకుంట ప్రభాకర్ ఫ్యాక్షన్ హింసలో మృతి చెందారు. శ్రావణి, ఆమె ఐదుగురు తోబుట్టువులు ఎన్టీఆర్ మోడల్ స్కూల్ నుండి విద్యను అభ్యసించారు, వారిలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అయ్యారు. చిన్నవారైన శ్రావణి ఇప్పుడు బెంగళూరులో పని చేస్తోంది, ఇది ట్రస్ట్ యొక్క సానుకూల ప్రభావానికి నిదర్శనం. మోనిక అనే యువతి నన్ను అనంతపురంలో కలిసింది. ఫ్యాక్షన్ హింసలో ఆమె తండ్రి శ్రీనివాస్ గౌడ్ చనిపోయారు. మోనిక, ఆమె సోదరి, నాగమణి, ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో చదువుకున్నారు, నాగమణి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా మారింది. మోనిక



బాలకృష్ణ దంపతులను ఆహ్వానిస్తున్న లోకేష్

వ్యవసాయ శాస్త్రంలో ఎంఎస్సీ పూర్తి చేసింది. అధికారంతో సంబంధం లేకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం.వరదబాధితులకు ఆపన్నహస్తం2013 ఉత్తరాఖండ్ వరదల్లో 510 మంది తెలుగు ప్రజలు అక్కడ చిక్కుకుపోయారు. ఆ సమయంలో విదేశీ పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చిన చంద్రబాబునాయుడు జెట్ లాగ్ లో ఉన్నప్పటికీ వేగంగా స్పందించారు. ఉత్తరాఖండ్ లో చిక్కుకుపోయిన తెలుగు ప్రజలను రక్షించి స్వదేశానికి తీసుకురావడానికి ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేశారు. వరద బాధితులను విమానాశ్రయం నుండి వారి వారి గ్రామాలకు చేర్చడానికి ప్రత్యేక బస్సులను కూడా ఏర్పాటు చేశారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్పందించడంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చురుకైన పాత్ర పోషిస్తోంది. ఉత్తరాఖండ్ వరదలు, హుద్ హుద్ తుఫాన్, తిత్లీ, గత ఏడాది విజయవాడ వరదలు, కర్నూలు వరదలు, గోదావరి వరదల సమయంలో బాధితులకు అండగా నిలచింది. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిన సమయంలో 48 బాధిత కుటుంబాలకు 48 కుటుంబాలకు లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఆపన్నులకు అండగా నిలుస్తూ సహాయక చర్యల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుంది. అవసరమైన వారికి సకాలంలో సమర్థవంతమైన సేవలను అందిస్తోంది. ఆరోగ్యసేవల్లో మేటి ఎన్టీఆర్ ట్రస్ట్ప్రపంచాన్ని వణికించిన కోవిడ్19 మహమ్మారి బాధితులను ఆదుకోవడాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ సవాలుగా స్వీకరించింది. క్లిష్టమైన సమయంలో అవసరమైన వారికి అండగా నిలబడింది. మాస్కులు, మందులు, ఆక్సిజన్ ను పంపిణీ చేశాం. కోవిడ్ బాధితుల ప్రాణాలను రక్షించడానికి ట్రస్ట్ కార్యకర్తలు అహర్నిశం శ్రమించారు. మా ప్రయత్నాలు అక్కడితో ఆగలేదు. కోవిడ్19 కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి అంత్యక్రియల కోసం కూడా మేము సాయం అందించాం. దానాలన్నింటిలో శ్రేష్ఠమైన రక్తదానంలో ఎన్టీఆర్ ట్రస్ట్ కీలకపాత్ర వహిస్తోంది. ఇప్పటివరకు 8.70 లక్షల మంది రోగులకు రక్తాన్ని అందించడం ద్వారా ట్రస్ట్ లక్షలాది బాధితుల ప్రాణాలను కాపాడింది. తలసేమియా, జన్యుపరమైన రుగ్మతతో బాధపడుతున్న 200 మంది పిల్లలు ట్రస్ట్ నుండి రక్తాన్ని పొందుతున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ మందులను కూడా అందిస్తోంది. ఇప్పటివరకు 13వేల ఆరోగ్య శిబిరాలు, రూ.23 కోట్ల విలువైన మందులను పంపిణీ చేసింది. ట్రస్ట్ ఆధ్వర్యాన సంజీవని ఆరోగ్య క్లినిక్‌లు, నాలుగు మొబైల్ బస్సులను నడుపుతున్నాం. అవసరమైన వారికి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్నాం. 2,020 మంది అనాథలు పూర్తిగా ఉచిత వసతి, విద్యను ఎన్టీఆర్ ట్రస్ట్ అందిస్తోంది. స్త్రీ శక్తి కార్యక్రమం కింద టైలరింగ్ శిక్షణ ద్వారా 7,531 మంది మహిళలు ప్రయోజనం పొందారు. త్వరలోనే మరిన్ని బ్లడ్ బ్యాంకులు, బ్లడ్ రీసెర్చ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తాం. నిరంతరం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ భువనేశ్వరిగారు, ట్రస్ట్ టీమ్, సంగీత దర్శకుడు తమన్, హాజరైన వారందరికీ మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. తమన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ హాజరయ్యారు.వారిని ట్రస్టు కీ ఆర్గనైజర్ నారా భువనేశ్వరి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమానికి హాజరైన వారంతా స్వచ్ఛంధంగా టిక్కెట్లు తీసుకుని రావడం మంచి పరిణామని ఈ సందర్భంగా ఆమె వారితో వ్యాఖ్యానించారు.వాళ్ళలో మేము ఉన్నామంటూ చంద్రబాబు.పవన్ కల్యాణ్,బాలకృష్ణ వ్యాఖ్యానించారు.మంచి సమాజం కోసం నిరంతరం తపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని సీఎం చంద్రబాబు,పవన్ కొనియాడారు. బాలకృష్ణ బసవతారకం పేరుతో క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా, భువనేశ్వరి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్నారని అన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్ట్‌ను సమర్థంగా నిర్వహించగలరనే నమ్మకం ఈ కార్యక్రమం ద్వారా నిరూపితమైందని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రూ.50లక్షల విరాళం ఇవ్వడం అభినందనీయమని అన్నారు.

# సంత్ శ్రీ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షలు

## బోడె రామచంద్ర యాదవ్



**పుంగనూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** బంజారాల సంక్షేమానికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని, వారి ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి రూ. 5 లక్షలు, శనివారం ఆయన పుంగనూరు మండలం సుగాలి మిట్టలో జరిగిన శ్రీసంత సేవాలాల్ 286వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుంగనూరు నియోజకవర్గంలో పలు తండాల నుంచి పాల్గొన్న గిరిజన ప్రజలందరూ వారి సాంప్రదాయ సంత్ సేవాలాల్ మహారాజ్ వారి దేవాలయంలో బంజారాలు పూజలు నిర్వహించి ప్రజలకు ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల జీవితంలో కాంతులు నింపిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని పుంగనూరులో ఇంత ఘనంగా నిర్వహించిన పెద్దలకు కమిటీ సభ్యులకు అక్క చెల్లెళ్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రజలందరి ఆదర్శవంతమైనదని, వనవాసీలు అనగానే గుర్తొచ్చేది వారి వేషం, భాష, కళలు వీటన్నింటిలనూ వారి తీరు వైవిధ్యంగా ఉంటుంది. వీరి జీవనవిధానం, సంస్కృతి అనేక ఆచారాలు, కట్టుబాట్లతో కూడి ఉన్నప్పటికీ వాటిని రక్షిస్తూనే హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలిపి, గిరిపుత్రులకు దశదిశను చూపిన వారు సంత్ సేవాలాల్ మహారాజ్, అందుకే వనవాసీలు వీరిని దేవుడిగా భావించి పూజిస్తారన్నారు. 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీ నాయక్ తండాలో తల్లి ధర్మిణి, తండ్రి భీమానాయక్‌లకు సేవాలాల్ మహారాజ్ జన్మించారని, వీరికి చిన్నప్పటి నుంచి అమ్మవారంటే భక్తి ఎక్కువన్నారు. చిన్నప్పటి నుంచే గోపోషణ, గో సంరక్షణ చేసే సంత సవాలాల్ మహారాజ్ హిందూ సమాజ ధర్మాన్ని కాపాడడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. చిన్న వయసు నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న ఆయనకు, వాటినుంచి లభించిన అనుభవాలే ఆయనను శక్తివంతుడిని చేశాయనీ, ప్రజలు కష్టాలు తన కష్టాలుగా భావించటం వల్లే ప్రజల గుండెల్లో దేవుడి స్థానాన్ని పొందారన్నారు. సంత్ సేవాలాల్ బంజారాల హక్కులు కాపాడడానికి కృషి చేసారని, దేశంలో ఎన్నో ప్రాంతాలలో ఉన్న బంజారాలలో చైతన్యం తీసుకుని వచ్చారన్నారు. బంజారాల ఐక్యతకు కృషి చేయడమే కాక, జాత్ పంచాయితీ అనే పేరుతో హోలీ రోజున అందరూ కలిసేలా ఏర్పాటు చేశారన్నారు. సేవాలాల్ దీక్ష అనే పేరుతో 21 రోజుల పాటు దేవీదీక్షను ప్రోత్సహించారని, నేటికి ఈ దీక్ష కొనసాగుతోందని, హిందూ పండుగల పై అవగాహన కల్పించి, బంజారాల్లో ఉండే హిందూ సాంప్రదాయ నిష్ఠ, ప్రమాదాలను, ఎదుర్కొనే సాహసం, సామాజిక చైతన్యం లాంటి ఫలితంగానే వారి సంస్కృతి సంప్రదాయాలు, మతవిశ్వాసాలు ధ్వంసం కాలేదన్నారు. బ్రిటీషర్లు బంజారాలను భారతీయ సమాజం నుంచి విడదీసే ప్రయత్నాలు అనేకం చేసిన కీలకమైన సమయంలోనే సేవాలాల్ మహారాజ్ అవతరించి బంజారాలలో హిందూ చైతన్యాన్ని తీసుకువచ్చారని అన్నారు. బంజారాల జీవిత విధానంలో ఆధునిక పద్ధతుల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన ఘనత సంత్ సేవాలాల్ దేనని, ప్రజా సమస్యపైన పోరాటాలు చెయటమే కాకుండా ప్రజల్లో అనేక అంశాల్లో అవగాహన కల్పించారన్నారు. అటువంటి సంత్ సేవాలాల్ దేవాలయాన్ని పఉంగనూరు ప్రాంతంలో నిర్మిస్తున్నందుకు కమిటీ సభ్యులకు ప్రజలకు ధన్యవాదాలు తెలిచేస్తూ గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిసివై పార్టీ రాష్ట్ర నాయకుల చెనకంటి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ టెక్స్ 2024లో పారిశ్రామిక వేత్తలను ఆకర్షిస్తున్న ఆంధ్రప్రదేశ్ పెవిలియన్

## పెట్టుబడిదారులతో చేనేత జౌళి శాఖ కమీషనర్ రేఖా రాణి కీలక చర్చలు

**విజయవాడ, ఫిబ్రవరి 15,ప్రభాతవార్తప్రతినిధి:** న్యూఢిల్లీలో నిర్వహించిన భారత్ టెక్స్ 2024 లో ఆంధ్రప్రదేశ్ పెవిలియన్ పెట్టుబడిదారులు, పరిశ్రమ ప్రముఖుల దృష్టిని ఆకర్షించిందని చేనేత జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం శనివారం విజయవాడలో ప్రకటన విడుదల చేసింది. చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి నేతృత్వంలో, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు ప్రతినిధులు పలు పెట్టుబడిదారులతో కీలక చర్చలు జరిపినట్లు వివరించింది.. రాష్ట్రం అందించే పెట్టుబడి అనుకూల వాతావరణం, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల విధానాలను హైలైట్ చేశారు. ప్రపంచ పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్ నూతన జౌళి విధానం గురించి రేఖా రాణి పరిచయం చేసారు. రాష్ట్ర టెక్స్టైల్ అపారెల్, గార్మెంట్స్ పాలసీ 2024- 29కు పలువురు పెట్టుబడిదారుల నుండి విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా రేఖా రాణి ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలను మాత్రమే కాకుండా, సమగ్ర మౌలిక సదుపాయాలను కూడా అందిస్తుందని చెప్పారు. మెరుగైన రవాణా వ్యవస్థ, ప్రపంచ స్థాయి పోర్ట్ కనెక్టివిటీ, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం వంటి అంశాలను వివరించారు. టెక్స్టైల్ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ప్రత్యక్ష పెట్టుబడులు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు బల ఎ ై న ప్రాధాన్యంపై సదస్సులో పలు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కర్ణాటకకు చెందిన పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌లో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపారు. రాష్ట్ర భౌగోళిక ప్రాధాన్యత, పెట్టుబడి అనుకూల విధానాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ పార్క్ స్థాపనపై చర్చలు జరిపారు. ఈ పార్క్ ఏర్పాటు వల్ల ప్రాంతీయంగా టెక్స్టైల్ ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు మరింత తోడ్పాటు కలుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ప్రతినిధులతో రేఖా రాణి సమావేశమై, హస్తకళల కార్మికులకు కొత్త డిజైన్లు, మార్కెట్‌ఓరియెంటెడ్ ఉత్పత్తులను పరిచయం చేయడం, అంతర్జాతీయ మార్కెట్లలో వారి ఉత్పత్తులకు గిరాకీ పెంచడం గురించి చర్చించారు. అంతర్జాతీయ విస్తరణలో భాగంగా, హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక మండలి ద్వారా రష్యా ప్రతినిధి బృందంతో కూడా ఆంధ్రప్రదేశ్ అధికారులు సమావేశమయ్యారు. హస్తకళల ఉత్పత్తులను రష్యా మార్కెట్‌కు ఎగుమతి చేసే అవకాశాలను ఈ సమావేశంలో చర్చించారు. ఇది రాష్ట్ర హస్తకళ పరిశ్రమకు ఒక కొత్త దశగా మారనుంది. భారత్ టెక్స్ 2024లో తమ ప్రాబల్యాన్ని ప్రదర్శిస్తూ, ఆంధ్రప్రదేశ్ తనను ప్రపంచ స్థాయి టెక్స్టైల్ హబ్‌గా అభివృద్ధి చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. రేఖా రాణి పెట్టుబడులను ఆకర్షించడంలో, కొత్త భాగస్వామ్యాలను ప్రోత్సహించడంలో, పరిశ్రమ లో వినూత్న అభివృద్ధికి తోడ్పడడంలో కీలక భూమిక పోషించారన్నారు.



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ప్రతినిధులతో చేనేత జౌళి శాఖ కమీషనర్ రేఖా రాణి

# పెద్దగట్టు జాతర సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర రెండవ అతి పెద్ద జాతర దురాజుపల్లి పెద్దగట్టు జాతర నేటి నుండి ఈ నెల 20 వరకు జరుగనున్న సందర్భంగా భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారి నెం.65పై వాహనాలను మళ్ళించినట్లు సిపి రాజశేఖరబాబు వెల్లడించారు. జాతర జరుగు ప్రదేశం సూర్యాపేట పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి-65పై ఉంటుంది కావున వాహనాల మళ్ళింపు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. 16వ తేదీ తెల్లవారుజాము నుండి ఈ ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతాయని ఆయన తెలిపారు. నార్కట్ పల్లి వద్ద హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్ళే వాహనాలను నార్కట్‌పల్లి వద్ద మళ్ళించి నల్గొండ వైపుగా మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ మీదుగా విజయవాడకు పంపడం జరుగుతుంది. కోదాడ వద్ద:

విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళే వాహనాలను

కోదాడ వద్ద మళ్ళించి హుజూర్నగర్,నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ,నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుందని తెలిపారు.

# దుర్గమ్మఆలయంలో సామూహిక స్తోత్ర పారాయణ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 15, ప్రభాత‘వార్త’ :** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం హైదరాబాద్‌కు చెందిన సులోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక స్తోత్ర పారాయణలను నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకురాలు శైలజ తో పాటు పలు ప్రాంతాలకు చెందిన మహిళా భక్తబృందాలు పాల్గొని శ్రీ లలితా సహస్ర నామం, ఖడ్గమాల, తదితర శ్రీ అమ్మవారి స్తోత్రాలను భక్తితత్పరతతో పారాయణ చేశారు.



## స్వచ్ఛ ఆంధ్రా దివస్ కార్యక్రమంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సిబ్బంది

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి గారి పిలుపు మేరకు మూడో శనివారం ఈరోజు స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సిబ్బందితో కలిసి నిర్వహించినట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఫిబ్రవరి నెల సోర్సు రిసోర్సు థీమ్ లో భాగంగా రాబోవు వేసవి కాలం దృష్ట్యా నీరు వృధా కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ బాటిల్స్ లో త్రాగి వదిలేసే మిగిలిన నీటిని వృధాగా పారబోయకుండా వాటిని మొక్కలకు అందించారు. ఇందులో భాగంగా విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయ ప్రాంగణం, పరిసరాల పరిశుభ్రం చేశారు. చెత్త నిల్వలను శుభ్రపరచి , తిరిగి ఆప్రదేశంలో వ్యర్థాలు వేయకుండా మొక్కలు పెంపకం నిర్వహించాలన్నారు. తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడం, పేపర్లు, కంప్యూటర్ వేస్టేజ్ రీయూజ్ పై సూచలు ఇచ్చారు. భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం,ఇదే సంప్రదాయాన్ని మునుముందు వారు కొనసాగించడానికి స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

## ఆకాశవాణి విశ్రాంత ఎనౌన్సర్, రచయిత ఎ.బి.ఆనంద్ కన్నుమూత!

### - పలువురి నివాళి

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆకాశవాణి విజయవాడ, విశాఖలలో అనౌన్సరుగా సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ పొందిన ఏ.బి.ఆనంద్ శనివారం ఉదయం విజయవాడ మాచవరంలోని తన నివాసంలో గుండెపోటుతో మరణించారు. ఆయన వయసు 86 సంవత్సరాలు. ఆయనకు భార్య అరుణకుమారి, కుమారుడు ఎ.రమేష్, కుమార్తె సి.పద్మజ వున్నారు. ఏబి ఆనంద్ గారి వివాహం గోరా గారి సారధ్యంలో జరిగింది. ఏ.బి.ఆనంద్ అనౌన్సరుగానే కాక నటుడిగా, సంపాదకుడిగా, రచయితగా ఎంతో ప్రఖ్యాతి గాంచారు. నాటక విభాగంలో నండూరి సుబ్బారావుతో కలిసి శిఫార్సు, హరహర మహదేవ, భక్త శబరి, వివేకానంద, రారాజు వంటి ఎన్నో నాటికల్లో ముఖ్యపాత్రలు పోషించారు. రచయితగా అనేక పుస్తకాలు రాశారు. ఎంతోమంది నటులను, రచయితలను ఆకాశవాణికి పరిచయం చేశారు. 8వ దశకంలోఅభిరుచి పేరుతో ఒక సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. మొదట రెడ్డిజ్యోతిఖి, ఆ తర్వాత ఆ పత్రిక పేరును మనజ్యోతిగా మార్చి మాసపత్రికగా నడిపారు.

# అన్ని వర్గాలకు మేలు చేసేలా కేంద్ర బడ్జెట్

## కూటమిలో విభేదాలు లేవు: మంత్రి సత్యకుమార్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్.

**అనంతపురం సిటి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** దేశంలో అన్ని వర్గాలకు మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో అనంతరం నగరంలోని ఒక ప్రవేట్ హోటల్ లో వ్యాపార వర్గాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ సముతుల్యంగా ఉందని,రాష్ట్రాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే మౌలికసదుపాయం,వ్యవసాయం,వైద్య ,విద్య, టెక్నాలజీ రంగాల్లో నూతన మార్పులు తెచ్చేలా కేంద్రం ప్రణాళికను రచించిందన్నారు.అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.2.5లక్షల కంటే మించిన ఆదాయంపై పన్ను వసూలు చేసేదని, కానీ మోదీ ప్రభుత్వం ఆ మొత్తాన్ని ఐదురెట్లు పెంచి రూ. 12 లక్షలు చేసి మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కలిగించిందన్నారు.అదే విధంగా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని,ఉపాధి హామీ పథకంలో పనిదినాలు పెంచి కూలీలకు ఉపాధి పెంచమని,ప్రజల తలసరి ఆదాయం పెంచే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోందన్నారు.విద్యా రంగంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టి యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు పెంపొందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దేశంలో వైద్య విద్యకు పెద్దపీట వేస్తూ 75 వేల మెడికల్ సీట్లు ఐదేళ్లలో పెంచే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.రాష్టంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని,వైద్యులు సమయ పాలన పాటించాలని ఆదేశించామన్నారు.రాష్టంలో కింది స్థాయిలో స్థానిక నేతల మధ్య కొన్నిచోట్ల విభేదాలు ఉండవచ్చుని,రాష్ట్ర ముఖ్య నేతల మధ్య ఎటువంటి విభేదాలు లేవని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేశ్, ప్రధాన కార్యదర్శి కార్యదర్శి అశోక్ రెడ్డి,సీనియర్ నేతలు సంధి రెడ్డి శ్రీనివాసులు,చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16-2P□g7exHMNWJQE.qxd:16-2P□g7exHMNWJQE.qxd 01/01/01 10:02 AM Page 1



# రాహుల్ కులం కోసమైనా దేశవ్యాప్త కులగణన చేపట్టండి

## పింక్ బుక్ ఓపెన్ చేస్తే వెలికిరానున్న ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లెన్నో : పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్




**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాహుల్ కులం దేశవ్యాప్తంగా ప్రజలకు తెలుసు, బిజెపి నాయకులు ఆయన కులం తెలుసుకోవాలనుకుంటే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టండని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ సలహా ఇచ్చారు. శనివారం గాంధీభవన్‌లో మహేష్‌గౌడ్ మాట్లాడుతూ 1994లో మోడీ 'గాన్సి' అనే కులాన్ని బీసీలలో చేర్చారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా మోడీ లీగల్లి కన్వర్టెడ్ బీసీ అని అన్నారు. పదేళ్లలో ఒబిసి ప్రధాని మోడీ బీసీలకు ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. కులగణన దేశ చరిత్రలో నిలిచిపోయే అంశమని అన్నారు. రేవంత్‌రెడ్డి అన్న మాటలకు బీజేపీ నేతలు హైరానా పడుతున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ ఏదేదో మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బండి సంజయ్ పుట్టకతో బిసి, మోడీ పుట్టుకతో బీసీ కాదు అందువల్లే బండి సంజయ్ కష్టపడి పనిచేసినా ఎన్నికల నాటికి రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తీసుపడేసిండని ఆవేదన వ్యక్తంచేశారు.

బీసీల మీద బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనతో పాటు కులగణన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కులగణన రీసర్వే పూర్తి అయ్యాక చట్టం చేస్తామని అన్నారు. 9వ షెడ్యూల్ చట్టసవరణ చేసి దేశంలోని బీసీలకు కేంద్రంలో ఉన్న బీజేపీ మేలు చేయాలని ఆయన కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి మోడీ కులం గురించి తప్పు మాట్లాడలేదు. అమిత్‌షా కూడా దీనిని అంగీకరించారు. 24 జూలై 1994లో ఓసీ నుంచి ఓబీసీలలో మోడీ కులం చేర్చారు. రాహుల్‌గాంధీ తాత గురించి అనవసర మాటలు బీజేపీ మాట్లాడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబం త్యాగాలు మర్చిపోయి బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీజేపీ నేతలు దేశం కోసం ఏం త్యాగం చేశారని ప్రశ్నించారు.

రాహుల్‌గాంధీ కులం దేశ ప్రజలకు తెలుసు. రాహుల్‌గాంధీ కులం అడుగుతున్న మీరు దేశంలో కులగణన చేసి ఆయన ఇంటికి వెళ్లి అడగండి. సోనియా గాంధీ ఇటలీలో పుట్టినా భారతీయతను పుణికి పుచ్చుకున్నారు. ఇప్పటికే ఢిల్లీ స్కాం బయట పడింది. పింక్‌బుక్ ఓపెన్ చేస్తే ఇంకా ఎన్ని స్కాంలు బయట పడతాయో తెలియదు. అందుకే పింక్‌బుక్ ఓపెన్ చేయవద్దు అని కవితకు సూచనలు చేస్తున్నానని ఆయన అన్నాను. కేంద్రమంత్రినని మర్చిపోయి బండి సంజయ్ మాట్లాడుతున్నారు. సెక్యులర్ దేశం అని బండి సంజయ్ గుర్తు పెట్టు కోవాలని మహేష్‌గౌడ్ హితవు చెప్పారు.

## నిబద్ధత గల నాయకురాలు దీపాదాస్ మున్షి

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా పనిచేసిన దీపాదాస్ మున్షి నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణ గల నాయకురాలని, ఆమె పార్టీని బలోపేతం చేయడంలో ఎంతో కృషి చేశారని పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆమె కేరళ ఎఐసిసి ఇన్‌చార్జిగా ఉంటూ తెలంగాణలో యేడాదికాలంపాటు అదనపు బాధ్యతలు నిర్వహించారని వివరించారు. ఆమెపై జరగుతున్న వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అలాంటి నిరాధార వార్తలు రాస్తే చర్యలు చేపడుతామని హెచ్చరించారు.

## ఎసిబికి పట్టుబడిన ఎస్ఐ సస్పెన్షన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్‌ను మల్టీ జోన్ ఐజి 2 సత్యనారాయణ సస్పెండ్ చేశారు. ఈ మేరకు శని వారం ఐజి ఆదేశాలు జారీ చేశారు. ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ ఈ నెల 11వ తేదీన 30 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఎసికి దొరికిపోగా ఆయనను వెంటనే అ రెస్టు చేసి జైలుకు తరలించడం తెలిసిందే. ఇదే సమయంలో లంచం సొమ్మును కూడా జప్తు చేయడం విదితమే. దీనిపై విచారించిన మల్టీ జోన్ ఐజి 2 సత్యనారాయణ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్‌ను సస్పెండ్ చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎంపి లక్ష్మణ్

## సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజల్లో తీవ్రనిరాశ

### రాష్ట్రంలో బిజెపికే భవిష్యత్: ఎంపి లక్ష్మణ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టివేయగా అదే బాటలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొనసాగతుందని ఎంపి డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు, గ్యారెంటీలకు తూట్లు పొడుస్తూ చెల్లని రూపాయిల పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు కనీసం రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితిలో ఉందన్నారు. దీంతో పదవి విరమణ పొందిన ఉద్యోగులు కోర్టుకు వెళ్లి బెనిఫిట్స్ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపికే భవిష్యత్ ఉంటుందని రోజు రోజుకూ కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందని బిఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోయిందన్నారు. రాహుల్‌గాంధీకి మూడు సార్లు పట్టిన గతియే రాబోయే రోజుల్లో సిఎం రేవంత్‌రెడ్డికి పడుతుందన్నారు.




రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

## బిసిలకు 56శాతం రిజర్వేషన్లు కల్పించాలి: కవిత

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో కలిపి 56శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిఆర్ఎస్ రాష్ట్ర రాజకీయ నాయకురాలు తెలంగాణ జాగృతి అధ్యక్షరాలు, బీఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసిలు 46శాతం ఉన్నారని, ముస్లిం బీసీలతో కలిపి మరో 10శాతం ఉంటారని మొత్తం 56శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నారని ప్రభుత్వం తప్పుడు లెక్కలు ద్వారానే తెల్చారని ఇంకా బీసీ జనాభా రీ సర్వేలో 2శాతం పెరిగే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. బిసి జనాభా ఎంత శాతం మాత్రం ఉన్నారో ఆ మేరకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని పేర్కొన్నారు. ఖమ్మంలోని శనివారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమె తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీలకు కేవలం 42శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొనడం సిగ్గు చేటు అన్నారు. ఆసెంబ్లీలో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 56శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 3 బిల్లులు వేర్వురుగా ప్రవేశ పెట్టాలని ఆమె పేర్కొన్నారు. ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు శాసనసభలో పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళితే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని బిసి జనాభాను మోసగించి ఓట్లు దండుకొనే పనిలో ఉందని ఆమె తేల్చి చెప్పారు.

### బిఆర్ఎస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట కవిత చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం సమీపంలో విలేజ్ ఆహారం హోటల్ వద్ద మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాలలో విజయం సాధించేలా ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కవిత సూచించారు.

## సంక్షేమ పథకాలు ఉచితాలు ఎలా అవుతాయి?

### ప్రధాని మోడీ ఫ్యూడల్ వ్యవస్థ నుండి బయటకు రావాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** పేద ప్రజలు కష్టపడి సంపదను సృష్టిస్తూ, జిఎస్‌టి రూపంలో చెల్లిస్తున్న డబ్బులనే ప్రభుత్వాలు.. తిరిగి ప్రజలకు సంక్షేమం కోసం వినియోగిస్తున్నాయని.. అలాంటి సంక్షేమ పథకాలు ఎలా ఉచితాలు అవుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. దేశంలో ఎవరి సొమ్ము ఎవరూ తింటున్నారో తేల్చాల్సిన సమసయం ఆసన్నమైందన్నారు. ఇదే అంశంపై తమ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కూనంనేని స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్ధూంభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి కూనంనేని మీడియాతో మాట్లాడారు.




శనివారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూంభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

ఉచితాలు తప్పంటూ ప్రధాని మోడీ, జయ ప్రకాశ్ నారాయణ వంటి కొం దరూ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం మాట్లాడు తుంటా రని.. కానీ సుప్రీం కోర్టు న్యాయ మూర్తులు కూడా ఇలాంటి వ్యాఖ్యాలు చేయడం దురదృష్ట కరమన్నారు. ఉచితాల కారణంగా వ్యవసాయ పనులకు కూలీలు దొరకడం లేదని.. ఇతర పనులకు కూడా ఎవ్వరూ రావడం లేదని న్యాయకోవిదులైన న్యాయమూర్తులు వ్యాఖ్యానించడం శోచనీయమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫ్యూడల్ వ్యవస్థ నుండి బయటకు రావాలని హితువు పలికారు. పేదలు బాగా చదువుకుని ఆర్థిక పరిస్థితి మెరుగుపడి వారి కొనుగోలు శక్తి పెరిగినప్పుడే ఈ దేశం ఆర్థికంగా పురోగాభివృద్ధి చెందుతుందనే విషయాన్ని దేశ పాలకవర్గం, మేధావివర్గం గుర్తించకపోవడం దురదృష్టకర మన్నారు. దేశంలో జిఎస్‌టి రూపంలో సుమారు రూ.23 లక్షల కోట్లు సమ కూరుతుండగా.. అందులో 10 శాతం మాత్రమే సంపన్నులదని, మిగిలిన 90 శాతం దేశంలోని మధ్యతరగతి, పేద, నిరుపేదలు చెల్లిస్తున్నారని వివరించారు. మోడీ అధికారం చేపట్టిన వెంటనే 30 శాతంగా ఉన్న కార్పొరేట్ పన్నులు 28 శాతానికి తగ్గించి, వారికి ప్రతి యేటా సుమారు రూ.5 లక్షల కోట్లు లాభం చేకూర్చారని.. మరి ఇలాంటి వాటిని ఏమంటారని కూనంనేని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం కులగణనను దేశ వ్యాప్తంగా అమలు చేయాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి పార్లమెంట్ కేంద్ర ప్రభుత్వం తక్షణమే చట్టం చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీ రిజర్వేషన్లను పెంచి చేతులు దులుపుకోకుండా.. సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేయాలని సూచించారు.

## మోడీని చులకనచేసి రేవంత్ మాట్లాడలేదు

### ఎమ్మెల్యేగా ఓడిపోయాక చిలకజోస్యం చెపుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** బండి సంజయ్ కేంద్ర మంత్రి హోదాలో ఉండి రాహుల్ గాంధీపైన ఇష్టానుసారంగా మాట్లాడుతున్నా మోదీ కులం పైన సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కడా చుల కన చేసి మాట్లాడలేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీని వాస్ అన్నారు. శనివారం సిఎల్‌పి కార్యాల యంలో మీడియాతో మాట్లా డుతూ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బండి సంజయ్ వక్రీకరించి మాట్లాడు తున్నాడని ఆవేదన చెందారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాత చిలక జ్యోతిష్యం చెపుతున్నాడుని ఎగతాళి చేశారు. ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అంతగా జ్యోతిష్యం తెలిస్తే ఫాంహౌస్ లో పడుకున్న కేసీఆర్ ఎప్పుడు లేస్తాడో చెప్పాలని సవాల్ చేశారు. ఫార్ములా ఈ రేస్ కేసు లో కేటీఆర్ ఎప్పుడు జైలు కు పోతాడో చెప్పాలని ప్రశ్నించారు. నలభై ఏళ్ల రాజకీయాల్లో ఉండి చిన్న అమ్మాయి చేతిలో చిత్తు గా ఓడిపోయినా సిగ్గు రాలేదా? అని శ్రీనివాస్ నిలదీశారు. బీఆర్ ఎస్ లో ఉన్న ఎర్రబెల్లికి కాంగ్రెస్ విషయాలు ఎలా తెలుస్తున్నాయి? అని సందేహం వ్యక్తంచేశారు. మా ఎమ్మెల్యేలు గురించి ఎర్రబెల్లి ఆలోచించాల్సిన అవసరం లేదు ఇప్పటికే మీ వాళ్లు10 మంది పోయారు. మిగిలిన వారినైనా కాపాడుకో అని ఆయన హితవు చెప్పారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన ను ఓర్వలేకనే ఎర్రబెల్లి విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ ఒకే సారి చేసిన ప్రభుత్వం మాది అని స్వోత్కర్షలు చెప్పుకొన్నారు. మా ప్రభుత్వం స్థిరంగా ఉంది, అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ఎందుకు మా ప్రభుత్వం కూలిపోతుందని ఆయన ప్రశ్నించారు.

## చిన్నారుల కోసం కేన్సర్ సహాయనిధి

### కేన్సర్ హాస్పిటల్‌లో అత్యాధునిక పిడియాట్రిక్ వార్డు, ఐసియును ప్రారంభించిన బాలకృష్ణ

**హైదరాబాద్ (పంజగుట్ట), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ప్రపంచ చిన్నారుల కేన్సర్ రోజును పురస్కరించుకొని బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో సరికొత్త పిడియాట్రిక్ ఐసియు వార్డును ప్రారం భించారు. శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఛైర్మన్ నందమూరి బాల కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ వార్డుతోపాటు పిఐసియును రోగులకు అందుబాటులోకి తెచ్చారు. అంతేగాకుండా కేవలం క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారుల కోసం ప్రత్యేకంగా సహాయనిధిని బాలకృష్ణ ప్రారంభించారు. ఈ నిధి ద్వారా పేదవారైన చిన్నారుల చికిత్స కోసం ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ నేటి చిన్నారులకు విద్య, వైద్యం అందించడం ఎంతో అవసరమని అన్నారు. చిన్నారులకు కేన్సర్ వస్తే మొత్తం కుటుంబం తల్లడిల్లిపోతుందని, అలాంటి వారికి అవసరమైన అత్యా ధునిక చికిత్స అందించడంలో హాస్పిటల్ ఎల్లవేళలా ముందంజలో ఉందని వివరించారు. 12 పడక లతో ప్రారంభమైన పిడియాట్రిక్ వార్డులో 120 పడకల వరకూ పెంచామని చెప్పారు. సాధారణ కీమో థెరపీ నుండి అత్యాధునిక బి యంటి సదుపాయం వరకూ ప్రస్తుతం హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకొని వచ్చామని 200 వందలకుపైగా బియంటి చికిత్సలు కేన్సర్‌తో పోరాడుతున్న చిన్నారులకు అందించామని వివరిస్తూ ఇది దేశంలోనే అత్యధికమని చెప్పారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో సరికొత్త హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించుకోనున్నామని వెల్లడించారు. నేడు హాస్పిటల్ ప్రారంభించిన చిన్నా రుల ప్రత్యేక నిధి అవసరాన్ని ప్రస్తావిస్తూ నానాటికీ పెరుగుతున్న చిన్నారుల కేన్సర్ కేసులను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రత్యేకనిధిని ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో నందమూరి బాలకృష్ణతోపాటు జెఎస్ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. కె కృష్ణయ్య, డా టియస్‌రావు, మెడికల్ డైరెక్టర్, డా ఫణికోటేశ్వరరావు, మెడికల్ సూపరింటెండెంట్ డా. సెంథిల్ రాజప్ప, మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డా. వీరేంద్రపాటిల్, పిడియాట్రిక్ ఆంకాలజిస్టు తోపాటు ఇతర వైద్యులు, వైద్యసిబ్బంది, పారామెడికల్, నర్సింగ్ సిబ్బంది, కేన్సర్ చికిత్స పొందుతున్న చిన్నారులు, వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## అందమైన చేతిరాత కోసం విద్యార్థులకు

# టి-శాట్ ప్రత్యేక పాఠాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** అందమైన చేతి రాత కోసం విద్యార్థులకు టి-సాట్ ప్రత్యేక పాఠాలు (టి.సాట్ సాఫ్ట్ నెట్) ప్రసారం చేయనుంది. అందమైన చేతిరాత కళను విద్యార్థులందరికీ పంచేందుకు టి-సాట్ నెట్వర్క్ ప్రత్యేక పాఠ్యాంశాలను ప్రసారం చేయనుంది. ఈ నెల 16 ఆదివారం మధ్యాహ్నం 12 నుండి 1 గంట వరకు కాలిగ్రఫీ అందమైన చేతిరాత కోసం ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నట్లు టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి శనివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులు చేతి రాత సరిగా లేక అనేక ఇబ్బందులు పడటమే కాకుండ.. పరీక్షల్లో మార్కులు కోల్పోతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం అనుభవం కలిగిన హ్యాండ్ రైటింగ్ నిపుణుల చేత ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రసారం చేయనున్నట్టు సీఈవో స్పష్టం చేశారు. జర్మనీలో విద్యనభ్యసించే ఇంజనీరింగ్ విద్యార్థులనుద్దేశించి ఇప్పటికే జర్మన్ లాంగ్వేజ్‌పై ప్రత్యేక కార్యక్రమాన్ని టి-సాట్ ప్రసారం చేసిందని గుర్తు చేశారు. కాలిగ్రఫిపై సందేహాలకు 040-23540326/726 నంబర్‌కి లేదా టోల్ ఫ్రీ నంబర్ 1800 425 4039 లకు కాల్ చేయాలని సూచించారు. బుక్ రివ్యూ (పుస్తక సమీక్ష) 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచే విధంగా పుస్తకాల సమీక్ష కార్యక్రమం నిర్వహించేందుకు తెలంగాణాలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల నుండి నామినేషన్లు ఆహ్వానించిందని.. రచయిత రచించిన పుస్తక సారాంశాన్ని సంక్షిప్తంగా వివరిస్తే, విద్యార్థులకు అదనపు జ్ఞానాన్ని అందించిన వారమవుతామని, పుస్తక సమీక్షపై ఆసక్తి ఉన్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తమ తమ పేర్లతో కూడిన వివరాలను టి-సాట్ నిపుణకు మేయిల్ చేయాలని లేదంటే 7337558051 ఫోన్ చేసి అందచేయాలని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

## సీమలో నూతన రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థ ఆరంభం

### - ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ విషయ సూచికను ఆవిష్కరించిన డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా



**గుంతకల్లు రైల్వే,,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో నూతన శకం ప్రారంభమైంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థకు సంబంధించిన విషయ పరిజ్ఞానం సూచిక పుస్తకాన్ని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్‌లు ఆవిష్కరించారు. శనివారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పుస్తక ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల విలువైన సమయం వృధా కాకుండా, సమయపాలన లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లోకో పైలట్లకు అవగాహన నిమిత్తం రూపొందించిన ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ విషయ పరిజ్ఞానం పుస్తకం లోకో పైలట్‌లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ పుస్తకంలో రైళ్ల రాకపోకలకు సంబంధించిన, భద్రతా నియమ, నిబంధనలు పాటించేందుకు సూచికగా ఉపయోగపడుతుందన్నారు. ఈ నూతన వ్యవస్థ అమలుతో రైళ్ల సమర్థవంతమైన నిర్వహణ, భద్రత, ఆపరేషనల్ ఎఫిషియెన్సీ మరింతగా పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కీలక విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు చంద్రశేఖర్, వీరయ్య, సుదర్శన్‌రెడ్డి, యల్లయ్య, మనోజ్, శ్రావణ్ కుమార్, జిబిఎస్ శ్రీనివాస్, మంగాచార్యులు, అభిరామ్, మణికంఠ తదితరులున్నారు.

## రుషికొండ కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లింపుపై మంత్రి పయ్యావుల అసహనం

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లింపు వ్యవహారంపై ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. కనీస సమాచారం ఇవ్వకుండా బిల్లులు ఎందుకు చెల్లించారంటూ ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై మండిపడ్డారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అదే సంస్థ చేపట్టిన వేరే పనులకు బిల్లులు చెల్లించినట్లు అధికారులు వివరణ ఇచ్చారు. వేరే బిల్లులైనా సరే ఎందుకు చెల్లించారని అసంతృప్తి వ్యక్తంచేశారు. గతంలో దీని గురించి చెప్పినా వినకుంటే ఎలా అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ కాంట్రాక్టర్‌కు ఏయే పనులకు బిల్లులు చెల్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. చెల్లింపుల కోసం ఎవరైనా సిఫార్సు చేశారా? సొంత నిర్ణయమా? అంటూ ప్రశ్నించారు.

ఆ కాంట్రాక్టర్ చేపట్టిన ఏ పనులకైనా ఇకపై చెల్లింపులు చేయొద్దని మంత్రి స్పష్టం చేశారు. సీఎంలేదా తన దృష్టికి తీసకురావాలని సూచించారు.



రాష్ట్ర ఎన్నికల అధికారికి వినతిపత్రం ఇస్తున్న బిజెపి ప్రతినిధి బృందం

## ఎన్నికల ప్రవర్తనా నియమావళికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు

### రవీందర్‌రెడ్డిపై చర్యల కోసం రాష్ట్ర ఎన్నికల అధికారికి బిజెపి నేతల ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వంగరవీందర్ రెడ్డి ఎన్నికల ప్రవర్తన నియ మావళికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారికి వినతిపత్రం అందించారు. శనివారం భారతీయ జనతా పార్టీ ప్రతినిధి బృందం బంగారు శృతి నేతృత్వంలో శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని బూర్గుల రామ కృష్ణారావు భవన్‌లో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ ప్రతినిధి బృందంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు, ఆర్టిఐ జాయింట్ కన్వీనర్ పవన్ మైత్రేయ తదితరులు ఉన్నారు.

వంగ రవీందర్‌రెడ్డి తన తమ్ముడు మహేందర్ రెడ్డి అనుకూలంగా తన అసోసియేషన్ ఉపయోగించి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో వివిధ జిల్లాల జిల్లా విద్యాధికారులను మండల విద్యాధికారులను టీచర్లను భయపెట్టిస్తూ మహేందర్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేయాలని ప్రభావితం చేస్తున్నారన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న రవీంద్‌రెడ్డిపై ఎన్నికల ప్రవర్తన నియమాలు అనుసరించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సిపిఎస్ రద్దుకే టిటిఎఫ్ మద్దతు

### కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థికే మా మొగ్గు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న సీపీఎస్‌ను రద్దు చేయడం కోసం పోరాడుతున్న సీపీఎస్ సంఘం బలపరచిన కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఇన్నారెడ్డికి తమ మద్ధతు ఉంటుందని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్(టీటీఎఫ్) ప్రకటించింది. సీపీఎస్ సంఘం తరపున కరీంనగర్- ఆదిలాబాద్-నిజామాబాద్- మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సీపీఎస్ సంఘం తరపున బరిలో ఉన్న తిరుమలరెడ్డి ఇన్నారెడ్డికి సంపూర్ణ మద్ధతు ఇస్తున్నట్టు సంఘం రాష్ట్రన ప్రధాన కార్యదర్శి గణేష్ రాథోడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన మద్ధతు లేఖను ఎమ్మెల్సీ అభ్యర్థి ఇన్నారెడ్డికి శనివారం అందజేశారు. ఫిబ్రవరి 27న జరగనున్న కరీంనగర్- మెదక్ -నిజాంబాద్ -ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గం శాసనమండలి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. సీపీఎస్ రద్దు గురించి తమ మద్దతు సీపీఎస్ సంఘం అభ్యర్థి అయిన ఇన్నారెడ్డి గిరిజన ఉపాధ్యాయులందరూ వెన్నంటే ఉంటారని గణేష్ రాథోడ్ తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తామని మద్దతు లేఖ అందజేశారు. సీపీఎస్ సంఘ అభ్యర్థి ఇన్నారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియ చేసినందుకు సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్‌లు టీటీఎఫ్ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. సీపీఎస్ రద్దుతో,పాటు ఏజెన్సీ ప్రాంతంలో ప్రమోషన్లు నియామకాలు గిరిజనులకే చెందేలా చూడాలని టీటీఎఫ్ నేతలు కోరారు. ప్రమోషన్లలో ఆడేక్వేసి పదాన్ని తొలగించేలా, షెడ్యూల్ 5 ప్రకారం 317 జీవోను సరిచేయాలని..గిరిజన సంక్షేమ శాఖలో ఉన్న పండితులు పీఈటి లను అప్‌గ్రేడ్ చేసేలా చూడాలని.. టీఆర్‌టీల రెగ్యులర్ కొరకు కృషిచే యాలన్నారు. ఆదిలాబాద్‌బిడ్డగా గిరిజన ఉపాధ్యాయ సోదరుల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయంగా పనిచేస్తానని ఇన్నారెడ్డి టీటీఎఫ్ నేతలకు హామీ ఇచ్చారు.

# చెస్ గ్రాండ్ స్లామ్‌లో.. వరల్డ్ ఛాంపియన్ గుకేశ్ ఓటమి




**న్యూఢిల్లీ:** జర్మనీలోని జరుగుతున్న ఫ్రీస్టయిల్ చెస్ గ్రాండ్ స్లామ్‌లో ప్రపంచ చెస్ ఛాంపియన్ డీ గుకేశ్ ఓటమి చెందాడు. ఇరానియన్-ఫ్రెంచ్ గ్రాండ్ మాస్టర్ అలిరేజా ఫిరౌజాతో జరిగిన మ్యాచ్‌లో పరాజయం పాలైన గుకేశ్ ఆ టోర్నీలో చిట్ట చివరి స్థానంలో నిలిచాడు. హాంబర్గ్‌లోని విసెనౌస్ రిసార్టులో జరుగుతున్న టోర్నీలో అతను ఒక్క గెలుపు కూడా లేకుండా ముగించేశాడు. తొలి రోజు మ్యాచ్‌ను డ్రాగా ముగించినా, ఆ తర్వాత అతను కోలుకోలేకపోయాడు.

లోకల్ ఫేవరేట్ ప్లేయర్ విన్సెంట్ కీమర్ తొలి ఎడిషన్ ట్రోఫీని గెలుచుకున్నాడు. అయితే ఫిడే మాత్రం ఫ్రీస్టయిల్ చెస్ టోర్నీకి గుర్తింపు ఇవ్వలేదు.

# జింబాబ్వే విజయం

## తొలి వన్డేలో 49 పరుగుల తేడాతో ఓడిన ఐర్లాండ్

**న్యూఢిల్లీ:** ఐర్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను జింబాబ్వే విజయంతో ఆరంభించింది. ఏకైక టెస్టులో ఐర్లాండ్ చేతిలో పరాజయం పాలైన జింబాబ్వే తొలి వన్డేలో దానికి బదులు తీర్చుకుంది. హరారే వేదికగా శనివారం జరిగిన తొలి వన్డేలో జింబాబ్వే 49 పరుగుల తేడాతో ఐర్లాండ్‌ను ఓడించింది. మొదట జింబాబ్వే నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. ఓపెనర్ బ్రియాన్ బెనెట్ (163 బంతుల్లో 169; 20 ఫోర్లు, 3 సిక్సు) భారీ సెంచరీతో కదంతొక్కాడు.

ఓపెనర్‌గా బరిలోకి దిగిన బెనెట్ చివరి ఓవర్ వరకు క్రీజులో నిలిచి జట్టుకు భారీ స్కోరు సాధించి పెట్టాడు. కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ (61 బంతుల్లో 66; 3 ఫోర్లు, 4 సిక్సు) బెనెట్‌కు చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరు ఐర్లాండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ పరుగులు రాబట్టారు. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అదైర్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో ఐర్లాండ్ 46 ఓవర్లలో 250 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ స్టిర్లింగ్ (32), క్యాంఫెర్ (44), టెక్టర్ (39), టకర్ (31), డాక్రెల్ (34), మెక్‌బ్రైన్ (32) తలా కొన్ని పరుగులు చేశారు. జింబాబ్వే బౌలర్లలో ముజర్బానీ నాలుగు వికెట్లు, ఎన్‌గరవా మూడు వికెట్లు పడగొట్టారు. బెనెట్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య ఆదివారం రెండో వన్డే జరగనుంది.



# ట్రై సిరీస్‌లో సొంతగడ్డపై పాక్‌కు పరాభవం

## 5 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గెలుపు

**న్యూఢిల్లీ:** చాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నమెంట్ కంటే ముందు పాకిస్తాన్ జట్టుకు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. పాకిస్తాన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ దుమ్ము లేపింది. స్వదేశంలో జరిగిన వన్డే ట్రై సిరీస్‌లో పాకిస్తాన్ దారుణంగా ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టుపై ఏకంగా 5 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గ్రాండ్ విక్టరీ కొట్టింది. దీంతో వారి సొంత గడ్డపై న్యూజిలాండ్ ట్రై సిరీస్ గెలిచి పాకిస్థాన్‌కు డేంజర్ బెల్స్ పంపింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో డేవాన్ కాన్వే మిచెల్, కేన్ మామ, లాతమ్ అందరూ సమిష్టిగా రాణించడంతో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది. రచిన్ రవీంద్రా లాంటి ఆల్ రౌండర్ లేకపోయినా ఇక అటు స్వదేశంలో



ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు వన్డే ట్రై సిరీస్ ఓడిపోయిన పాకిస్తాన్ మరింత ప్రెషర్ లోకి వెళ్ళింది. సౌత్ ఆఫ్రికా, పాకిస్తాన్ అలాగే న్యూజిలాండ్ మధ్య ట్రై సిరీస్ ఇటీవల ప్రారంభమైంది. అయితే ఇందులో సౌత్ ఆఫ్రికా ఎలిమినేట్ కాగా, పాకిస్తాన్ అలాగే న్యూజిలాండ్ ఫైనల్ కు చేరాయి. ఈ ఫైనల్ మ్యాచ్ ఇవాళ మధ్యాహ్నం ప్రారంభమైంది. కరాచీలోని నేషనల్ స్టేడియంలో ఈ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఇక ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ అత్యల్ప స్కోరు చేయగలిగింది. 49.3 ఓవర్లు ఆడిన పాకిస్తాన్ టీమ్ 242 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. పాక్ బ్యాటర్లలో ఆ జట్టు కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్, సల్మాన్ అఘ, తాహిర్ మినహా ఏ బ్యాట్స్మెన్ కూడా పెద్దగా రాణించలేదు. టాప్ ఆర్డర్ దారుణంగా విఫలమైంది. పాకిస్తాన్ డేంజర్ ఆటగాడు బాబర్ అజాం ఈ వన్డే ట్రై సిరీస్ లో అత్యంత దారుణమైన ప్రదర్శన కనబరిచాడు. ఈ మ్యాచ్‌లో అయినా రాణిస్తాడు అనుకున్న బాబర్ అజాం 29 పరుగులకే అవుట్ అయ్యాడు. రిజ్వాన్ 46 పరుగులు చేయగా, సల్మాన్ 45 పరుగులు చేసి రాణించాడు. అటు తాహిర్ 38 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. ఈ తరుణంలోనే 242 పరుగులు మాత్రమే చేసింది పాకిస్తాన్. న్యూజిలాండ్ బౌలర్లలో విలియం 4 వికెట్లు పడగొట్టి పాక్‌కు చుక్కలు చూపించాడు. అలాగే బ్రేస్ వెల్, మిచెల్ శాంట్నర్ తలో 2 వికెట్లు తీశారు. ఇక ఆ లక్ష్యాన్ని చేదించే క్రమంలో న్యూజిలాండ్ జట్టు ఆచితూచి ఆడింది. పాకిస్తాన్ ఇచ్చిన టార్గెట్‌ను 45.2 ఓవర్లలో ఫినిష్ చేసింది. కేవలం 5 వికెట్లు నష్టపోయిన న్యూజిలాండ్ జట్టు 243 పరుగులు చేసి 5 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. దీంతో వన్డే ట్రై సిరీస్ గెలుచుకుంది న్యూజిలాండ్. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ కంటే ముందు ఈ సిరీస్ గెలుచుకొని. అన్ని జట్లకు డేంజర్ బెల్స్ పంపింది కివీస్. ఛాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నమెంట్ కు ఆతిథ్యం ఇవ్వనున్న పాకిస్తాన్ సొంత గడ్డపై ఈ ట్రై సిరీస్ ఓడిపోవడం చాలా బాధాకరం.



# గ్రేటెస్ట్ ఆల్‌రౌండర్లు

## బ్యాట్, బాల్‌తో ఫైరింగ్

### జాబితాలో ఇద్దరు భారత్ క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** ఏ క్రికెట్ జట్టుకైనా చురకత్తుల్లాంటి ఆల్ రౌండర్లే ప్రధాన బలం. టీమ్ అవసరాల మేరకు అటు బంతి, ఇటు బ్యాటుతో ఫైరింగ్ చేసి రాణించగలరు. టెస్టులు, వన్డేలు, టీ20లు ఏ ఫార్మాట్‌లో అయినా ఆల్‌రౌండర్‌లు చాలా కీలకం. కొందరు బ్యాటర్‌గా మొదలై బౌలింగ్ స్కిల్స్ మెరుగుపరచుకుంటారు. ఇంకొందరు బౌలర్‌గా వచ్చి బ్యాటింగ్ అందిపుచ్చుకుంటారు. అయితే చరిత్రలో 2విభాగాల్లో సమానంగా రాణించిన క్రికెటర్లు అరుదుగాఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో కేవలం ఆరుగురు ఆల్ రౌండర్లు మాత్రమే 6000కుపైగా పరుగులుచేసి 600వికెట్లకు పైగా తీయగలిగారు. ఈ జాబితాలో భారత ఆటగాళ్లు ఇద్దరికి చోటు దక్కటం విశేషం. బంగ్లాదేశ్‌కు చెందిన క్రికెటర్ షకీబ్ అల్ హసన్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు 14,730 పరుగులు చేశాడు. బంగ్లా తరఫున అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడు. అలానే 712 వికెట్లు పడగొట్టాడు. బంగ్లాదేశ్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. షకీబ్ తనకెరీర్‌లో 14 సెంచరీలు చేయగా, 25 సార్లు ఐదు వికెట్ల పెర్ఫామెన్స్ చేశాడు. తర్వాత స్థానంలో టీమిండియా ఆల్‌రౌండర్లలో టాప్ కపిల్ దేవ్‌దే కావడం విశేషం. 1983లో టీమిండియాకి వరల్డ్ కప్ అందించిన కెప్టెన్. కపిల్ తన కెరీర్‌లో 9,031 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. బౌలర్‌గా 687 వికెట్లు తీశాడు. 25 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఇక షాన్ పొలాక్ దక్షిణాఫ్రికా అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకడు. దక్షిణాఫ్రికా తరఫున అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. పొలాక్ మొత్తంగా 829 వికెట్లు తీశాడు. ఇందులో 21 ఐదు వికెట్ల ప్రదర్శనలు ఉన్నాయి. పొలాక్ బౌలింగ్‌తో పాటు నమ్మకమైన లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మన్. అతడి కెరీర్‌లో 7,386 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు ఉన్నాయి. తర్వాత స్థానంలో డేనియల్ వెట్టోరి న్యూజిలాండ్ గొప్ప స్పిన్నర్లలో ఒకడు. కెరీర్‌లో 705 వికెట్‌లు తీశాడు. 22 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. న్యూజిలాండ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్. స్పెషలిస్ట్ బౌలర్‌గా అయినా సరే కెరీర్‌లో 6,989 పరుగులు చేశాడు. అందులో 6 సెంచరీలు ఉన్నాయి. కాగా రవీంద్ర జడేజా టీమ్‌ఇండియా టాప్ ఆల్‌రౌండర్‌లలో ఒకడు. అతడు 17 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఏకంగా 603 వికెట్లు పడగొట్టాడు. 4 సెంచరీలతో సహా 6,664 పరుగులు చేశాడు. ప్రస్తుత తరంలో కూడా అత్యుత్తమ ఆల్ రౌండర్‌గా కొనసాగుతున్నాడు. చివరిగా పాకిస్థాన్ తరఫుర వసీం అక్రమ్ బంతి, బ్యాటుతో రాణించాడు. కెరీర్‌లో 916వికెట్లు పడగొట్టాడు. 31 సార్లు ఐదు వికెట్లు తీశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన పాకిస్థాన్ బౌలర్‌గా నిలిచాడు. 3 సెంచరీలతో 6,615 పరుగులు చేశాడు.

# ముగిసిన జాతీయ క్రీడలు

## ఓవరాల్ ఛాంపియన్‌గా ఎస్‌ఎస్‌సిబి

### 18వ స్థానంలో ఎపి, 26లో తెలంగాణ

**ఢిల్లీ:** ఉత్తరాఖండ్లో అలరించిన జాతీయ క్రీడలు అట్టహాసంగా ముగిశాయి. తదుపరి మేఘాల య జాతీయ క్రీడల ఆతిథ్యానికి సిద్ధం కానుంది. 2027లో అక్కడ 39వ నేషనల్ గేమ్స్ జరుగనున్నాయి. మేఘాలయ ముఖ్యమంత్రి కొంగ్కల్ సంగ్మా క్రీడాజ్యోతి అందుకోవడంతో దీనికి సంబంధించిన లాంఛన ప్రకియ కూడా ముగిసింది. ఉత్తరాఖండ్‌లో 18 రోజుల పాటు విజయవంతంగా నిర్వహించిన ఈ 38వ జాతీయ క్రీడలు-25లో 121 పతకాలతో సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ (ఎస్ఎస్‌సిబి) ఓవరాల్ చాంపియన్‌షిప్ గెలుచుకుంది. ఇందులో 68 స్వర్ణాలు, 26 రజతాలు మరియు 27 కాంస్య పతకాలు ఉన్నాయి. గత ఆరు జాతీయ క్రీడల్లో ఎస్‌ఎస్‌సిబి అగ్రస్థానాన్ని గెలుచుకోవడం ఇది ఐదవసారి. సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ అనేది భారత సాయుధ దళాలచే నిర్వహించబడే ఒక స్పోర్ట్స్ బోర్డు. ఇది 1919లో ఆర్మీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్‌గా ఏర్పడి, తరువాత సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్‌గా పేరు మార్చబడింది. ఈ బోర్డు నేషనల్ గేమ్స్ ఆఫ్ ఇండియా, డ్యూరాండ్ కప్ మరియు బహుళ ప్రాంతీయ క్రీడా కార్యక్రమాలలో సర్వీసెస్‌గా ప్రాతినిధ్యం వహిస్తోంది. కాగా ఈ 38 జాతీయ క్రీడల్లో మహారాష్ట్ర అత్యధికంగా 198 పతకాలు గెలిచినప్పటికీ పసిడి వేట (54



స్వర్ణాలు)లో వెనుకబడిపోవడంతో రెండోస్థానంలో నిలిచింది. 71 రజతాలు, 73 కాంస్యాలు మరాఠా క్రీడాకారులు చేజిక్కించుకున్నారు. ఇక హరియాణా 153 పతకాలు (48 స్వర్ణం, 47 రజతాలు, 58 కాంస్యాలు)తో మూడో స్థానంలో నిలువగా, ఆతిథ్య ఉత్తరాఖండ్ 103 పతకాలు (24 స్వర్ణాలు, 35 రజతాలు, 44 కాంస్యాలు) సాధించి ఏడో స్థానంలో నిలిచింది. అలాగే ఆంధ్రప్రదేశ్ 14 పతకాలుతో ( 7 స్వర్ణం, 1 రజతం, 6 కాంస్యం) 18వ స్థానంలోను, తెలంగాణ 18 పతకాలతో ( 3 స్వర్ణం, 3 రజతం, 12 కాంస్యం) 26వ స్థానంలో నిలిచాయి. చివరిగా 31 స్థానంలో 2 పతకాలు ( 1 రజతం, 1 కాంస్యం)తో పుదుచ్చేరి, నాగాలాండ్ 2 పతకాలు ( 2 కాంస్యం)తో 32వ స్థానం, సిక్కిం 2 పతకాలు (2 కాంస్యాలు)తో 33వ స్థానంలో నిలిచాయి.

# టన్నుల కొద్ది ఆర్‌బిఐ పసిడి కొనుగోళ్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** 2024లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 73 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీంతో బంగారం కొనుగోలులో ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్ద సంస్థగా నిలిచింది. కరెన్సీ అస్థిరతతో పాటు రీవాల్యుయేషన్ నష్టాన్ని తగ్గించే ఉద్దేశంతో నిల్వలను వైవిధ్య పరచడానికి ఆర్‌బీఐ బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. జనవరి 31 నాటికి భారతదేశ విదేశీ మారక నిల్వలు 630.6 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అందులో బంగారం భాగం దాదాపు 70.89బిలియన్ల డాలర్లున్నాయి. ఈ విలువ క్రమంగా పెరుగుతుంది. డిసెంబర్ 2024 చివరి నాటికి ఆర్‌బీఐ వద్ద బంగారం నిల్వ 876.18 టన్నులుగా ఉంది. కేంద్ర బ్యాంకులు సాధారణంగా ప్రపంచ బులియన్ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, ఇతర కేంద్ర బ్యాంకులు అలాగే బులియన్‌డీలర్ల నుంచి బంగారాన్ని కొనుగోలు చేస్తాయి.



ఆర్‌బీఐ 2009లో అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 200 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. అప్పటినుంచి కొనుగోళ్లు చిన్న విడతలుగా జరిగాయి. ఆ తర్వాత 2024లో కొనుగోలు చేసిన బంగారమే రెండో స్థానంలో ఉంది. కేంద్ర బ్యాంకులు సాధారణంగా బంగారాన్ని వాణిజ్య, బులియన్ బ్యాంకులు, డీలర్లు, ఓపెన్ మార్కెట్ అలాగే రిఫైనర్లకు విక్రయిస్తాయి. అనేక బ్యాంకులు బంగారాన్ని విక్రయిస్తున్నప్పటికీ అవి నికర కొనుగోలుదారులుగా ఉన్నాయి. అయితే ఆర్‌బీఐ చాలా ఏళ్ల నుంచి బంగారాన్ని విక్రయించలేదు. 1991లో విదేశీ మారక ద్రవ్య సంక్షోభం సమయంలో, ఆర్‌బీఐ తన బంగారం నిల్వల్లో కొంత భాగాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు 405 మిలియన్ల డాలర్ల రుణం పొందడానికి తాకట్టు పెట్టింది. అదే సంవత్సరంలో రుణాన్ని తిరిగి చెల్లించినప్పటికీ, ఆర్‌బీఐ బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ ఖజానాల్లోనే ఉంచింది. ప్రపంచంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ అతిపెద్ద బంగారు ఖజానా ల్లో ఒకటి కలిగి ఉంది. ఇక్కడే అనేక కేంద్ర బ్యాంకులు బంగారాన్ని నిల్వ చేస్తాయి. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ కూడా పెద్ద ఖజానాలను కలిగి ఉంది. విదేశాల్లో నిల్వ చేసిన బంగారాన్ని వ్యాపారం చేయడానికి, స్వాప్‌లలో ప్రవేశించడానికి, రాబడిని సంపాదించడానికి సులభంగా ఉపయోగించవచ్చు. అయితే గత సంవత్సరం ఆర్‌బీఐ విదేశీ ఖజానాల నుంచి 202 టన్నుల బంగారాన్ని తరలించింది.

# మెటా ఇండియా సముద్రగర్భ కేబుల్ ప్రాజెక్ట్

**ముంబై, ఫిబ్రవరి 15:** గ్లోబల్ డిజిటల్ కనెక్టివిటీని పెంపొందించే లక్ష్యంతో భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ కలిపి భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ కలిపి ప్రాజెక్టును ఆవిష్కరించేందుకు మెటా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్ కోసం బిలియన్ పెట్టుబడికి సిద్ధంగా చూపబడింది. 50,000 కిటికీలకు పైగా విస్తరించి ఉన్న ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం ప్రపంచంలోనే అతి పొడవైన, అత్యధిక సామర్థ్యం కలిగిన సముద్రగర్భ కేబుల్ వ్యవస్థగా అవతరిస్తుంది. ప్రాజెక్ట్ వాటర్‌వర్త్‌గా పిలిచే ఈ సముద్రగర్భ కేబుల్ ప్రాజెక్టు భారత్, అమెరికా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఇతర కీలక ప్రాంతాలను కలుపుతుంది. మెటా అప్లికేషన్‌లు, సర్వీస్‌లను మెరుగుపరిచేందుకు ఈ ప్రాజెక్ట్‌ని అందించే కీలకపాత్ర అందుబాటులో ఉంది. ఈ ప్రాజెక్ట్ పనులు ఈ ఏడాది ప్రారంభం కానున్నాయని, వచ్చే ఐదేళ్లలో ఇది పూర్తవుతుందని అంచనా వేస్తుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. ఈ సమయంలో ఇలాంటి ప్రకటనలు రావడం చర్చనీయాంశమైంది. కంపెనీ రూటింగ్ అనే కొత్త సాంకేతికత ద్వారా 7,000 మీటర్ల సముద్ర లోతులో కేబుళ్లను ఏర్పాటు చేస్తారని మెటా ప్రతినిధి తెలిపారు. షిప్ లంగర్లు, ఇతర ప్రమాదాల నుంచి నష్టాన్ని నివారించడం కోసం హైరిస్క్ పాల్ట్‌లో మెరుగైన టెక్నిక్‌లు ఉపయోగించబోతున్నట్లు చెప్పారు.



ఈ సాంకేతిక ఆవిష్కరణ ఇండియాలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ సేవలకు, సేవలకు మద్దతు ఇవ్వడానికి, వాటిలో సాంకేతికతను ప్రోత్సహించడానికి కంపెనీ నిబద్ధతను చెబుతుంది.

# లైసెన్స్‌లు వెనక్కి ఇచ్చేసిన ఎన్‌బిఎఫ్‌సిలు

**ముంబై, ఫిబ్రవరి 15:** రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్, ఐడీఎఫ్సీ లిమిటెడ్ తమ ఎన్బీఎఫ్సీ లైసెన్స్‌లను వెనక్కి తీసుకునేశాయి. ఇలా మొత్తం 20 బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్బీఎఫ్సీలు) సర్టిఫికెట్ ఆఫ్ ఒప్పంద (సీఓఆర్)లను స్వాధీనం చేసుకున్నట్టు ఆర్బీఐ ప్రకటించింది. ఇందులో మనోపే ఇన్వెస్ట్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎన్బీఎఫ్సీ వ్యాపారం నుంచి తప్పుకున్నాయి. ఐడీఎఫ్సీ లిమిటెడ్, ఐడీఎఫ్సీ ఫైనాన్షియల్ హోల్డింగ్ కంపెనీ లిమిటెడ్‌కి చెందిన 16 సంస్థల విలీనాల కారణంగా సీవోఆర్ స్వాధీనం చేసుకున్నారు. వీటికి అదనంగా ఆర్బీఐ తనంతటగా 17ఎన్డీఎఫ్ సీల సీవోను రద్దు చేసింది. వీటి రిజిస్టర్డ్ కార్యాలయం పశ్చిమబెంగాల్ లో ఉన్నట్టు ఆర్బీఐ విడుదల. మరోవైపు కామదేను ఫైనాన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ లైసెన్స్‌ను పునరుద్ధరించినట్లు ప్రకటించింది. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి) అనేది కంపెనీల చట్టం, 1956 కింద నమోదైన ఒక కంపెనీ. ఇది రుణాలు ఇవ్వడం, ప్రభుత్వం, స్థానిక సంస్థలకు జారీ చేసిన షేర్లు, స్టాక్‌లు, బాండ్లు, డిబెంచర్లు, సెక్యూరిటీలను కొనుగోలు చేయడం, బీమా వ్యాపారం, చిట్ వ్యాపారం వంటి కార్యకలాపాలలో నిమగ్నమై ఉంటుంది. ఎన్బీఎఫ్సలు రుణాలు ఇస్తాయి. పెట్టుబడులు పెడతాయి, కాబట్టి వాటి కార్యకలాపాలు బ్యాంకుల కార్యకలాపాలను పోలి ఉంటాయి. అయితే వీటి మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. ఎన్బీఎఫ్‌సీ డిపాజిట్లను అంగీకరించదు. ఎన్డీఏసీలు చెల్లింపు, సెటిల్మెంట్ వ్యవస్థలో భాగం కావు. తమపైనే చెక్కులను జారీ చేయలేవు. బ్యాంకులతో పాటు డిపాజిట్ ఇన్‌ఫూరెన్స్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ డిపాజిట్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఎన్‌బిఎఫ్‌సిల డిపాజిటర్లకు అందుబాటులో లేదు.




# 11 లిస్టింగ్‌లు.. ఒక్కటే సబ్‌స్క్రిప్షన్

**ముంబై, ఫిబ్రవరి 15:** వచ్చే వారం కూడా స్టాక్ మార్కెట్లో లిస్టింగ్‌లో సందడి కొనసాగనుంది. మార్కెట్ నుంచి నిధుల సమీకరణ పూర్తి చేసుకున్న సంస్థలు వచ్చే వారం స్టాక్ మార్కెట్‌కి ఎంట్రీ ఇవ్వనున్నాయి. మొత్తం 11 కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. కేవలం ఒక్క సంస్థ మాత్రమే నిధుల సమీకరణకు రానుంది. ఎస్ఎంఈ విభా గం నుంచి బీజాసన్ ఎక్స్ టెక్ లిమిటెడ్ (రాబోయే ఐపిఒ) సబ్‌స్క్రిప్షన్ వచ్చేవారం ప్రారంభం. పేలుడు పదా ర్థాలు, పేలుడు ఉపకరణాలు తయారుచేసే బీజాసన్ ఎక్స్ టెక్ లిమిటెడ్ సంస్థ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఎస్ఎంఈ నుంచి వస్తున్న ఈ ఐపీఓ స్టాక్ మార్కెట్ నుంచి రూ.59.33 కోట్ల నిధులను సమీకరించ బోతోంది. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా ఇష్యూ నిర్వహించబడు తుంది. 34.25 లక్షల తాజా షేర్లు జారీ చేయనున్నారు. ధరల శ్రేణి రూ.165-175గా నిర్ణయించింది. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 21న ప్రారంభమై 25తో ముగుస్తుంది. మెయిన్ బోర్డ్ నుంచి వచ్చిన అజాక్స్ ఇంజి నీరింగ్ షేర్లు 17 ఫిబ్రవరిన దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇవ్వనున్నాయి. ఇదే విధంగా హెక్సా వేర్ టెక్నాలజీ ఫిబ్రవరి 19న, క్వాలిటీ పవర్ ఫిబ్రవరి 21న జాబితా కానున్నాయి.

# వాణిజ్యం

# ఆటోమొబైల్ ఉత్పత్తులపైనా టారిఫ్‌లు: ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 15:** పరస్పర పన్నుల విషయంలో వెనక్కి తగ్గబోనని ఇప్పటికే ప్రకటించిన నూతన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (డొనాల్డ్ ట్రంప్) మరో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. దిగుమతి చేసుకొనే కార్లపైసుంకాలు విధించే యోచనలో ఉన్నాయని తెలిపారు. అయితే ఆటోమొబైల్ ఉత్ప త్తులన్నింటిపైనా సుంకాలు విధిస్తారా? లేదా అనే విషయాన్ని ఆయన వెల్లడించలేదు. ఆదా యాన్ని పెంచడానికి, వాణిజ్య అసమతుల్యతను దిగుమతి చేసుకొనే కార్లపై సుంకాలు విధించ డం ఓ మార్గమని ట్రంప్ సూచన. ఏప్రిల్ 2 న్నుచి ఆటోమొబైల్ ఉత్పత్తులపై టారీఫ్‌లు ఉండొచ్చని ఆయన చెప్పారు. అయితే వివరా లను పూర్తి వివరాలను ఆయన వెల్లడించలేదు. ఇదిలాఉండగా, అమెరికాలో అమ్ముడవుతున్న కార్లలో దాదాపు 50శాతం దేశంలోనే తయా రవుతాయి. ఆటోమొబైల్ ఉత్పత్తుల దిగుమ తుల్లో సగం మెక్సికో, కెనడా ఇతర దేశాలనుంచి వస్తున్నాయి.జపాన్, దక్షిణకొరియా, జర్మనీ నుంచి కొంత మేరకు దిగుమతులు ఉన్నా బ్రిటన్, ఇటలీ, స్వీడాన్ నుంచి తక్కువగానేఆటోమొబైల్ ఉత్పత్తులు దిగుమతి అవుతున్నాయి. ట్రంప్ సుంకాల విధింపు విధానంతో ఆటో మొబైల్ పరిశ్రమలో గందర గోళం ఏర్పడుతుందని ప్రముఖ ఆటో మొబైల్ ఉత్ప త్తుల సంస్థ ఫోర్డ్ (ఫోర్డ్) ఈవో జిమ్ ఫర్లీ తాజాగా పేర్కొంది.


सड़क परिवहन एवं राजमार्ग मंत्रालय
MINISTRY OF ROAD TRANSPORT AND HIGHWAYS

**Wayside Amenities**
**On National Highways on Lease Basis**

**NATIONAL HIGHWAYS LOGISTICS MANAGEMENT LIMITED**
(100% Owned Company of NHAI)

On behalf of NHAI, is developing World-Class Wayside Amenities on National Highways/Expressways on lease basis for 15/30 years

Facilities at Wayside Amenities

Food Court and Restaurants
Fuel Station
Restrooms
Electric Vehicle Charging facility
Truckers Facilities
Child Care Room

| S. No. | NH No. | Chainage | Village/Tehsil/District | State | Land Extent (Ha) | Tender ID |
|---|---|---|---|---|---|---|
| 1 | NH161 | 113+207 (LHS) | Fathlapur/Bichukunda/Kamareddy | Telangana | 2.20 | 2024_NHAI_217085_1 |
| 2 | NH161 | 113+207 (RHS) | Fathlapur/Bichukunda/Kamareddy | Telangana | 2.20 | |
| 3 | NH161 | 38+500 (RHS) | Ramsanpalle/Andole/Sangareddy | Telangana | 2.08 | |
| 4 | NH150A | 269+040 (LHS) | Halakundhi/Bellary/Bellary | Karnataka | 4.18 | |
| 5 | NH150A | 300+720 (RHS) | Gowrasamudra/Molakalmur/Chitradurga | Karnataka | 4.30 | |
| 6 | NH67 | 260+350 (LHS) | Koppal/Koppal/Koppal | Karnataka | 5.00 | |
| 7 | NH67 | 177+950 (RHS) | Kondikoppa/Navalgund/Dharwad | Karnataka | 5.00 | 2025_NHAI_223956_1 |
| 8 | NH67 | 228+250 (RHS) | Bannikoppa/Yelburga/Koppal | Karnataka | 5.00 | |
| 9 | NH-844 | 65+288 (BHS) | Velagalahalli /Palacode/Dharmapuri | Tamil Nadu | 6.82 | 2024_NHAI_217085_1 |
| 10 | NH83 | 50+100 (RHS) | Mollampatti/Palani/Dindigul | Tamil Nadu | 2.00 | 2025_NHAI_223956_1 |
| 11 | NH227 | 42+600 (LHS) | Melapalur/Ariyalur/Ariyalur | Tamil Nadu | 1.90 | |
| 12 | NH544D | 234+850 (LHS) | Pusalapadu /Bestavaripeta/Prakasham | Andhra Pradesh | 2.00 | |
| 13 | NH544D | 307+400 (RHS) | Neelagangavaram /Vinukonda/Palnadu | Andhra Pradesh | 2.00 | |
| 14 | NH40 | 214+300 (LHS) | Duvvur/Duvvur/Kadapa | Andhra Pradesh | 2.52 | |
| 15 | NH40 | 263+220 (RHS) | Yerraguntla/Sirvel/Nandyal | Andhra Pradesh | 2.83 | |
| 16 | NH16 | 663+500 (LHS) | Akkivaram /Denkada/Vizianagaram | Andhra Pradesh | 2.19 | |
| 17 | NH16 | 1329+510 (LHS) | Gowravaram/Kavali/Nellore | Andhra Pradesh | 3.67 | |
| 18 | NH16 | 33+500 (LHS) | Gunnampalli /Dwaraka Tirumala/Eluru | Andhra Pradesh | 4.36 | |
| 19 | NH16 | 66+800 (RHS) | Devrapalli/Devarapalli/West Godavari | Andhra Pradesh | 3.65 | |
| 20 | NH16 | 66+800 (LHS) | Devrapalli/Devarapalli/West Godavari | Andhra Pradesh | 4.21 | |

**Bids are live, Apply Now!**

@nhlml_official @NHLML_Official @NHLML @Official_nhlml @NHLML_Official

For details visit on https://etenders.gov.in


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14